నావల్ నవ్వలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
15-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 256, పేజీలు : 10+4 వెల : 8.00


**పాస్‌పోర్ట్ స్కాంలో 24 మందిపై కేసు**

**ఇజ్రాయెల్, గాజా యుద్ధంపై ఇస్లామిక్ దేశాల సమావేశం**

5లో

## మైనారిటీల సంక్షేమానికి

# ప్రత్యేక కార్యాచరణ

## క్రైస్తవ మిషనరీలు, చర్చిల ఆస్తుల పరిరక్షణ

## త్వరలో క్రైస్తవ భవనం అందుబాటులోకి

## కులమతాలకు అతీతంగా సంక్షేమం: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** క్రైస్తవులతో సహా మైనార్టీ వర్గాల సంక్షేమానికి ప్రత్యేక కార్యచరణను చేపట్టి అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. క్రైస్తవులందరికి ప్రతి జిల్లా కేంద్రంలో కమ్యూనిటి హాలు ఉండాలనే అంశంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందున్నారు.క్రైస్తవ మిషనరీల ఆస్తుల విషయంలో ప్రభుత్వం దృష్టి పెడుతుందన్నారు.వీటిని కబ్జాచేసేందుకు ప్రయత్నించే శక్తుల చర్యలను పూర్తిస్థాయిలో నియంత్రిస్తామన్నారు. పురాతన ప్రార్ధనాలయాల పరిరక్షణ విషయం ప్రభుత్వం కీలకం తీసుకుంటుందన్నారు., క్రైస్తవ మతాన్ని అనుసరించే దళితులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌పై కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు.ఈ విషయంలో ఇప్పటికే ఎపి అసెంబ్లీ తీర్మానంచేసి కేంద్రానికి పంపిందన్నారు. అయితే విషయం న్యాయస్దానం పరిధిలో ఉందన్నారు. న్యాయపరమైన చిక్కులు పరిష్కారమైతే, ప్రభుత్వం తక్షణం కేంద్రం అనుమతితో చట్టం తేవడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. క్రిస్టియన్ మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ జాన్ వేస్లీ ఆధ్వర్యంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పలు సమస్యలపై సీఎం జగన్‌ను కలుసుకుని వినతి పత్రం సమరించారు.ఆయనకు చిరుసత్కారం చేసి ప్రార్థనలు చేసారు.

ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులను ఏస్సీలుగా పరిగణించాలనే విషయంలో తానుపాదయాత్రలో చేసిన వాగ్దానానికి కట్టుబడి ఉంటానన్నారు. మతం మారినంత మాత్రన పేదరికం పోతుందా అని మీరు ప్రశ్నించారు.నిజమే ఆ దిశలో ఆలోచించినందువల్లనే పేదరిక నిర్మూలన దిశలో ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఎదురైన ముందుకు సాగుతుందన్నారు. పెత్తందారులు వారి వర్గ ప్రయోజనాలను ఆలోచించి ఇబ్బందులు పెడుతున్నా తమ ప్రభుత్వం ముందడుగులు వేస్తూ పోతుందన్నారు. ఈప్రభుత్వం మతాలు, కులాలకు, వర్గాలకతీతంగా పేదరికమే అర్హతగా సంక్షేమం అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలతో నిరుపేదలకు మేలు జరుగుతుందన్నారు.పారదర్శకంగా,వివక్షలలేకుండా వారికి పథకాలు అందుతున్నాయన్నారు. పాస్టర్లుకు గౌరవ వేతనం ఇచ్చి సహకారం అందిస్తున్నామన్నారు. క్రైస్తవులకు స్మశన వాటికలు కేటాయించేందుకు కీలక నిర్ణయం తీసుకున్నామన్నారు. చాలా ప్రాంతాల్లో ఈసమస్య ≫2



## భారత్ దెబ్బకు
# పాక్ చిత్తుచిత్తు!

**7వికెట్లతేడాతో టీం ఇండియా ఘన విజయం** -వివరాలు 'ఆట'లో

# రూ. 20 వేల కోట్లతో
# మత్స్యరంగానికి ప్రోత్సాహం

## రాష్ట్రంలో మత్స్యరంగం అభివృద్ధికి రూ. 2,500 కోట్లు మంజూరు

## దేశంలో 30% మత్స్యసంపద ఎపిలోనే

## త్వరలోనే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ జాతికి అంకితం

## కేంద్ర మత్స్య, పశుసంవర్థకశాఖ మంత్రి పురుషోత్తం రూపాల వెల్లడి



శనివారం నెల్లూరులో ఏర్పాటుచేసిన సింహపురి సేంద్రీయ మేళాను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

**నెల్లూరు,అక్టోబరు14 ప్రభాతవార్త-విద్య:** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా దేశంలోని మత్స్యరంగాన్ని ప్రోత్సహించేందుకు రూ.20వేల కోట్లు ఖర్చు చేయనున్నామని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ మంత్రి పురుషోత్తం రూపాల పేర్కొన్నారు.శనివారం నగరంలోని స్ధానిక విఆర్‌సి మైదానంలో ఏర్పాటుచేసిన సింహపురి సేంద్రీయ మేళాను ఆయన రాష్ట్రమత్స్యశాఖమంత్రి సీదిరి అప్పలరాజుతో కలిసి ప్రారంభించారు. తొలుత సేంద్రీయ, మత్స్యఉత్పత్తుల, ఆహార పదార్ధాలు, చిరుధాన్యాల స్టాల్స్‌ను మంత్రులు సందర్శించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యరంగ అభివృద్ధికి కేంద్ర పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఇప్పటికే రూ.2500కోట్లరూపాయలతో ఏర్పాటుచేసిన ప్రాజెక్టులను ఆంధ్రాకు ఇవ్వటం జరిగిందన్నారు. మరో రెండు ప్రాజెక్టులకు కూడా తమ రాష్ట్రానికి ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు కోరుతున్నారని, దీనిపై త్వరలోనే మంచి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రధానమంత్రి మత్స్యసందన యోజన పథకంకింద అత్యధికంగా ఆంధ్రా ≫2

# విశాఖలో కృష్ణాబోర్డు కార్యాలయం

**విజయవాడ,అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖకు కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఈ కార్యాలయంకోసం ఇప్పటికే విశాఖ నగరంలో అన్ని వసతులతో కూడిన భవానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఈ నూతన భవన సముదాయంలోకి హైదారాబాద్ నుంచి విశాఖకు కృష్ణా బోర్డు కార్యాలయాన్ని తక్షణం తరలించాలని బోర్డు చైర్మన్ శివ్‌నందన్‌కుమార్‌కు ఎపి జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ లేఖరాసారు.కృష్ణా,గోదావరి నదీ జలాల వినియోగంలో రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు రాకుండా చూసేందుకు కృష్ణా, గోదావరి బోర్డులను విభజన చట్టం ద్వారా కేంద్రం ఏర్పాటు చేసింది.కేంద్రం కృష్ణాబోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లోను,గోదావరి బోర్డు కార్యాలయం తెలంగాణాలోను ఏర్పాటు చేయాలని నిర్దేశించింది. ప్రస్తుతం రెండు బోర్డుల కార్యాలయాలు హైదారాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి.ఈ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలనుకుంటున్నారె అక్కడ భవనం,వసతలు కల్పిస్తే హైదారాబాద్ నుంచి తరలిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి కృష్ణాబోర్డు తెలిపింది. విశాఖలో నార్త్‌కోస్ట్ సీఈ కార్యాలయం ప్రాంగణంలో నిర్మించిన భవనంలో ఒక అంతస్తును కృష్ణాబోర్డు కార్యాలయానికి ప్రభుత్వం కేటాయించి,బోర్డుకు తెలిపింది.

## ఎంసెట్ 3వ విడత
# కౌన్సెలింగ్ చేపట్టాలి

## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎగవేతకు స్పాట్ అడ్మిషన్ల నాటకం: సిఎంకు లోకేష్ లేఖ

**అమరావతి, అక్టోబరు 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏటా పద్ధతి ప్రకారం జరిగే ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్‌ను ఎపి సర్కారు రద్దు చేయటంతో వేలాది మంది విద్యార్థులు ఆందోళనలోఉన్నారని, తక్షణమే కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ రాశారు. లేఖ సారాంశం ఇలా ఉంది.. సిఎం సారూ మీ రివర్స్ పాలనలో ఇప్పటికే అన్నిరంగాలు తిరోగమనంలో 30ఏళ్లు వెనక్కి వెళ్లాయన్నారు.. ఇపుడు ఎంసెట్ కౌన్సెలింగ్ కూడ మీకు అలవాటైన రివర్స్‌లోచేస్తూ వేలాది విద్యార్థుల భవిత అగమ్యగోచరం చేశారన్నారు.. పద్ధతిగా జరగాల్సిన 3వ విడత కౌన్సెలింగ్ రద్దు చేసి విద్యార్థులకు తీరని ద్రోహం చేశారన్నారు. కనీసం తండ్రి మనసుతో ఆలోచించినా మంచి బ్రాంచిలో ఇంజనీరింగ్ చేయాలనే కలలు కల్లలైన పిల్లలు చేతులు కోసుకుంటూ రక్తాలతో రాస్తున్న లేఖలు చూసైనా మనసు కరగదా అని ప్రశ్నించారు. తొలివిడతతో దూరప్రాంత కాలేజీలో సీట్లు వచ్చిన విద్యార్థులు 3వ విడత కౌన్సెలింగ్ కోసం నిరీక్షిస్తుంటే స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించటం తీరని అన్యాయం చేయటమే అని పేర్కొన్నారు. మంత్రి బొత్స కౌన్సెలింగ్‌డేట్ ఇస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చి మరీ మోసంచేశారన్నారు. రాష్ట్రంలోఇప్పటి వరకు ఏటా 3 విడతలు కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా, ఈ ఏడాది రెండు విడతలకే పరిమితం చేయటం వెనుక ఆంతర్యం ఏంటో ప్రభుత్వం వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సమాధానం చెప్పాలన్నారు. స్పాట్ అడ్మిషన్లు అయితేఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించక్కర్లేదని, కౌన్సెలింగ్ సీట్లయితే చెల్లించాల్సి వస్తుందనే కుతంత్రంతోనే ఏకంగా 3వ విడత కౌన్సెలింగ్ రద్దు చేయటం అన్యాయమని పేర్కొన్నారు.

స్పాట్ అడ్మిషన్లు, కన్వీనర్‌కోటాలో సిఎస్ఇ సీట్లన్నీ అమ్ముకునేందుకు సర్కారు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని పేర్కొన్నారు. 3వ విడత కౌన్సెలింగ్ కోసం ఎదురుచూస్తున్న 13వేలమంది విద్యార్థులు ప్రభుత్వానికి, విద్యాశాఖా మంత్రికి, ఉన్నత విద్యా మండలి అధికారులకు చేసుకున్న వినతులు కనీసం పరిగణలోకి ఎందుకు తీసుకోవటంలేదో అర్ధం కావటం లేదన్నారు. అక్రమ కేసులో మమ్మల్ని అరెస్టు చేసేందుకుపెట్టిన శ్రద్ధలో ఒకటో వంతు రాష్ట్ర సమస్యలపై పెట్టి ఉంటే వ్యవస్థలు ఇంత అస్తవ్యస్థంగా తయారయ్యేవి కావన్నారు. విద్యార్థుల ఆత్మహత్యాయత్నాలు ఆగేవని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, వారితల్లిదండ్రుల ఆందోళనను దృష్టిలోపట్టుకుని తక్షణమే 3వ విడత కౌన్సెలింగ్ చేపట్టాలని లోకేష్ కోరారు.

## చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉంది

**ఆయన వ్యక్తిగత డాక్టర్ల సూచనతోనే మందులు వాడుతున్నాం**

**కోర్టు ఆదేశిస్తే ఎసి ఏర్పాటు**

**కోస్తా జిల్లాల జైళ్లశాఖ డిఐజి రవికిరణ్**



శనివారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతున్న జైళ్లశాఖ డిఐజి రవికిరణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 14, ప్రభాతవార్త :** రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య, భద్రత విషయంలో అప్రమత్తంగాఉంటూ అన్ని చర్యలు తీసుకుంటున్నామని కోస్తా జిల్లాల జైళ్ల శాఖ డిఐజీ రవికిరణ్ స్పష్టం చేశారు. శనివారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన ఆయన పలు అంశాలను వివరించారు. చంద్రబాబు నాయుడుకు రాజమండ్రి ప్రభుత్వాసుపత్రి నుండి 5గురు ప్రత్యేక వైద్య నిపుణులు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వీరిలో అసోసియేట్ ప్రొఫెసర్ జనరల్ మెడిసిన్ విభాగం డాక్టర్ మార్కండేయులు, అసోసియేట్ ప్రొఫెసర్ జనరల్ సర్జరీ విభాగం సిహెచ్‌వివి శివకుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డెర్మటాలజీ విభాగం డాక్టర్ సిహెచ్‌వి సునీత దేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ అనస్తీషీ ≫2



బాంబుదాడులతో ధ్వంసమైన గాజా నగరం

# హమాస్ టాప్ కమాండర్ హతం

**ఉధృతరూపందాల్చిన గాజా 'వార్'**

**1,300 భవనాలు నేలమట్టం**

**2,215కు పెరిగిన మృతులు**

**24 గంటల్లో గాజా ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ హుకుం**

**జెరూసలెం, అక్టోబరు 14:** ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధంలో హమాస్ సీనియర్ కమాండర్ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. గాజాస్ట్రిప్‌లో జరిగిన వైమానిక దాడిలో హమాస్ ఉగ్ర గ్రూప్‌లోని సీనియర్ సభ్యుడు మురాద్ అబూ మురాద్‌ని హతమార్చినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు (ఐడిఎఫ్) వెల్లడించింది. అబూమురాద్ గత వారం ఇజ్రాయెల్ ప్రజలను ఊచకోత కోసం ట్రైమ్‌లో ఉగ్రవాదులకు దిశానిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అతడిని లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్ మట్టుబెట్టింది. అయితే హమాస్ శనివారం కూడా ఇజ్రాయెల్‌పై దాడులను కొనసాగించింది. ఈ దాడుల్లో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటివరకు ఇజ్రాయెల్‌లో 13 వందలకుపైగా మరణించగా.. ఇజ్రాయెల్ ఎదురుదాడుల్లో గాజాలో 1500 మందికిపైగా మృతి చెందారు. ఇజ్రాయెల్‌లో దాదాపు 1500 మంది హమాస్ ఉగ్రవాదులు హతమయ్యారని ఇజ్రాయెల్ పేర్కొంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చుతోంది. ≫2

# వానలు లేక ఎండుతున్న చేలు

## పంటలను కాపాడుకునేందుకు అన్నదాతల పాట్లు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఒక పక్క వర్షాభావ పరిస్థితులు, మరోపక్క కరెంటు కోతలు తెలుగు రాష్ట్రాలలోని అన్నదాతలను నిద్రపోనీయడం లేదు. వర్షాలు లేకపోగా, ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలు నమోదవుతుండటంతో పాటు, కరెంటు అనధికారిక కోతలు పెరుగుతుండటంతో వానాకాలం పంటలకు సాగు నీరు అందడం లేదు. భూములు నెర్రెలు తీస్తుండగా, వాటిల్లోని పంట పొలాలు ఎండిపోతున్నాయి. సాగు నీరందక నోటి దగ్గరకొచ్చిన వరి, మిర్చి పత్తి తదితర పంటలు ఎండిపోతుండటంతో ఆరుగాలం శ్రమించిన కష్టం అంతా ఇప్పుడు వృధా అయ్యే పరిస్థితి ఏర్పడింది. గింజలు కట్టే సమయం, పూత, పిందె దశలో దాదాపు నెల రోజులుగా వర్షాలు మొహం చాటేయడం, విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలతో పంటలు ఎండిపోతున్నాయి. సాగర్ ఆయకట్టుతో పాటు, వివిధ ప్రాంతాల్లో లో ఓల్టేజీ సమస్య, తరచూ గంటల తరబడి కోతలతో రైతులు సతమతమవుతున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సాగర్ ఆయకట్టులో అయితే 10 గంటలు కూడా విద్యుత్ సరఫరా కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయకట్టులో బోరు బావుల కింద వేసిన పంటలు నేడు పొట్ట దశలో ఉన్నాయి. ఈ సమయంలోనే అధికంగా పంట పొలాలకు నీటి అవసరం ఏర్పడుతుంది. అయితే విద్యుత్ సరఫరా సక్రమంగా చేయకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని చెబుతున్నారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా నీరుఅందక పంటలు ఎండిపోతున్నాయని, కనీసం విద్యుత్ సరఫరా అయినా సక్రమంగా చేయాలని రైతులు రోడెక్కి ఆందోళన చేసినా ఫలితం లేదని వాపోతున్నారు. ఇదే విధంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విద్యుత్ సరఫరా అస్తవ్యస్థంగా తయారయిందని, అనధికారిక కోతలతో గంటల కొద్దీ సరఫరా నిలిపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎండిపోతున్న పంటను వాటిని కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు.

డీజిల్ ఇంజన్‌లు, ట్యాంకర్లను ఏర్పాటు చేసుకుని పంటలకు నీటి తడులు అందించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. చెరువులు, కుంటలు, వాగులు, వంకల్లో ఎక్కడ నీరు ఉంటే అక్కడ ఇంజన్లను ఏర్పాటు చేసుకుని అక్కడ నుండి పైపుల ద్వారా పంటలకు నీరందిస్తున్నారు. అద్దెకు ఇంజన్లను తీసుకుంటుండగా, మరికొందరు ఇంజన్‌లను కొనుగోలు చేసుకుంటున్నారు. ఇక గత ఏడాది మిర్చి సాగు రైతులకు లాభాలను తెచ్చిపెట్టింది. ఈక్రమంలో ఈ ఏడాది పలు జిల్లాల్లో మిర్చి సాగుపై పలువురు రైతులు దృష్టిసారించారు. అయితే ప్రస్తుతం మొక్కలు పెరిగే సమయంలో వర్షాలులేక, కరెంటు సరఫరా సక్రమంగా లేక ఎండిపోతున్న మిర్చి తోటలను కాపాడుకునేందుకు రైతులు పాట్లు పడుతున్నారు. అలాగే వరి పంట పలు ప్రాంతాల్లో ప్రస్తుతం పొట్ట దశలో ఉంది. ఈ క్రమంలో కరెంటు లేక, చెరువుల్లో అంతంత మాత్రంగా ఉన్న నీటిని వరి పంటకు అందించేందుకు రైతులు పోటీ పడుతున్నారు. కనీసం ఒక్క తడి అందించినా వరి పంట కాస్త గట్టెక్కే అవకాశం ఉందని ఆశతో ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే పలువురు రైతులు వరి పంటకు తడులు పెట్టగా, మళీన పత్తి పంటలకు తడి పెడుతున్నారు. ఇందుకు డీజిల్ ఇంజన్‌కు రోజుకు 2 వేల నుండి 3 వేల రూపాయలు ఖర్చుచేయాల్సి వస్తోందని అంటున్నారు.




శనివారం న్యూఢిల్లీలో పి-20 సమ్మిట్ ముగింపు సమావేశంలో పాల్గొన్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# మత్స్యరంగానికి ప్రోత్సాహం

≫ లోనే లబ్ధిదారులు ఉన్నారన్నారు. కృష్ణపట్నం వద్ద ఫిషింగ్‌జెట్టిని త్వరలోనే ఏర్పాటుచేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. సాగర్ పరిక్రమ కార్యక్రమంలో భాగంగా గుజరాత్, మహారాష్ట్ర, గోవా కర్ణాటక, కేరళ, తమిళనాడు, మీదుగా జలమార్గంలో ప్రయాణిస్తూ కృష్ణపట్నం చేరుకోవటం జరిగిందన్నారు. ఈ జల మార్గ పర్యటన ద్వారా తీర ప్రాంతాల అభివృద్ధి, మత్స్యకార ప్రజల జీవన స్థితిగతులు, మౌళిక వసతుల కల్పన వంటి వాటిని తెలుసుకోగలిగామన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకార రంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి రాగాన ఓ నూతన శాఖను ఏర్పాటుచేసి తనను మంత్రిగా నియమించటం జరిగిందన్నారు. దేశంలో మూడు కోట్ల మత్స్యకార కుటుంబాలకు 8000 కిలోమీటర్ల మేర తీరప్రాంతం ఉందని, దేశంలోని మత్స్యసంపదలో 30శాతం రాష్ట్రంలోనే లభిస్తున్నదన్నారు. ప్రజలు డిల్లీ చుట్టూ తిరగకుండా మంత్రులే ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునేలా చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. ప్రతీ ఒక్కరి ఆహారంలో మత్స్యకార ఉత్పత్తులు భాగం కావాలని కోరారు. గుజరాత్‌కు చెందిన అమూల్ మిల్క్ కో ఆపరేటివ్ సంస్థ పెద్ద ఎత్తున మార్కెటింగ్ చేసి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఇదే తరహాలో మత్స్యకార ఉత్పత్తులనుకూడా భారీస్థాయిలో మార్కెటింగ్ చేయనున్నామన్నారు. త్వరలోనే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను జాతికి అంకితం చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు 95శాతం పూర్తి అయ్యాయన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార అభివృద్ధికి తోడ్పాటునందిస్తుందన్నారు. మత్స్యకార భరోసా కింద ఒక్కో కుటుంబానికి రూ.10వేల నగదుతో పాటు రాయితీతో డీజిల్, మరణించిన మత్స్యకార కుటుంబాలకు రూ.10లక్షల నష్టపరిహారం అందిస్తున్నామన్నారు. పులికాట్ సరస్సుకు సంబంధించి డ్రెడ్జింగ్‌ను త్వరలోనే ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అనంతరం పలు సమస్యలపై మత్స్యకార సమస్యలపై సంఘ నాయకులు మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు బీదా మస్తాన్‌రావు, బివిఎల్ నరసింహారావు, మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు, ఆప్కాస్‌చైర్మన్ అనిల్‌బాబు, ఇన్‌చార్జ్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, జేడీ నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం బాగానే ఉంది

≫ యాలజీవిభాగం డాక్టర్ ఎస్‌వివిఎస్ మహేంద్ర, పాథాలజీ విభాగం డాక్టర్ ఎస్ హిమజా బృందం చంద్రబాబును ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి ఆయనతో స్వయంగా మాట్లాడి చంద్రబాబు యొక్క ఆరోగ్య నివేదికను ఇవ్వడం జరిగిందని డిఐజి రవికిరణ్‌తెలిపారు. చంద్రబాబు వాడుతున్న మందులను డాక్టర్లు పరిశీలించారని ఆయన వ్యక్తిగత డాక్టర్లు ఇచ్చినమందులనే ప్రస్తుతం వాడుతున్నారని అందులో ప్రత్యేకంగా మార్పు వాడాలని చంద్రబాబుకు తెలిపినా తన వ్యక్తిగత డాక్టర్లు సలహామేరకే వాడుతానన్నట్టు తెలిపారన్నారు. చంద్రబాబు ప్రత్యేక హోదా కల్గినవ్యక్తి ఆయనను ఆ హోదాలోనే చూస్తున్నామే తప్ప ఆయన్ను ఏ విధంగా కించపర్చడం లేదని డిఐజి వివరించారు. ములాఖత్ 45 నిమిషాల పాటు ఉంటుందని సమయం అవుతుందని చెప్పామే తప్ప ఏ ఒక్కరిని దూషణతో మాట్లాడలేదంటూ డిఐజి రవికిరణ్ తెలిపారు.

# ప్రత్యేక కార్యాచరణ

≫ పరిష్కారమైందన్నారు. సచివాలయాల పరిధిలో స్మశాన వాటికల ఏర్పాటుకు కృషి జరుగుతుందన్నారు, మైనార్టీలకు తన 52 నెలల ప్రభుత్వ పాలనలో పూర్తి న్యాయం చేసామన్నారు. క్రైస్తవులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు ప్రయత్నం జరుగుతుందన్నారు. పాస్టర్లు గౌరవ వేతనం అందిస్తున్నామన్నారు. తన సుదీర్ఘపాదయాత్రలో ఎన్నో సమస్యలను గమనించానన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఏంకోరుకుంటున్నారన్నది గమనించానన్నారు. మన రైతులు వారి రెక్కలకు మరింత బలం కావాలని కోరుకుంటున్నారన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని, వారిలో ఆత్మ విశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన వాటా రావాలని కోరుకున్నారన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా మరింత అభివృద్ధిని కోరుకున్నారు. గత ప్రభుత్వాలు బయిలున్న చిరునవ్వుతో మోసమన్నారు. స్వాతంత్ర్యం ప్రాణాయవుల్లాలని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు. అది మున్ముందుకి నిజమన్నారు. మన స్వేచ్ఛను, రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు.. దేవాలయాల బోర్డుల్లో, నామినేటెడ్ పోస్టుల్లో, నామినేటెడ్ కాంట్రాక్టుల్లో అన్ని కులాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, పేదల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ కాబట్టి వారికి ఇంగ్లీష్ మీడియం చదువులు అందకుండా, ప్రభుత్వోద్యోగాలు తగ్గి జాబ్‌పోర్సింగ్ మీద ఆధారపడిన కాలంలో ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్ వర్తింప చేయకుండా, అందులోను ఈ ఉద్యోగాలు పదవుల్లోనూ మహిళలకు సగం వాటా ఇవ్వకుండా, అభివృద్ధి ఫలాలను అందరికి అభివృద్ధి ఫలాలను అందరికి పంచే విధంగా అధికార వికేంద్రీకరణ చేయకుండా, సామ్యవాదం ఎలా సాధ్యమని ముఖ్యమంత్రి జగన్ ప్రశ్నించారు. సామ్యవాదం, సమానత్వం, సమన్యాయం వంటివి కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితంచేసి, రాజ్యాంగంలోని మొదటి పేజీకే అర్థం లేకుండా, మనం ఏ సమాజాన్ని నిర్మిస్తున్నట్టు అంటూ ముఖ్యమంత్రి ఉద్వేగంతో మాట్లాడారు. అందుకే మనం అభివృద్ధిని కార్యచరణలోకి తీసుకుని వస్తున్నామన్నారు. రాజ్యాంగంలోని మొదటి పేజీలో రాసిన జస్టిస్, లిబర్టీ, ఈక్వాలిటీ, ఫ్రెటర్నిటీ అనే పదాలకు నిర్వచనంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. 62శాతం ఉన్న రైతాంగానికి, 50శాతం ఉన్న అక్కచెల్లెమ్మలకు అందగా నిలిస్తే వారి జీవితాల్లో ఆర్థిక విప్లవం రాకపోయినా మంచిమార్పులు వస్తాయని నమ్మామన్నారు, ఆ దిశలోనే రైతు భరోసా, చేయూత, అమ్మఒడి, ఆసరా వంటి పథకాలు అమలు చేయాలని కంకణం కట్టుకుని కార్యచరణలో పెట్టామన్నారు. ఇంటింటి అవసరాలు, ఆనందాలు నిండాలనే దిశలో పాలన సాగిస్తున్నామన్నారు. పేదల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించాలని సంక్షేమ పథకాలతో అడుగులు ముందుకు వేస్తున్న ప్రభుత్వం తమదన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా తట్టుకుంటూ సంక్షేమ విషయంలో ముందుకు సాగుతున్నామన్నారు.

## భావోద్వేగానికి గురై మీడియాతో మాట్లాడని లోకేష్

### చంద్రబాబు ఆరోగ్యంపై జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్‌ను ప్రశ్నించిన నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,అక్టోబరు 14, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును ములాఖత్ అనంతరం ఆయన తనయుడు నారా లోకేష్ భావోద్వేగానికి గురై మీడియాతో మాట్లాడకుండానే కారు ఎక్కి వెళ్లిపోయారు. ములాఖత్ అనంతరం చంద్రబాబు ఆరోగ్యంపై జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్‌ను నారా లోకేష్ ప్రశ్నించినట్లు సమాచారం. చంద్రబాబు ఆరోగ్యంపై అక్కడే ఉన్న డిఐజిని లోకేష్ గట్టిగా ప్రశ్నించారు. ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగిందని దీంతో లోకేష్ భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన నివేదికను చూపించి చంద్రబాబు అనారోగ్యంపై డిఐజిని నిలదీశారు. చంద్రబాబుకు ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు ఓ పక్క స్పష్టంగా నివేదిక ఉన్నప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టించేలా డిఐజి ప్రకటనలు ఇవ్వడాన్ని లోకేష్ ప్రశ్నించారు. చంద్రబాబుకు సౌకర్యాలపై అధికారులకు వైద్యులు సూచన చేసి 48 గంటలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని లోకేష్ ప్రశ్నించినట్లు తెలిసింది. డీ హైడ్రేషన్ బారిన పడిన చంద్రబాబును చల్లని వాతావరణంలో పెట్టాలన్న వైద్యుల సూచనలు ఎందుకు అమలు చేయలేదనిప్రశ్నించి, వైద్యుల సూచనలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందా లేదా చెప్పండి అంటూ డిఐజిని లోకేష్ ప్రశ్నించారు. లోకేష్ ప్రశ్నలకు ఎటువంటి సమాధానం చెప్పకుండా ములాఖత్ సమయం అయిపోయింది. వెంటనే వెళ్లాలి అంటూ దురుసుగా డిఐజి రవికిరణ్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. దాంతో రాజమండ్రిలోని క్యాంపు కార్యాలయంలో భవిష్యత్ కార్యాచరణ చేసేందుకు లోకేష్ వాహనం వెంట పలువురు టిడిపి నేతలు వెళ్లారు.



గుజరాత్‌లోని గాంధీనగర్‌లో శనివారం అంగన్‌వాడీ విద్యార్థులతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## చంద్రబాబును అంతమొందించేందుకు కుట్ర

### -నారా లోకేష్ ఆగ్రహం

**అమరావతి, అక్టోబరు 14, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును అంతమొందించేందుకు కుట్ర జరుగుతోందని పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ ఆరోపించారు. చంద్రబాబును రిమాండ్‌లోనే ఉంచాలనే కుట్ర జరుగుతోందని, అందుకు తగిన విధంగా వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. 'చంద్రబాబు జీవితం ప్రమాదంలో ఉందని, భద్రతలేని జైలులో ఆరోగ్యం క్షీణించేలా చేసి ప్రాణహాని తలపెడుతున్నారు' అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.. ఏ తప్పుచేయని చంద్రబాబుపట్ల వైఎస్సార్సీ ప్రభుత్వం రాక్షసంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.. చంద్రబాబు ఆరోగ్యంపై జైలు అధికారుల తీరు సందేహాస్పదంగా ఉందని, చంద్రబాబుకు ఎటువంటి హాని జరిగినా జగన్ సర్కార్, జైలు అధికారులదే బాధ్యత అని అన్నారు.. చంద్రబాబు ఆరోగ్యంపై ఎందుకింత కక్షఅని లోకేష్ ప్రశ్నించారు. జైలులో దోమలు ఎక్కువ ఉన్నాయన్నా అధికారులు పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిగా తిరగని ఫ్యాన్ పెట్టారని, చన్నీళ్లు ఇస్తున్నారని చెప్పినా లెక్కచేయటం లేదన్నారు.. ఇప్పటికే చంద్రబాబు బరువు తగ్గిపోయారని, అలర్జీ వచ్చిందన్నారు. డీ హైడ్రేషన్‌కు చంద్రబాబు గురయ్యారని తెలిపారు. ఇప్పటికీ ఇలా జరుగుతున్నా జైలు పరిసరాలు అపరిశుభ్రంగానే ఉన్నాయని లోకేష్ మండిపడ్డారు.

## తెలంగాణలో భారీగా నగదు, మద్యం, డ్రగ్స్, బంగారం జప్తు

### ఎన్నికల సందర్భంగా కొనసాగుతున్న దాడులు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల హడావిడి మొదలవడంతో అక్రమ నగదు తరలింపు, బంగారం స్మగ్లింగ్, మద్యం పంపిణి, డ్రగ్స్ సరఫరా విషయంలో ఐటితో పాటు పోలీసు, ఇతర సర్కారీ విభాగాల అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా వరుసగా జరుపుతున్న దాడులు రాజకీయ వర్గాలతో పాటు వ్యాపార వర్గాలను హడలెత్తిస్తున్నాయి. జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలు, ఇతర పట్టణాలలో దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఆదాయపు పన్ను శాఖ అధికారులతో పాటు పోలీసు, ఇతర సర్కారీ విభాగాలు నిర్వహించిన దాడుల్లో 48 కోట్ల 32 లక్షల 99 వేల 968 రూపాయల నగదు, నాలుగు కోట్ల 72 లక్షల 52 వేల 850 రూపాయల మద్యం, సారా తయారీకి వాడే బెల్లం జప్తు చేశారు. దీంతో పాటు రెండు కోట్ల 48 లక్షల 96 వేల 710 రూపాయల గంజాయి, 17 కోట్ల 50 లక్షల ఒరెండు వేల 116 రూపాయల బంగారు, వెండి నగలు జప్తు చేశారు. దీంతో పాటు కోటీ 90 లక్షల 80 వేల 553 రూపాయల కంప్యూటర్లు, బియ్యం, చీరలు, ఇతర వస్తువులను కూడా జప్తు చేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:14/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 558957
2nd Prize Rs.7000/- 03874
3rd Prize Rs.3500/-
02047 20106 45042 58038 58659
61661 62513 64752 70965 82909
4th Prize Rs.200/-
0700 1339 1604 1845 1946 5762 5795
6696 7036 9076
5th Prize Rs.100/-
0772 1051 1702 3389 5117 5663 6418
6528 8682 9601
6th Prize Rs.50/-
0069 1314 2788 3742 5406 6730 8607
0087 1420 2860 3993 5611 7119 8791
0193 1464 2939 4189 5638 7178 8813
0334 1575 2984 4417 5722 7188 9292
0469 1698 3065 4431 5768 7433 9485
0573 1765 3102 4619 5827 7484 9593
0597 1928 3131 4671 5829 7506 9636
0794 1939 3151 4705 5908 7574 9857
0911 2181 3252 4755 5968 7663 9929
1013 2409 3376 4813 6150 7788 9935
1017 2459 3515 4826 6179 7836
1065 2491 3574 4945 6224 7957
1115 2547 3610 5076 6251 8187
1143 2555 3711 5171 6564 8454
1275 2649 3741 5238 6592 8456

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 682477
2nd Prize Rs.7000/- 16644
3rd Prize Rs.3500/-
03664 08886 16153 31899 37123
45725 48039 48187 71884 73544
4th Prize Rs.200/-
0075 0400 0984 2372 6344 6444 8283
8711 8794 8887
5th Prize Rs.100/-
0760 1409 1786 3259 3808 4048 4144
4231 6728 8036
6th Prize Rs.50/-
0236 1739 3281 4184 6172 7479 9054
0458 1905 3326 4254 6290 7624 9111
0698 2240 3327 4449 6291 7802 9251
0727 2285 3337 4779 6468 7878 9270
0764 2305 3400 4840 6550 7962 9291
0923 2396 3444 4994 6566 7966 9309
1010 2413 3469 5095 6711 8044 9369
1177 2429 3643 5099 6788 8106 9374
1207 2460 3770 5267 6867 8158 9569
1316 2668 3783 5333 7074 8319 9823
1321 2669 3799 5573 7090 8392
1353 2703 3884 5577 7143 8609
1374 2997 3908 5582 7199 8753
1579 3010 3944 5861 7287 8861
1671 3096 3947 6096 7288 8940

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:14/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 728699
2nd Prize Rs.7000/- 71771
3rd Prize Rs.3500/-
10457 24914 30964 40785 46983
61382 65691 92716 98471 99423
4th Prize Rs.200/-
0066 1125 1164 1510 3090 4613 6102
6380 7845 9048
5th Prize Rs.100/-
1124 1733 2489 4951 5310 5365 8225
8408 8724 8837
6th Prize Rs.50/-
0025 1455 2918 4149 5849 7331 8828
0054 1465 2941 4215 5949 7485 8901
0117 1487 2942 4318 5972 7610 9072
0280 1592 3073 4591 5975 7630 9073
0322 1898 3372 4700 6061 7644 9092
0373 1962 3376 4762 6145 7757 9302
0397 2107 3435 4978 6148 7914 9431
0561 2118 3452 5027 6210 7949 9584
0594 2189 3525 5056 6390 7982 9720
0811 2313 3585 5119 6551 8102 9975
1027 2592 3660 5133 6675 8170
1202 2614 3692 5354 6704 8542
1385 2741 3751 5397 6806 8674
1407 2796 3803 5623 6989 8729
1447 2852 3821 5747 7218 8785

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 362334
2nd Prize Rs.7000/- 07440
3rd Prize Rs.3500/-
09539 10883 14982 16930 17494
27028 34488 56339 84949 94311
4th Prize Rs.200/-
0571 1341 1617 4436 7207 7428 8679
9462 9803 9935
5th Prize Rs.100/-
0007 1744 3364 3662 4151 5497 5665
5914 6596 7754
6th Prize Rs.50/-
0021 1347 2778 4112 5345 7537 8892
0054 1565 3080 4268 5783 7640 9017
0142 1690 3188 4291 5875 7854 9348
0341 1758 3207 4500 6198 8010 9379
0442 2155 3253 4553 6268 8144 9535
0582 2191 3280 4617 6337 8243 9598
0641 2199 3329 4673 6721 8401 9672
0687 2319 3488 4708 6850 8413 9847
0711 2333 3818 4712 6964 8444 9913
0904 2335 3867 4714 7113 8447 9925
0988 2375 3870 5213 7235 8462
1115 2431 3898 5235 7247 8615
1185 2457 3900 5306 7337 8637
1211 2467 3941 5322 7356 8674
1326 2606 4096 5338 7425 8813

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:14/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 715924
2nd Prize Rs.7000/- 69409
3rd Prize Rs.3500/-
03261 14311 22617 25289 35648
62542 64302 64695 75028 78499
4th Prize Rs.200/-
0657 0837 2498 3230 5744 6309 6994
7182 7327 7626
5th Prize Rs.100/-
0488 1221 1399 3019 4163 4480 4933
4964 6477 8261
6th Prize Rs.50/-
0057 1096 3249 4661 6668 7554 8968
0063 1130 3276 4829 6761 7840 9059
0137 1330 3330 4983 6823 7902 9071
0249 1546 3472 5185 6829 8025 9113
0280 2017 3481 5264 6845 8186 9198
0298 2108 3577 5465 6874 8214 9205
0486 2314 3690 5544 6875 8325 9573
0561 2419 3698 5838 6914 8376 9654
0582 2493 3773 5917 6940 8478 9849
0609 2577 3808 5940 6983 8604 9908
0625 2666 3861 6012 6995 8660
0626 2731 3888 6083 7022 8835
0661 2880 4214 6392 7078 8866
0732 2897 4231 6467 7100 8876
0953 3211 4417 6572 7283 8928

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 475748
2nd Prize Rs.7000/- 06021
3rd Prize Rs.3500/-
03281 04791 07282 20423 23119
55937 67190 76833 87447 90703
4th Prize Rs.200/-
0634 1034 3107 4877 5815 6094 6869
8019 8321 9694
5th Prize Rs.100/-
1044 1594 1597 1704 3742 4547 4591
5430 6283 7608
6th Prize Rs.50/-
0021 1119 2371 4637 6276 7952 8855
0023 1217 2524 4672 6516 7982 9179
0051 1411 2564 4774 6807 8102 9197
0053 1421 2638 4822 7088 8155 9453
0161 1432 2950 4867 7132 8196 9475
0163 1445 3169 5106 7237 8211 9713
0219 1601 3394 5167 7327 8236 9782
0331 1642 3523 5235 7368 8283 9875
0344 1762 3581 5400 7615 8291 9889
0432 1824 3936 5528 7626 8330 9946
0482 1868 4034 5603 7647 8392
0687 1900 4196 5664 7671 8435
0868 1994 4215 6070 7720 8437
0874 2157 4425 6071 7854 8580
1089 2363 4609 6271 7898 8833

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:14/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 739403
2nd Prize Rs.7000/- 74246
3rd Prize Rs.3500/-
03394 04318 14575 17963 18008
29617 54259 68416 74208 78003
4th Prize Rs.200/-
0500 1264 2799 3305 3764 5337 7276
7763 7809 9368
5th Prize Rs.100/-
0269 0822 1271 1672 4012 4666 5849
9161 9274 9419
6th Prize Rs.50/-
0017 0971 2173 3387 5852 7242 8855
0033 0979 2255 3433 5934 7343 8923
0057 1212 2389 3692 5937 7495 9025
0141 1240 2428 3915 6048 7539 9136
0152 1314 2516 4076 6058 7594 9248
0277 1567 2531 4428 6444 7673 9565
0370 1582 2551 4455 6524 7722 9638
0542 1618 2750 4510 6687 7803 9831
0548 1785 2843 4589 6871 8004 9934
0594 1876 2980 4715 6888 8402 9986
0608 1889 3059 4766 6988 8523
0762 1893 3151 5029 6995 8525
0793 1948 3220 5062 7199 8597
0799 2030 3225 5089 7229 8618
0905 2062 3311 5119 7241 8694

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 153234
2nd Prize Rs.7000/- 60978
3rd Prize Rs.3500/-
06282 11853 29015 36150 36834
50228 50561 53398 60084 68884
4th Prize Rs.200/-
0622 0908 2920 3036 3218 4386 5128
5458 8778 9374
5th Prize Rs.100/-
0097 4158 4204 4842 6317 6867 7413
7633 8976 9739
6th Prize Rs.50/-
0003 1654 2909 3907 6029 7287 8623
0063 1762 2977 3930 6153 7587 8642
0069 1819 3053 4179 6159 7669 8780
0173 1842 3060 4338 6173 7677 8842
0254 1897 3171 4521 6602 7719 9047
0313 1916 3217 4556 6643 7758 9084
0423 1971 3258 4692 6646 7877 9252
0491 2034 3289 4936 6652 7934 9670
0639 2085 3300 5378 6755 8039 9703
0641 2104 3496 5508 6963 8091 9911
0681 2204 3515 5571 7004 8203
0871 2309 3649 5814 7102 8339
0928 2318 3671 5905 7165 8354
0975 2475 3869 5937 7250 8480
1292 2795 3884 5964 7273 8515

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:14/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 227389
2nd Prize Rs.7000/- 69146
3rd Prize Rs.3500/-
05818 10979 27685 46368 48368
54567 78288 85746 93883 97993
4th Prize Rs.200/-
0958 1132 1294 2796 4725 4949 5118
7117 7639 8082
5th Prize Rs.100/-
0941 3051 3352 3366 3747 3822 6064
7203 8094 9647
6th Prize Rs.50/-
0229 1526 2576 3797 5347 7089 9005
0444 1587 2587 3905 5386 7133 9264
0483 1607 2637 4112 5416 7211 9273
0707 1615 2731 4606 5480 7299 9486
0805 1660 2748 4670 5516 7325 9503
0809 1729 2784 4744 5615 7482 9541
0820 1743 2923 5004 5722 7484 9607
0911 1789 3043 5069 5842 7752 9745
1094 1834 3460 5119 5871 7831 9761
1110 2209 3480 5141 5914 8015 9952
1123 2425 3565 5164 6101 8305
1238 2472 3594 5240 6266 8314
1358 2528 3613 5250 6531 8723
1414 2533 3760 5286 6798 8811
1449 2572 3788 5317 6957 8843

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 643113
2nd Prize Rs.7000/- 72300
3rd Prize Rs.3500/-
23948 37317 38697 47574 48936
58879 70693 77240 81555 83964
4th Prize Rs.200/-
2493 3173 7429 7430 7456 7541 9359
9564 9580 9769
5th Prize Rs.100/-
0718 0815 1800 2122 4449 4575 5781
7436 7622 7628
6th Prize Rs.50/-
0000 1707 3398 4319 5712 8059 9621
0053 1893 3567 4339 5903 8083 9636
0321 1926 3598 4425 6055 8097 9684
0573 2263 3615 4442 6203 8176 9701
0623 2289 3754 4613 6279 8415 9712
0675 2556 3768 4734 6285 8433 9727
0837 2560 3778 4801 6676 8442 9745
0845 2641 3863 4944 6708 8479 9793
0877 2653 3977 5133 6723 8827 9894
1052 2729 4095 5279 6938 8987 9907
1317 3009 4102 5321 7376 8999
1406 3091 4133 5353 7433 9058
1499 3305 4177 5503 7897 9080
1613 3323 4262 5522 7910 9132
1648 3347 4282 5627 7969 9165

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:14/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 321834
2nd Prize Rs.7000/- 76402
3rd Prize Rs.3500/-
19535 32640 32981 43743 54170
65171 65362 65988 87364 98397
4th Prize Rs.200/-
1399 1786 3381 4595 4724 6810 7487
7690 8152 8499
5th Prize Rs.100/-
0071 1305 3041 4453 5212 5454 6185
6699 7090 9222
6th Prize Rs.50/-
0047 1625 3309 4159 5570 7312 8956
0097 1677 3383 4194 5708 7411 9010
0191 2022 3412 4271 5714 7485 9021
0236 2061 3413 4455 5810 7638 9035
0239 2069 3449 4527 6025 7829 9165
0390 2181 3544 4687 6225 7862 9432
0422 2206 3624 4773 6343 7928 9522
0546 2409 3845 4780 6398 8118 9769
0556 2459 3853 4822 6489 8235 9817
0557 2538 3879 4969 6701 8415 9935
0941 2798 3885 5001 6736 8461
0956 2819 3914 5392 6772 8674
1028 3240 3957 5444 6786 8687
1344 3252 4017 5542 6833 8870
1439 3290 4107 5564 6921 8954

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 564179
2nd Prize Rs.7000/- 42989
3rd Prize Rs.3500/-
18268 29274 31277 42333 53569
64813 75645 75745 86885 97518
4th Prize Rs.200/-
0090 0503 0741 1099 1303 2447 6178
7010 7175 8794
5th Prize Rs.100/-
0026 0781 1066 3772 4702 5520 6390
7794 9225 9361
6th Prize Rs.50/-
0105 2000 3562 4898 6744 8070 9093
0642 2119 3685 5120 6759 8092 9196
0715 2121 3763 5161 6763 8218 9260
0729 2142 3900 5241 6925 8275 9351
0779 2440 3904 5337 7016 8472 9457
1040 2483 4026 5409 7065 8502 9592
1095 2635 4141 5503 7273 8723 9611
1186 2728 4243 5601 7275 8776 9615
1202 2773 4325 5773 7311 8881 9744
1332 2794 4436 5798 7361 8882 9992
1668 3212 4446 6367 7547 8928
1733 3222 4504 6477 7560 8930
1795 3499 4752 6503 7599 9015
1824 3503 4875 6611 7975 9024
1933 3510 4878 6692 8042 9091

# పొన్నాల బిఆర్ఎస్‌లో చేరికకు రంగం సిద్ధం

### ఆయన ఇంటికి వెళ్లి ఆహ్వానించిన తెలంగాణ మంత్రి కెటిఆర్

### పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు14:** సీనియర్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యకు బిఆర్ఎస్ నుంచి ఆహ్వానం అందింది, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన పొన్నాల లక్ష్మయ్య ఇంటికి శనివారం మంత్రి కెటిఆర్ వెళ్లి... బిఆర్ఎస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్,దాసోజు శ్రవణ్‌తో కెటిఆర్...హైదరాబాద్‌లోని పొన్నాల నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా పొన్నాల నివాసం వద్దకు ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. జనగామ గడ్డ... పొన్నాల అడ్డా అంటూ నినాదాలు చేశారు. మాజీ మంత్రి పొన్నాలతో భేటీ అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి పీసీసీ అధ్యక్షుడు, సీనియర్ రాజకీయవేత్త పొన్నాల లక్ష్మయ్యను సిఎం కెసిఆర్ సూచన మేరకు బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించామ న్నారు. పొన్నాల ఆదివారం సిఎం కెసిఆర్‌నుకలుస్తారన్నారు. జనగామలోజరిగే బహిరంగసభలో బిఆర్ఎస్‌లో చేరాలని కోరగా సుముఖత వ్యక్తం చేశారు. ఆదివారం సిఎంతో మాట్లాడిన తర్వాత తన నిర్ణయం ప్రకటిస్తా నని పొన్నాల చెప్పారని తెలిపారు. బలహీనవర్గాలకు చెందిన అనేక మంది నాయకులకు ఇప్పటికే సిఎం కెసిఆర్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. పొన్నాల లక్ష్మయ్యకు పార్టీలో సముచిత గౌరవం, ప్రాధాన్యం ఇస్తామని సిఎం చెప్పారని వెల్లడించారు. 1960లో అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేసి... నాసాలాంటి అంతర్జాతీయ సంస్థల్లో ఇంజనీర్‌గా పనిచేసినవ్యక్తి పొన్నాల అని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పివి నరసింహా రావు ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి సుదీర్ఘకాలం పాటు ప్రజాసేవ చేశారని మంత్రి కెటిఆర్ వివరించారు. వయసులో ఎద్ద,అనుభవంలో పెద్ద,బలహీన వర్గాలకు చెందిన సీనియర్ నాయకుడిని పట్టుకుని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తూలనాడిన విధానం దిగజారుడు సంస్కారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. చచ్చే ముందు పార్టీ మారడం అనడమేంది? ఎవరు ఎప్పుడు చనిపోతారో ఎవరికి తెలుసు? ఇది మంచి పద్దతి కాదు అని తెలిపారు. 'ఆ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఎన్ని పార్టీలు మారాడు? మొదట బిజెపి-ఆర్ఎస్ఎస్, తర్వాత టిఆర్ఎస్. ఆ తర్వాత తెలుగుదేశం, ఇప్పుడు కాంగ్రెస్... రేపు... ఏ పార్టీలోకి వెళ్తారో ఎవరికీ తెలియదు' అని ప్రశ్నించారు. 'అలాంటి వ్యక్తి కూడా పెద్ద పెద్ద మాటలు మాట్లిడితే చూసే వాళ్లు నవ్వుకుంటున్నారు' అని ఎద్దేవా చేశారు.

# హమాస్ టాప్ కమాండర్ హతం

≫ హమాస్ పాలనలో ఉన్న గాజాపై ఇప్పటికే బాంబుల వర్షం కురిపించి అనేక భవనాలను నేలమట్టం చేసిన ఇజ్రాయెల్ సైన్యం దాడిని మరింత ఉధృతం చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ఉత్తర గాజాలోని దాదాపు 11 లక్షల మంది పాలస్తీనీయులను 24 గంటల్లోగా ఆ ప్రాంతం ఖాళీ చేసి వెళ్లిపోవాలని శుక్రవారం ఆదేశించింది. హమాస్ ఉగ్రవాదులను పూర్తిగా ఏరివేయటానికి వీలుగా భూతల యుద్ధానికి దిగటం కోసమే ఈ హెచ్చరిక జారీ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. అంతమంది ఒక్కసారిగా తరలివెళ్లడం అసాధ్యమని, మానవ సంక్షోభవం తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొంది. ఇప్పటికే నెలకొన్న విషాదాన్ని పెనువిపత్తుగా మార్చవద్దని, ఆ ఆదేశాల్ని ఉపసంహరించుకోవాలని ఇజ్రాయెల్‌ను కోరింది. మరోవైపు, మానసిక యుద్ధంలెఒ భాగంగానే ఇజ్రాయెల్ ఇటువంటి హెచ్చరికలకు పాల్పడుతున్నదని, ఎవరూ ఉత్తర గాజాను వదిలివెళ్లవద్దని పౌరులకు హమాస్ పిలుపునిచ్చింది. సాధారణ ప్రజానీకం మాత్రం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భారీ సంఖ్యలో వెళ్లిపోతున్నారు. ఇలా వెళ్లిపోతున్న వారిపైన కూడా ఇజ్రాయెల్ దాడులు చేసిందని, 70 మంది చనిపోయారని హమాస్ ఆరోపించింది.

టెల్అవీవ్, పాలస్తీనాలోని గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న వైమానిక దాడుల్లో 1,300లకుపైగా భవనాలు నేలమట్టమయ్యాయని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. మరోవైపు ఈ దాడుల్లో2,200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. హమాస్ ఉగ్రనెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సాగిస్తున్న వరుస దాడుల్లో గాజా తీవ్రంగా వణికిపోతోంది. గతవారం రోజులుగా ఇజ్రాయెల్ సైన్యం జరుపుతున్న వైమానిక దాడులతో గాజా ప్రాంతం అల్లకల్లోలంగా మారింఇ. పెద్దపెద్ద ఆకాశహర్మ్యాలు పేకమేడల్లా కుప్పకూలుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు 1,300లకుపైగా భవనాలు నేలమట్టమైనట్లు ఐక్యరాజ్యసమితి మానవతా సంస్థ ఒసిహెచ్ఎ (ఆఫీస్ ఆఫ్ కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమానిటేరియన్ అఫైర్స్)' తెలిపింది. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

మరోవైపు.. ఇజ్రాయెల్ వైమానిక దాడుల కారణంగా గాజాలో మరణాల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు 2,215 మంది పాలస్తీనీయులు మరణించినట్లు హమాస్ నియంత్రణలోని ఆరోగ్య శాఖ వెల్లడించింది. వీరిలో 724 మంది చిన్నారులున్నట్లు తెలిపింది. ఇక మరో 8,714 మంది గాయపడినట్లు పేర్కొంది. గడిచిన 24 గంటల్లోనే గాజాలో 126 మంది చిన్నారులు సహా 324 మంది ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇక, గాజాలో గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్ సైన్యం.. ఉత్తర గాజాలోని పాలస్తీనీయులు తక్షణమే ఆ ప్రాంతాన్ని వీడి వెళ్లిపోవాలని ఆదేశించింది. దీంతో ప్రాణభయంతో వారంతా వలసబాట పట్టారు.

## వారం - వర్జ్యం

తేది : 15-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ఆశ్వీయుజ శు.పాడ్యమి రా.7.59
చిత్త సా.6.44, వ.రా.10.29-11.59,
దు.సా.4.08-4.54, చిత్త కార్తె
శుభసమయం ఉ.6.30-7.30
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**వృషభం :** సభలు సమావేశాలలో పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.

**మిథునం :** నూతన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంఘంలో ఆదరణ.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**సింహం :** మిత్రుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. భాగస్వామ్య వ్యాపారాల అభివృద్ధి.

**కన్య :** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం.

**తుల :** ఆస్తి తగాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. ఆర్థికసమస్యల నుండి బయటపడతారు.

**వృశ్చికం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. యోగా చేయండి.

**మకరం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. రుణాలు తీరుస్తారు.

**కుంభం :** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**మీనం :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నవరాత్రి బ్రహ్మోత్సవాలకు 'అంకురార్పణ'

## నేటి రాత్రి తొలిగా పెద్దశేషవాహనం



బ్రహ్మోత్సవాలకు సేనాధిపతి పర్యవేక్షణ

**తిరుమల, అక్టోబరు 14ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలం కొండల్లో సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు శనివారం రాత్రి అంకురార్పణతో శ్రీకారం చుట్టారు. ఈఏడాది అధికమాసం రావడంతో శనివారం నుండి 23వతేదీ సోమవారం వరకు తొమ్మిదిరోజులపాటు నల్లనయ్యకు మలివిడత నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.
ఈ ఉత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం నిత్య కైంకర్యాలన్నీ పూర్తిచేసుకున్న తరువాత రాత్రి 7గంటలకు శ్రీనివాసుడి సర్వసేనాధిపతి విశ్వక్సేనుడు ఆలయం నుండి వెలుపలకు వచ్చి నాలుగు మాఢవీధుల్లో ఊరేగుతూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకు రార్పణం,బీజావాహనం అత్యంత ముఖ్యమైంది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయ వంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థిం చేందుకు అంకురార్పణ నిర్వహిస్తారు. శనివారం రాత్రి 7గంటల నుండి 9గంటలవరకు సేనాధిపతిని వసంతమండపానికి వేంచేపుచేసి అక్కడ మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత పవిత్ర మండపంలోని యాగశాలలో వైదిక కార్యక్ర మాలు చేపట్టారు. భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్ను సేకరించి సుగంధ ద్రవ్యాలను నాటారు. నవధాన్యాలకు మొలక లొచ్చేవరకు నీరుపోస్తారు. అంకురాలను ఆరోపింప జేయడాన్ని "అంకు రార్పణం" అనే భావిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

**నేటి రాత్రి పెద్దశేషవాహనం:**
తొమ్మిదిరోజుల పాటు ఏడుకొండల్లో కన్నుల పండువగా జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి 7గంటలకు తొలివాహనంగా పెద్దశేషవాహ నసేవ జరుగుతుంది. ఏడుతలల శేషునిపై దేవదేవుడు ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు.

## 'ప్రజలు సంతోషంగా ఉండాలి'



**తిరుమల,అక్టోబరు 14 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సంతోషంగా వుండాలని, లోకం సుభిక్షంగా వర్ధిల్లాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. తిరుమలేశుని శనివారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవరావు, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జున దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సత్ప్రవర్తనతో భక్తులకు సేవలు

## తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి



**తిరుమల,అక్టోబరు 14 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠమ్ తిరుమలపుణ్యక్షేత్రంలో జరుగుతున్న స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులపట్ల పోలీసు అధికారులు, సిబ్బంది సంయమనంతో, సత్ప్రవర్తనతో సేవలందించాలని తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి సూచించారు. తిరుమలలో ఆలయం పరిసరాలతో బాటు మాడవీధులు, గ్యాలరీలు, ఇతరప్రాంతాల్లో బందోబస్తు విధుల్లో ఉండే పోలీసులు సమయస్ఫూర్తితో, స్నేహపూర్వకంగా మెలగాలని హితవుచేశారు. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది భక్తుల్లో భగవంతుని చూడాలన్నారు. తొమ్మిదిరోజులపాటు జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా పూర్తిచేయడంలో, భక్తులకు సేవలందించడంలో అనుసరించాల్సిన విధానంపై శనివారం తిరుమలలో సమీక్షించారు. పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి,పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ భక్తుల మధ్య మాఢవీధుల్లో జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో అన్ని రకాలుగా భక్తులకు సేవలందించేందుకు పోలీసుయంత్రాంగం సిద్ధమైందన్నారు. దాదాపు 3,500మంది పోలీసు బలగాలు భక్తులకు అసౌకర్యం లేకుండా ఆలయంలో స్వామివారి దర్శనంతోబాటు మాఢవీధుల్లో గ్యాలరీల్లో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. గ్యాలరీల్లో, క్యూలైన్లలో భక్తుల తోపులాటలు, తొక్కిసలాటలకు అవకాశం లేకుండా సిసికెమెరాలు ఏర్పాటుచేసి నిరంతరాయంగా పర్యవేక్షణ ఉంటుందన్నారు. తిరుమలలో 32పాయింట్లలో పార్కింగ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మాడవీధుల్లోని గ్యాలరీల్లో వాహనసేవల వీక్షణకు 1.25లక్షలమంది భక్తులు ఉంటారని, వారికి అన్ని విధాలా పోలీసులు సేవలం దిస్తారన్నారు. గరుడసేవరోజు భద్రతకు అదనపు బలగాలు వస్తాయన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా జియోట్యాగింగ్ చేయాలన్నారు. భక్తులు తమతమ వాహనాలు పార్కింగ్ చేసే ప్రాంతాలను బందోబస్తు విధుల్లో పోలీసులు మంచిగాసూచించాలన్నారు. నేరాలు నియంత్రణతోబాటు భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఉంటుందని ఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా అదనపు ఎస్‌పిలు వెంకట్రావు, విమలకుమారి, మునిరామాయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు క్షేమంగా రావాలని వేడుకున్నా

## - టిడిపి ఎంపి కేశినేని



**తిరుమల, అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమాల కేసునుండి విముక్తికావాలని, ఈ వైఎస్సార్సీ ప్రభుత్వం కుట్రకక్షతో అరెస్టుచేసి జైల్లో పెట్టిందని, ఆయన ఆరోగ్యంగా క్షేమంగా బయటకు రావాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఆ పార్టీ ఎంపి కేశినేని నాని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి ఏమేరకు జరిగింది, రాజధాని ఏర్పాటు ప్రాధాన్యత ఏమిటనేది చిన్నపిల్లవాడిని అడిగినా చెబుతాడని అన్నారు. అలాంటిది వైఎస్సార్సీ నాయకులు, సిఎం జగన్ ప్రజల్లోని వ్యతిరేకతను చూసి భయపడి ప్రతిపక్షనేతలపై అక్రమకేసులు నమోదు చేసి తప్పుదారిపట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, అరాచకాలకు చరమగీతం పాడేరోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. శనివారం ఉదయం అనుచరులతో కలసి తిరుమలకు వచ్చిన విజయవాడ ఎంపి కేశినేని నాని ఆలయంలోనికి చేరుకుని ఆపదమొక్కులవాడిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మహాలయ అమావాస్య పూజల కోసం భారీగా భక్త జనం

## విద్యుత్ సరఫరాకు అంతరాయం, సెల్‌ఫోన్ వెలుగుల్లో పూజలు



రాహుకేతుదోష నివారణ మండపం వద్ద భక్తుల నిరీక్షణ

**శ్రీకాళహస్తి, అక్టోబరు 14 ప్రభాతవార్త:** 'దేశ నలుమూలల నుంచి శివభక్తులు స్వామి అమ్మవార్ల పూజల కోసం ఇక్కడ నిర్వహించే మహిమాన్విత రాహు కేతుదోష నివారణ పూజలకోసం అమావాస్య రోజులు పూజలు జరుపుకుంటే మంచి జరుగుతుందనే నమ్మకంతో భక్తులు ఆదివారం తండోపతండాలుగా కదలి వచ్చారు.ఓ వైపు వేసవి ఎండలు దడపుట్టిస్తున్నా లెక్క చేయక కదలి వచ్చారు. దాంతో ఆలయంలో ఎటు చూసినా శివనామ స్మరణతోపునీతమైంది. అయితే ఉదయం సుమారు గంటకు పైగా విద్యుత్ సరఫరా లేకపోవటంతో జనం తల్లడిల్లారు.సెల్‌ఫోన్ వెలుగులో భక్తులు పూజలు జరిపించుకునే దుస్థితి చోటు చేసుకుంది. అన్ని రాహుకేతుదోష నివారణ పూజల కోసం బారులు తీరారు.ఓ వైపు వేసవిని మరిపిస్తూ ఎండలు దడపుట్టిస్తుండగా, మహాలయ అమావాస్య సందర్భంగా తరలి వచ్చిన జనంతో ఆలయం కిట కిట లాడింది. దళారులు తమ ఇష్టారాజ్యంగా దండుకోగా జేబు దొంగలు తమ చేతి లాఘవంతో భక్తుల డబ్బులను దండుకున్నారు.
శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భకక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. గతంలో ఇక్కడ చోటు చేసుకున్ననాగపడగల సమస్యలతో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ సాగర్‌బాబులు స్వయంగా నాగపడగల పరిస్థితి, అలాగే వచ్చిన భక్తులకు ప్రసాదాలు అందు బాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శుక్రవారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. దాంతో 'స్వామీ!ఇదేం జనం? ఇదెక్కడి జనంఅంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలు మార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**సామాన్య భక్తుల తిప్పలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామాన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామాన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు.వాటిల్లో కొందరు అధికారులు, మీడియావారు కొందరు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శనివారం ఉదయం భక్తులు పోలో మని వచ్చారు. రాత్రి 8గంటల తరువాత వచ్చిన వారికి బస చేయటానికి గదుల్లేదు. నాలుగుమాడావీధుల్లో గదులున్నా రాత్రి అయితే రేట్లు పెంచుకోవచ్చునని భావించిన యజమానులు బ్లాక్ చేసుకున్నారు. సింగిల్ గది రూ.2500లు ఖరారు చేసి దోచుకున్నారు. ఇక వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లులో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.భక్తుల నుంచి ఇబ్బందులు దేవస్థానం అధికారుల దృష్టికితెస్తున్నా ఎందుకో పట్టించుకోవటం లేదు. ఇందులో ఆంతర్యమేమిటో ఆ ముక్కంటీశునికే ఎరుక.

# కాల్వలో ఇద్దరు పిల్లలు గల్లంతు

## అవనిగడ్డలో విషాదం

**విజయవాడ,అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా అవనిగడ్డలో విషాదం చోటు చేసుకుంది. ఊరిలో పంటకాల్వ లాకులవద్ద సహజరంగా విద్యార్థులు ఈతలు కొడుతుంటారు.అక్కడ పరిస్థితులు ప్రమాదకరంగా ఉండటంతో ఈ మధ్య కాలంలో పోలీసులు పిల్లలను ఈతకు అనుమతించడం లేదు, పెద్దలు కుడా అడ్డుపడుతుంటారు.ఈ నేపథ్యంలో లాకులకు దిగువకు ఇద్దరు పిల్లలు ఆవుల సిద్దార్ద (12), బాలయ్య(14)అక్కడ ఉన్నవారు వారిస్తున్నా వినకుండా కాల్వలో దిగి ప్రవాహానికి కొట్టుకుని పోయారు. అది గమనించిన వెంటనే స్థానికులు వారిని రక్షించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది,పోలీసులు,అగ్నిమాపక,ప్రకృతి విపత్తుల నియంత్రణాధికారుల గాలింపుల చర్యలో ఘటన స్థలానికి కొద్ది దూరంలో ఆవుల సిద్దార్ద మృతదేహం లభ్యమైంది. బాలయ్య ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.ఈ ఘటనలో ఆవులసిద్దార్ద కుటుంబీకులు ఆర్థిక దీనస్థితిలో ఉన్నారు. వారు జరిగిన విషాదాన్ని తలుచుకుని కుమిలిపోతున్నారు. బాలయ్య కుటుంబ పరిస్థితి ఇదే రీతిలో ఉంది.అతను సురక్షితంగా లభిస్తాడనే ఆశ అతని కుటుంబ సభ్యుల్లో కన్పిస్తున్నా,కాల్వ ప్రవాహాన్ని బట్టి అతను జీవించి ఉండే అవకాశాలు తక్కువంటున్నారు.ఈ బాలుర ఇద్దరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పలు ప్రజాసంఘాలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రత్యేక యుటిఎస్ యాప్

## • ప్రయాణికుల మొబైల్‌లో సులభంగా రైల్వే టికెట్లు • ద.మ రైల్వే జిఎం జైన్




**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 14 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే సాధారణ, అన్ రిజర్వుడు తరగతులలో ప్రయాణించేవారి సౌకర్యార్థం, ప్రయాణికులు తమ తమ మొబైల్ ఫోన్‌ల ద్వారానే జనరల్ టిక్కెట్‌లను కొనుగోలు చేసేందుకు రైల్వే శాఖ ప్రత్యేక ఏర్పాటు చేసింది. దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేకంగా రూపొందించిన యుటియస్ మొబైల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ కోరారు. దక్షణ మధ్య రైల్వే అన్-రిజర్వ్ టికెట్ల కొనుగోలును ప్రయాణికులకు సుభతరం, సౌకర్యవంతం చేయడానికి యుటిఎస్ మొబైల్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ప్రారంభమైనప్పటి నుంచి రైలు వినియోగదారుల నుంచి సానుకూల స్పందనను పొందుతోంది. యాప్‌ను ఉపయోగించే ప్రయాణికుల సంఖ్య ఎల్లప్పుడూ ప్రోత్సాహకంగా ఉంది. దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంటే 2023-24 సెప్టెంబర్ వరకు అన్-రిజర్డ్ బుకింగ్ సెగ్మెంట్‌లో యూటిఎష్ మొబైల్ యాప్ ద్వారా 14.8 శాతం అన్-రిజర్వ్ టికెట్ల వాటా క్రమంగా పెరుగుతోంది. ఆధునిక టికెట్ల వ్యవస్థలో యూటిఎస్ యాప్ పెద్ద పురోగతి, భారతీయ రైల్వేలో అన్ రిజర్వ్డ: టికెట్లపై భారీ సంఖ్యలో ప్రయాణించే ప్రయాణికులకు ఒకవరం. ఈ యాప్ ప్రయాణికులకు నాన్ సబ్-అర్బన్ స్టేషన్‌లకు (ప్రయాణ ప్రారంభ స్టేషన్‌లు) 20 కిలోమీటర్ల పరిధిలో, సబ్-అర్బన్ స్టేషన్‌లకు 10 కిలోమీటర్ల దూరంలో టిక్కెట్‌లను కొనుగోలు చేయడానికి వీలును కల్పిస్తుంది. ఇది బహుళ బాషా సౌకర్యాన్ని అందిస్తుంది.
ప్రయాణికుల తమ సౌలభ్యం ప్రకారం బుకింగ్ కౌంటర్ల వద్ద ఎక్కువ క్యూలలో వేచి ఉండాల్సిన ఇబ్బంది లేకుండా వారి మొబైల్ ద్వారా అన్-రిజర్వ్ జర్నీ టికెట్లు, ప్లాట్‌ఫారమ్, సీజన్ టికెట్‌లను కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పిస్తుంది. డిజిటల్ ఇండియా చొరవకు అనుగుణంగా, యాప్ పేపర్‌లెస్ (నగదు రహిత) లావాదేవీలను కూడా అనుమతిస్తుంది. ప్రయాణికులు ఆర్-వాలెట్, పేటిఎం, యూటిఎస్ లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ మొదలైన వివిధ డిజిటల్ మోడ్‌ల ద్వారాచెల్లింపు చేసే వీలును కల్పిస్తుంది. ఆండ్రాయిడ్, ఐఒఎస్, విండోస్ వెర్షన్ ఆపరేటింగ్ సిస్టమ్ స్మార్ట్ ఫోన్ ఉన్న వ్యక్తులు ఈ యాప్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యుటిఎస్ యాప్ వినియోగ దారుడికి సులువుగా, బహుళ భాషా సౌకర్యాన్ని, నగదు రహిత లావాదేవీల సౌకర్యం, హెల్ప్ ట్యాబ్ వంటి వివిధ కీలక ఫీచర్లను కలిగిఉండి ఈ యాప్‌ను ఎలా ఉపయోగించాలో తెలిపేందుకు హెల్ప్‌లైన్ నెంబర్‌లు, తరచుగా అడిగే ప్రశ్నల ద్వారా దశల వారీ మార్గదర్శినితో సహ వివిధ రకాల వినియోగదార్లకు సహాయాన్ని అందిస్తుంది.



శనివారం ఊబలంకలో మాట్లాడుతున్న బండారు సత్యానందరావు

# చంద్రబాబు ఆరోగ్యంపై జగన్ కుట్ర

## హెల్త్ బులెటిన్ పోలీసులు విడుదల చేయడమేంటి?

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు

**రావులపాలెం,అక్టోబరు 14, ప్రభాతవార్త :** టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై జగన్ కుట్ర పన్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు ఆరోపించారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఊబలంకలో శనివారం ఆయన మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అక్రమ అరెస్టు చేసిన చంద్రబాబును అధికారం అడ్డుపెట్టుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. చంద్రబాబు ఆరోగ్యం పట్ల ఆయన సతీమణి భువనేశ్వరి ఆందోళన చెందుతున్నా జగన్ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం దుర్మార్గం అన్నారు. డీ హైడ్రేషన్, చర్మ సంబంధిత వ్యాధితో బాధపడుతూ 5 కేజీల బరువు తగ్గడం, మరో రెండు కిలోలు తగ్గితే కిడ్నీలకు ప్రమాదం ఉందని తెలిపినా ప్రభుత్వం స్పందించకపోవడం హేయమైన చర్య అన్నారు. డాక్టర్లు విడుదల చేయాల్సిన చంద్రబాబు హెల్త్ బులిటెన్ పోలీసు అధికారి సంతకంతో విడుదల చేయడం ఏంటని సత్యానందరావు ప్రశ్నించారు. ఇదంతా జగన్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగంగానే జరుగుతోందనే అనుమానం కలుగుతోందన్నారు.తక్షణమే చంద్రబాబుకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఆరోగ్యానికి ఎటువంటి హాని జరిగినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని సత్యానందరావు హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు చింతా భాస్కరరెడ్డి, మేడపాటి గంగిరెడ్డి, దండు విజయరామరాజు, మేడపాటి కాసురెడ్డి, చింతా శ్రీరామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి సభలో పుస్తకాలు ఆవిష్కరిస్తున్నవిశిష్ట అతిథులు

# తెలుగు సాహిత్య రంగంలో విమర్శాకేంద్రం 'రాచపాళెం'

## తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీ శంకర్

**అనంతపురం, అక్టోబరు 14, ప్రభాతవార్త బ్యూరో:** రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి రాయలసీమ సాహిత్యానికే కాదు రెండు తెలుగు రాష్ట్రాల్లోను తెలుగుసాహిత్యవిమర్శా కేంద్రంగా నిలిచారని తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. తెలుగు సాహిత్యం విమర్శా రంగానికి కాపలాదారునిగా నిలిచి విమర్శా మార్గాలను తమ సూచనలను ఈ తరానికి అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అభ్యుదయ ప్రగతిశీల సాహిత్యమార్గంలో ఐదున్నర దశాబ్దాలు నిరంతరం రచనలు చేస్తూ వస్తున్నారని తెలిపారు. అనంతపురం ప్రభుత్వ కళాశాలలోని డ్రామా హాలులో అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు పెనుకొండ లక్ష్మినారాయణ అధ్యక్షతన శనివారం సుప్రసిద్ధ సాహిత్య విమర్శకుడు, కవి, కేంద్ర సామిత్య అకాడమీ పురస్కార గ్రహిత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి పుస్తకాలు మన నవలలు(సాహిత్యవిమర్శ) మన కథానికలు (సాహిత్యవిమర్శ)లతో పాటు విమర్శాపునర్నవం ప్రత్యేక సాహిత్య సంచిక ఆవిష్కరణ మహోత్సవంలో జూలూరు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. "మన నవలలు' సాహిత్య విమర్శను జూలూరు ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. అధ్యయనం, అవగాహన,స్పష్టమైన సామాజిక దృక్పథం ఉన్న ప్రగతి శీల విమర్శకుడు రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి అని ప్రశంసించారు. తెలుగుసాహిత్యంలో కొడవగంటి కుటుంబరావు, కె.వి.రమణారెడ్డి, వల్లంపాటి వెంకటసుబ్బయ్య, రాచమల్లు రామచంద్రారెడ్డి, కేతు విశ్వనాథ్ రెడ్డి లాంటి విమర్శకులు తెలుగుసాహిత్యాన్ని శక్తివంతం చేసేందుకు సానబెట్టారని, ఒకప్పుడు సాహిత్యపేజీలలో సాహిత్య విమర్శలు విస్తృతంగా ప్రచురించబడేవని గుర్తు చేశారు. ఇప్పుడు రాచపాళెం పేరున జరుగుతున్న ఈ సభ విమర్శకు పునరుజ్జీవన వేదికగా నిలుస్తుందన్నారు. తెలుగు సాహిత్య విమర్శ మంచిరూపం తీసుకుంటుందని విశ్వాసం ప్రకటించారు. రాయలసీమ బాంబుల సంస్కృతిపై మంచి కవిత్వం రాశారని, రాచపాళెం సాహిత్య విమర్శా కేంద్రంగా నిఇలవటంలోఆయన 50 యేళ్ళ సుదీర్ఘ సాహిత్య కృషి ఉందన్నారు. సామాజిక విలువల్ని సాహిత్య విలువలతో తూచి చెప్పే సాహిత్యవిమర్శకుడు, సామిత్య విలువలు కోల్పోకుండా రచనలు రావాలని తపిస్తున్న విమర్శకుడు రాచపాళెం అని కొనియడారు. నిరంతరం అధ్యయనం, ఆలోచనలతో రాచపాళెం లాగా వదలకుండా విమర్శలు రాసేవారు నేడు కావాలని, విమర్శ రంగంలో వందల మంది రాచపాళెంలు రావాలనిఅంటూ విమర్శకునికి రాచపాళెం లాగా ఎక్స్‌రే తీసే కళ్లు ఉండాలన్నారు. సాహిత్య విమర్శ ఎంతబాగుంటే తెలుగు సామిత్యానికి అంత పురోగతి ఉంటుందన్నారు. సాహిత్య విమర్శను బోధించడమే కాదు, తరగతి బయట సమాజంలో ఎదురయ్యే సమవాళ్ళకు ధీటుగా జవాబునిచ్చే వ్యక్తిత్వాన్ని వాళ్ళకు అందిస్తూ, సామాజిక ఉద్యమాలకు పునాదులయ్యే విలువలను, సాహిత్య సామాగ్రిని విద్యార్థులకు అందజేసిన గురువు రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. 60 యేళ్ల క్రితం కట్టమంచి రామలింగారెడ్డి తెలుగు సాహిత్య విమర్శాదీపం చాలా చిన్నదని చెప్పిన మాట గుర్తు చేస్తూ, కానీ ఈ రోజు ఆ పరిస్థితి లేదు అన్ని అట్లని గర్వించదగ్గ పరిస్థితి కూడా లేదన్నారు. ఎగిసి వస్తున్న అస్తిత్వ ఉద్యమాలను చూసే కోణం మారాలి, ఆ ఘర్షణల్లోంచి ఐక్యత రావాలని, అస్తిత్వ ఉద్యమాలు అంటే ఒక సమూహం బాగుకోసం కాకుండా మొత్తం సమాజాన్ని ఉన్నతీకరించడానికి అన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు. అస్తిత్వ వాదం ఏదైఆ కానీ, మొత్తం సమాజ నిర్మాణంపై ప్రభావం చూపిస్తుందని, బిసిలకు సబ్బండ వర్గాలకు న్యాయం జరగడమంటే అది మొత్తం సమాజానికి న్యాయం జరగడమే అన్నారు. అలా చూసే దశకు సామిత్యం ఎదగకపోతే అది ఘర్షణ వతావారణనాఇనకి దారితీస్తుందని, ఈ ఘర్షణ వాతావరణాన్ని నివారించే పని విమర్శనారంగం చేయాలని చెప్పారు. అస్తిత్వ ఉద్యమాల సాహిత్యం అంటే అది మొత్తం సమాజానికి సంబంధించిన సాహిత్యంగా చూడాలని, అప్పడే తెలుగు సామిత్యం ఆరోగ్యవంతమైన దశకు ఎదుగుతుందన్నారు. ఆచార్య రాచపాళెం 50 యేళ్ల సాహిత్య జీవిత కృషి విమర్శ పునర్నవం ప్రత్యేక సంచికను ముఖ్యఅతిథి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించి తన సందేశం వినిపంచారు. రాచపాళ్యంసాహిత్య కషిపై విమర్శపునర్నవం ప్రత్యేక సంచికను శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆచార్య కొలకలూరు మధురజ్యోతి పరిచయం చేశారు. విమర్శపునర్నవం ప్రధాన సంపాదకుడు డా.కె.నాగేశ్వరాచారి నివేదిక సమర్పించారు. కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం గ్రహీత బండి నారాయణ ఆ్వమి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా.ఎస్.రఘు, సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డా.ఎస్.రఘు, సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వర రావు, సుప్రసిద్ధ సాహిత్య సామాజిక విశ్లేషకులు తెలకపల్లి రవి, వై.గోపి రెడ్డి, డా.గేయానంద్, డా.ఎ.సి.ఆర్.దివాకర్ రెడ్డి, తదితరులు ప్రసంగించారు. మన నవలలు సాహిత్య విమర్శను వరంగల్ తెలుగు అధ్యాపకుడు డా.వి.సంపత్ రెడ్డి పరిచయం చేశారు. ఈ పుస్తకాన్ని కె.చెంచురెడ్డి దంపతులకు అంకితమిచ్చారు. మన కథానికలు సామిత్య విమర్శను వై.ఎస్.ఆర్ జీవిత సాఫల్య పుస్కారం గ్రహీత డా.శాంతినారాయణ ఆవిష్కరించారు. తెలుగు అధ్యాపకుడు డా.బావికాటి రాఘవేంద్ర పరిచం చేశారు. ఈ పుస్తకాన్ని మనదమోహన్ రెడ్డి దంపతులకు అంకితమిచ్చారు. మధ్యాహ్నం వర్తమాన తెలుగు సాహిత్య విమర్శ వివిధ ధోరణులు అనే అంశంపై చర్చా సదస్సు జరిగింది. అనంత అరసం జిల్లా అధ్యక్షులు బి.ఈశ్వర్ రెడ్డి ఈ చర్చా సదస్సుకు అధ్యక్షత వహించారు. వీక్షణం సంపాదకుడు ఎన్‌వేణుగోపాల్ ప్రధాన ప్రసంగంతో ఈ చర్చా సదస్సు ఆసక్తికరంగా జరిగింది. తొలుత ప్రజా గాయకుడు దాసరి ఆదినారాణ ఆలపించిన ఉద్దీపన గీతం అందరినీ ఆకట్టుకుంది. డా.జూటూరు షరీఫ్ వందన సమర్పణ చేసిన ఈ సాహిత్య కార్యక్రమంలో డా.అనంతర మాలతి, కటకం కృష్ణవేణి, మధుర శ్రీ, తోటనాగరాజు, గుంటి మురళీకృష్ణా, పండిట్ రియాజుద్దీన్ అహ్మద్, చెట్ల ఈరన్న, రామలింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్త, తాడేపల్లిగూడెం, ఆదివారం, 15 అక్టోబరు 2023

# పడిలేచిన కడలి తరంగం కాంగ్రెస్

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు, రాహుల్ భారత్ జోడో యాత్ర, కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో కాంగ్రెస్ జవసత్వాలు పుంజుకొని పునరుజ్జీవింపబడింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సమర్థ వంతంగా తన సామర్థ్యాన్ని నిరూపించుకొనే దిశగా ప్రతి అడుగు వేస్తున్నది. సార్వత్రిక ఎన్నికలకు సెమిఫైనల్‌గా భావించబడే ఐదు రాష్ట్రాల ఎన్నికలకు నవంబర్ మాసం వేదిక కానున్న తరుణంలో "హిందుత్వ" సెంటిమెంట్‌ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ ఇపుడు తన అమ్ములపొదినుంచి కులగణన, గ్యారెంటీల పేరుతో సంక్షేమపథకాల అస్త్రాలను ప్రయోగిస్తూ ప్రత్యర్థులను కూడా విస్మయం కలిగిస్తున్నది. ఛత్తీస్‌ఘడ్, మిజోరాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోసం తీవ్రంగా పోటీపడుతున్నది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో కాంగ్రెస్ అటు ఆంధ్రప్రదేశ్‌లో ఇటు తెలంగాణలో కనుమరుగైపోయింది. తెలంగాణలో టిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావు ఉద్యమ నాయకుడి నుంచి పాలకుడిగా పరిణితిచెంది అనతికాలంలోనే ప్రభుత్వంపై పట్టుసాధించాడు. తెలంగాణ రాష్ట్ర సమితి నినాదమైన నీళ్ళు.నిధులు, నియామకాలు ఆచరణ దిశగా అడుగులు వేశారు. మరోవైపు తెలంగాణ ఏర్పాటుతో మొదలైన విద్యుత్‌సంక్షోభం అధిగమించడం, రైతుబంధు, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ వంటి సంక్షేమపథకాలతో లబ్ది కలిగించడంతో కాంగ్రెస్‌పార్టీ ఒక దశలో తెలంగాణ గడ్డమీద అడ్రస్ లేకుండా చేయబడింది. హుజురాబాద్, మునుగోడు ఎన్నికలలో డిపాజిట్లు గల్లంతై కాంగ్రెస్ ఎన్నడూ లేనంత అవమానభారం మోసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నిరాశ నిస్పృహలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో రేవంత్‌రెడ్డిని టిపిసిసి అధ్యక్షుడిగా చేయడంతో కాంగ్రెస్‌లో పాత కొత్త అలజడి చెలరేగినా అనతికాలంలో సద్దుమణిగింది. బక్కచిక్కిన గ్రాండ్ ఓల్డ్ కాంగ్రెస్‌కు జవసత్వాలు అందించడానికి రేవంత్‌రెడ్డి విభిన్న కోణాల్లో జనంలో వుండటం కూడా ఒక కారణం. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, చంద్రబాబు నమ్మినబంటుగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆయన ప్రజలకు, ప్రత్యర్థులకు తన నిజస్వరూపం ఆవిష్కరించడంలో ఎక్కడ కూడా తగ్గడు. తెలంగాణలో బిజెపిని ఓవర్ టేక్ చేసి బిఆర్ఎస్ కారుకు సమాంతరంగా ఆయన బస్సుయాత్ర పరుగులు దీసే స్థాయికి పార్టీని చేర్చినాడనటంలో సందేహంలేదు. జిహెచ్ఎంసి ఎన్నికల తరువాత బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి మాత్రమే అని భావిస్తున్న తరుణంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్‌ను సంస్థాగతంగా బలోపేతం చేయడానికి తీవ్రంగా కృషిచేశారు. టిపిఎస్‌సి నియామకాల అక్రమాల నుంచి మొదలుకొని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలోలోపాలు



ప్రజాక్షేత్రంలో ఎండగడుతూ బిఆర్ఎస్ నాయకులను ఉక్కిరిబిక్కిరి చేశారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాలను విరివిగా వాడినారు. పాదయాత్రలు ధర్నాలు నిరసనలు, బహిరంగ లేఖలు రాస్తూ తెలంగాణ రాష్ట్రపాలకుల పైచేయిసాధించారు. తెలంగాణ బిజెపి అంతర్గత కలహాలు, కర్ణాటక ఎన్నికల ఫలితాలుకూడా రేవంత్‌రెడ్డి కృషికి తోడైనది. బిజెపి, బిఆర్ఎస్ పార్టీవైపు ఊగిసలాడుతూ బ్లాక్‌మెయిల్ చేసే సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూడా ఇప్పుడు సద్దుమణిగారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రాధాన్యత చాలా పెంచారు. కాంగ్రెస్ అంటేనే రెడ్ల వేదిక అనే అపవాదు కూడా ఆయన కారణంగా తగ్గింది. చంద్రబాబు శిష్యుడు అనే కారణంగా కమ్మ కులస్థులు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరించే స్థాయికి పార్టీని చేర్చారు. బిఆర్ఎస్ నాయకుడు, మాజీమంత్రి తుమ్మలనాగేశ్వరావును కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొనిరావడం, ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో అరెస్టు అయిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అనుచరులు హైదరాబాద్‌లో నిరసనతెలపడానికి మద్దతు పలకడం కమ్మసామాజిక వర్గం ఓటర్లను ఆకర్షించేలా వ్యవహరించారు. దీనికితోడుగా గద్దర్ వంటి ప్రజాసంఘాల నాయకులను ఎస్సీ నాయకుడు అద్దంకి దయాకర్, గిరిజన నాయకులు బెల్లయ్యనాయక్ ఎమ్మెల్యే సీతక్క వంటి వారిని ప్రోత్సహిస్తూ సామాజిక సమతుల్యతకు రేవంత్ పెద్ద పీట వేస్తుండటంతో పొత్తుల కోసం గాంధీభవన్‌కు ఇతర పార్టీ నాయకులు వచ్చేస్తున్నారు. సీతక్క తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి కావొచ్చని రేవంత్ చేసినవ్యాఖ్య కూడా ప్రజలను ఆలోచింపజేసింది. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే కమ్యూనిస్టులు గాంధీభవన్‌కు వచ్చి చర్చలు జరిపారంటే మళ్ళీ నేను టిపిసిసి అధ్యక్షుడిగా వున్నపుడే చర్చలకు గాంధీభవన్‌కు వారు వచ్చారని ఇటీవల ఆయన వ్యాఖ్యానించారు. రెండేళ్ళుగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలను అధికారంలో వున్న బిఆర్ఎస్ కూడా నిర్వహించలేదు. జాతీయనేతలు ఎంతో మంది తెలంగాణకు వచ్చారు. చివరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కూడా హైదరాబాద్ వేదికగా జరిపి తెలంగాణలో కాంగ్రెస్ ప్రాభవం చాటి చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణలో విజయభేరి బహిరంగసభ సిడబ్ల్యుసి సమావేశాలు విజయవంతం కావడం కాంగ్రెస్ ఇపుడు బిఆర్ఎస్‌ను దాని మిత్రపక్షమైన ఎంఐఎంను కంటిమీద కునుకులేకుండా చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఈనెల 16 లేదా 18 నుంచి బస్సుయాత్ర ప్రారంభించే అవకాశం వుంది. టికెట్ల కేటాయింపులతో జరుగబోయే గొడవల మధ్య యాత్ర నిర్వహించకూడదని నిర్ణయించారు. టికెట్లు రాని నేతల అసమ్మతి కార్యకలాపాలు సద్దుమణిగాక యాత్ర చేయాలని నిర్ణయించారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు బస్సుయాత్ర కొనసాగుతూనే వుంటుంది. ఆ సమయంలో అగ్రనేత ప్రచారం కూడా బస్సుయాత్ర దారిలో కలిసి వస్తుంది. బస్సుయాత్ర సమయంలో సోనియా రాహూల్ ప్రియాంక, ఖర్గే వంటి అగ్రనేతలు హాజరయ్యేలా షెడ్యూల్ రూపొందించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు ఐక్యంగా వున్నారనే భావన ప్రజల్లో బలంగా నాటడానికి ఈ బస్సుయాత్ర ఉపయోగపడాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తున్నది. ప్రచారానికి బస్సుయాత్ర ఒక ఊపు తెస్తుందని అంతా భావిస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి భుజంపై బుజ్జగింపుల బాధ్యతపెట్టారు. జానారెడ్డి బుధవారం నుంచి తన బాధ్యతను నిర్వహిస్తున్నారు. ఎవరైతే అవకాశాలు కోల్పోయినారో వారిని వ్యక్తిగతంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావుఠాక్రే, దీపాదాస్ మున్షి, మీనాక్షి నటరాజన్‌లు కాంగ్రెస్ అధికారంలోకివస్తే భవిష్యత్‌లో జరగబోయే మంచి వివరిస్తున్నారు. నియోజక వర్గాల వారీగా అసంతృప్తులను గుర్తించి అధికారంలోకి రాగానే వారికి ప్రత్యామ్నాయ కీలకపదవులపై స్పష్టమైన హామీఇవ్వడం జరిగింది. గెలుపు గుర్రాలకు మాత్రమే టికెట్లు ఇస్తామని ఇటీవల ఢిల్లీకివెళ్ళిన బిసిలతో ఏఐసిసి ప్రధానకార్యదర్శి కెసి వేణుగోపాల్ అన్నారు. గెలుపుమాత్రమే గీటురాయి అని ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ప్రకారం కేవలం సిట్టింగ్ బిసిలకు మాత్రమే టికెట్లు ఇస్తామని చెప్పారు. మరో వైపు కమ్మసామాజిక వర్గంకు కనీసం 10 సీట్లుఇవ్వాలని రేణుకచౌదరి నాయకత్వంలో కమ్మ జెఎసి డిమాండ్‌చేస్తున్నది. ముస్లింలు పాతబస్తీకి మాత్రమే పరిమితం చేయకూడదని తెలంగాణలో ఆరుసీట్లు కావాలని అంటున్నారు. ఎస్సీలు రెండు అన్‌రిజర్వుడ్ సీట్లు కోరుతున్నారు. ఎస్టీలు ఆరు అన్‌రిజర్వుడు సీట్లు కోరుతున్నారు. బిజెపిని కర్ణాటకలో అధికారానికి దూరంచేసిన అవినీతి తెలంగాణలో బిఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టకపోవచ్చు. ఆర్ఎస్ఎస్‌కు చెందిన బిజెపికార్యకర్త సంతోష్ కె పాటిల్ అనే కాంట్రాక్టర్ 2022ఏప్రిల్ 12న ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. ఆయన ఆత్మహత్య చేసుకొనే కొన్నిరోజుల ముందు ప్రధానికి లేఖ రాశారు. ఆ లేఖలో కర్ణాటక పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఈశ్వరప్పతోపాటు ఆ ప్రభుత్వంలో జరిగే అవినీతి వివరించారు. కర్ణాటక అవినీతికి ప్రత్యక్షంగా ఉదాహరణలు ఉండటంతో అక్కడి సమాజం స్పందించింది. ఇక్కడ లిక్కర్ స్కాంలోకవిత పేరువున్నా అదిప్రత్యక్ష అనుభవపూర్వకం ప్రజలకు కాదు. అది వేరేరాష్ట్రానికి సంబంధించిన అంశం కావడంతో దానిప్రభావం అంతగా వుండదు. ఇకపోతే ఓటుకు నోటుకేసులో టివిలలో రేవంత్‌రెడ్డి ప్రజలకు ప్రత్యక్షంగా కనపడినారు. అవినీతి తెలంగాణలో కాంగ్రెస్‌కు ఉపయోగపడే ఆయుధం కాదు. ఇక ఆరు గ్యారెంటీలు కూడా తెలంగాణ ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలకు భిన్నంగాలేవు ప్రజలకు కొత్త కూడా కాదు. ●

కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలంగా వున్నా దీపం కింద నీడలా గ్రామం నుంచి హైదరాబాద్ వరకు వర్గాలుగా చీలిపోయింది. కాంగ్రెస్ నేతలు ఎవరికి వారు తమ అనుచరులకు టికెట్లు ఇప్పించుకోవడానికి తహతహలాడుతున్నారు. రేవంత్‌రెడ్డి పార్టీలో తన ప్రాబల్యం పెంచుకోవడానికి ఖమ్మం జిల్లాలో తుమ్మలనాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ప్రోత్సహిస్తున్నారు. ఇది సిఎల్‌పి నాయకుడు భట్టివిక్రమార్కకు మాజీకేంద్రమంత్రి రేణుకా చౌదరికి కంటగింపుగా మారింది. నల్లగొండఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సర్వేలన్నీ రేవంత్‌కు అనుకూలంగా వుంటాయని ధృవీకరించారు. కల్వకుర్తిలో ప్యారాచూట్ నేత ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్టు ఇస్తారనే ప్రచారం జరగడంతో ఆయన అనుచరులు ప్రత్యామ్నాయఆలోచన చేయాలని నాయకుడిపై ఒత్తిడిపెంచుతున్నారు. కాంగ్రెస్‌పార్టీలోకి ఇతర పార్టీల నాయకులు రావడంతో వారికే టికెట్లు ప్రకటించడంతో పార్టీ శ్రేణులు తీవ్రఅసంతృప్తికి లోనవుతున్నారు. భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంకు మల్రెడ్డి నిరంజన్‌రెడ్డికి టికెట్టు ఇప్పించేందుకు కొమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. కానీ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మల్‌రెడ్డి రంగారెడ్డికోసం తీవ్రంగా పట్టుబడుతున్నారు. మరోవైపు ఇబ్రహీంపట్నం నుంచి ఇద్దరు బిసినేతలు కూడా టికెట్టు ఆశిస్తున్నారు. మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి తనకు తానుగా బరిలోనిలిచేది నేనేనని ప్రకటించుకున్నారు. మునుగోడు టికెట్టుకూడా ఎవరికిఇచ్చినా అసంతృప్తి జ్వాలపెల్లుబికి వస్తుంది. గిరిజన సంఘాల జెఎసిఖానాపూర్ ఇల్లందుటికెట్టుకావాలని ధర్నాచేశారు. గోషామహల్ టికెట్టు స్థానికేతరులకు ఇవ్వకూడదని ఆ నియోజకవర్గకార్యకర్తలు ఇప్పటినుంచే నిరసనలు మొదలు పెట్టారు. నాగం జనార్ధన్‌రెడ్డి తన కొడుకుకు టికెట్టుకావాలని గాంధీభవన్‌లో అనుచరులతో నిరసనలు చేశారు. ఒకవైపు అధికారంకోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తుంటే మరోవైపు పొన్నాల లక్ష్మయ్య లాంటివారు పార్టీనుండి రాజీనామా చేశారు.

# కమిలిన 'కమలం'!

జమ్ము-కాశ్మీర్

**ఎ.వి.వి ప్రసాద్**

ఉత్తరంవైపు చివర నుంచి వినిపించిన ఓ సందేశం ఇప్పుడు కేంద్రంలోని అధికారపార్టీకి నిద్రపట్టకుండా చేస్తోంది. అది లడఖ్‌లో జరిగిన ఎన్నికలు. 'లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్-కార్గిల్'కు జరిగిన ఎన్నికలను దేశంలోని మిగిలిన రాష్ట్రాలు అంతగా పట్టించుకొనకపోవచ్చు గానీ, ఆ ఎన్నికలలో వచ్చిన ఫలితాలు మాత్రం అధికార, ప్రతిపక్షాలపై గట్టి ప్రభావాన్ని చూపుతాయనే అనిపిస్తుంది. ఈ ఎన్నికలకు రాజకీయంగా ప్రాధాన్యం రావడానికి కారణం జమ్ము-కాశ్మీర్‌కుగల ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసి ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడదీసిన తరువాత జరిగిన మొదటి ఎన్నికలు కావడమే. 2019లో కేంద్రం జమ్ము-కాశ్మీర్‌ను రెండుకేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చింది. ఆర్టికల్ 370ని రద్దు చేసి, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చినాలుగేళ్లయినా జమ్ము-కాశ్మీర్‌లో ఇంతవరకు ఎన్నికలు నిర్వహించలేదు. ఆ ప్రాంత ప్రజలకు ఈ అసంతృప్తి ఎక్కువగానే ఉంది. లడఖ్ కేంద్రపాలిత ప్రాంతం గనుక అక్కడి రాజకీయ పరిస్థితులు మిగిలిన రాష్ట్రాల కంటె భిన్నంగానే ఉంటాయి. లడఖ్ కౌన్సిల్‌కు తొలుత ఎన్నికలు జరిపిస్తే అక్కడిఫలితాల ప్రభావం తమకు అనుకూలంగా మిగిలిన చోట్ల కనిపించవచ్చని బిజెపి భావించి ఉండవచ్చు. మొత్తానికి ఎన్నికలు జరిపించింది. చాలాసార్లు వాయిదాపడుతూ వచ్చిన ఎన్నికలు గత వారమే పూర్తయ్యాయి కానీ ఫలితాలు మాత్రంబిజెపికి వ్యతిరేకంగా వచ్చాయి. కౌన్సిల్‌లోని మొత్తం 30 సీట్లలో నాలుగు నామినేటెడ్ కాగా, 26చోట్ల ఎన్నికలు జరిగాయి. అయితే వాటిలో 19 సీట్ల దాకా 'ఇండియా కూటమి' దక్కించుకోవడంతో బిజెపికి మింగుడుపడని పరిస్థితి ఏర్పడింది. ప్రజాభిప్రాయం మేరకే ఆర్టికల్ 370ని రద్దుచేశామని చెబుతున్న బిజెపికి లడఖ్ ఫలితాలు ఆశనిపాతంలా తగిలాయి. ఎన్నికల ముందు బిజెపి ఉధృతంగానే ప్రచారంచేసింది. పార్టీ అగ్రనేతలందరు దాదాపు నెలరోజులపాటు తమ దృష్టిఅంతా లడఖ్‌పైనే కేంద్రీకరించారు. కానీ చివరికి నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) దాని మిత్రపక్షమైన కాంగ్రెస్ మెజారిటీ స్థానాలు దక్కించుకొన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో జమ్ము-కాశ్మీర్‌కు ఇప్పట్లోఎన్నికలు నిర్వహించడానికి బిజెపి ముందుకువస్తుందా అన్నది సందేహమే. నాలుగేళ్ల క్రితం ఆర్టికల్ 370ని రద్దుచేసినప్పుడే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. బిజెపి తనకు అనుకూల ఫలితాలకోసమే ఆచర్య తీసుకొన్నదని అంతా వ్యాఖ్యానించారు. కానీలడఖ్ ఫలితాలను చూస్తే జమ్ము- కాశ్మీర్‌కు ఎటువంటి ఫలితాలు వస్తాయో తేలికగానే అర్థమవుతుంది. లడఖ్ నుంచి బిజెపికి ఒక ఎంపిఉన్నా, సానుకూల ఫలితాలు రాకపోవడమే ఆలోచించవలసిన అంశం. లడఖ్‌ను తామే కేంద్రపాలిత ప్రాంతం చేశామనీ, గత నాలుగేళ్లలోనే అక్కడ అభివృద్ధి జరిగిందనీ ఎన్నికలప్రచారంలో బిజెపినేతలు చెబుతూవచ్చారు. కానీ ఆర్టికల్ 370రద్దుతో స్థానికప్రజలు



ఒమర్ అబ్దుల్లా

వనరులు, ఉద్యోగాలపై తమకుగల హక్కును కోల్పోయారని నేషనల్ ఫ్రంట్ నేతలు ప్రచారం చేశారు. దానితో అభివృద్ధి జరిగిందనే ప్రచారం కంటె హక్కులు కోల్పోయారనే ప్రచారమే ప్రజలపై ఎక్కువప్రభావం చూపినట్లుగా కనిపించింది. నేషనల్ కాన్ఫరెన్స్ 11సీట్లతో అధిక స్థానాలు వచ్చిన ఏకపార్టీగా అవతరించగా ఎనిమిది సీట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. ఇండిపెండెంట్లకు నాలుగురాగా, బిజెపికి రెండు సీట్లుమాత్రమే లభించాయి. ఈ ఫలితాలు ఇచ్చిన సందేశం దేశమంతా వినిపించిందనీ, ప్రజాస్వామ్య విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్రాన్ని విభజించిన బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారనీ నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడైన ఒమర్‌అబ్దుల్లా చేసిన వ్యాఖ్య గమ నార్హం. ఇండియా కూటమిలోని నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు జమ్ము-కాశ్మీర్ ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలను పొందుతాయనే ఆశాభావం ఆయనవ్యక్తం చేశారు. ఇప్పుడు ఫలితాలు ఒక ఎత్తయితే, అధికారం పంచుకోవడం మరోఎత్తు. ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోవడంవల్ల కూటమిలోని రెండు పార్టీల మధ్య అధికారపంపకం జరగవలసిఉంది. కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ బలం పెరగడంతో లడఖ్‌లోకూడా అధికారశాతాన్ని కాంగ్రెస్ భారీగానే ఆశిస్తున్నట్లు కని పిస్తోంది. గత గురువారం (12, అక్టోబరు)ఈ రెండు పార్టీలమధ్య జరిగినచర్చల్లో అధికారపంపకంజరిగినట్లే కనిపించినా, కాంగ్రెస్‌నేతల్లో కొంత అసంతృప్తి కనిపించింది. ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ పోస్టులు ఎనిమిది, చైర్మ న్ సీటు ఒకటి ఉండడంతో వాటిపంపకంలోకాంగ్రెస్, ఎన్‌సి నేతలమధ్య తొలుత భిన్నాభిప్రాయాలు విని పించాయి. 11సీట్లు రావడం వల్ల కౌన్సిలర్ పోస్టులు ఐదు తమకు చెందాలని నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు భావించారు. కానీ కూటమిలోని రెండు భాగస్వామ్య పక్షాలు చెరిసగం సీట్లు పొందాలని కాంగ్రెస్ నేతలు వాదించారు. అలాగే చైర్మన్ పదవిని రెండు పార్టీలు రెండున్నరేళ్ల చొప్పున తీసుకోవాలనే ప్రతిపాదనవచ్చింది. దానికి రెండు పార్టీలు తేలికగానే ఆమోదించాయి గాని, కౌన్సిలర్ పోస్టుల విషయంలోనే ఏకాభిప్రాయాని కి రావలసి ఉంది. చైర్మన్ పదవి కేబినెట్ మంత్రిహోదాతో సమానం. కౌన్సిలర్ పదవి డిప్యూటీ మంత్రి హోదాతో సమానం. అందుకే రెండు పార్టీలు పోస్టుల విషయంలో పోటీపడుతున్నాయి. చైర్మన్ పదవితొలుత తమకే ఇవ్వాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఇది కూడా ఇంకా తేలవలసి ఉంది. ఎన్నికలు జరగడానికి ముందు కౌన్సిల్ చైర్మన్‌గా నేషనల్ కాన్ఫరెన్స్ ఉండడంతో, ఇప్పుడు తొలుత తమకే ఆ అవకాశంఇవ్వాలని కూడా కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నా రు. లడఖ్ కౌన్సిల్‌ను తమవశం చేసుకోవాలని భావించిన బిజెపికి గట్టిఎదురు దెబ్బతగిలింది గనుకజమ్ము- కాశ్మీర్ ఎన్నికలలోగా పార్టీని పటిష్టం చేసుకొనే చర్యలపై ఆ పార్టీ నేతలు దృష్టి కేంద్రీకరించవలసి ఉంది. ●

# ఆరని మంటలు..

పాలస్తీనా

**గన్ని మోహన్**

మధ్యప్రాచ్యంలో మంటలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. వారం రోజులు గడిచినా, పరిస్థితి దారికి వచ్చే సూచనలే కనిపించడం లేదు. పైపెచ్చు మరింతగా విస్తరించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. పాలస్తీనా గాజా ప్రాంతంలోని హమాస్ ఉగ్రవాదులు వారం రోజుల క్రితం (7, అక్టోబరు) హఠాత్తుగా పెద్దఎత్తున దాడులు జరపడంతో ఇజ్రాయెల్ మాత్రమేకాదు, ప్రపంచమంతా ఉలిక్కిపడింది. అది మామూలు దాడికాదు. కొన్నివేల రాకెట్లను ఒకేసారి ప్రయోగించి ఇజ్రాయెల్‌లో భయోత్పాతం సృష్టించిన హమాస్, తర్వాత నేలపై నుంచి కూడా భారీదాడులు జరపడంతో ఇజ్రాయెల్ కూడా ఎదురుదాడికి దిగింది. ఉభయపక్షాలు పూనకం వచ్చినట్లుగా చెలరేగిపోయాయి. ఇటు వీరు, అటు వారు ప్రయోగించిన రాకెట్లు, బాంబులతో సరిహద్దు ప్రాంతాలేగాక, జనావాసాలు కూడా భస్మీపటలయ్యాయి. గాజాలో గాని, ఇజ్రాయెల్‌లోని కొన్ని పట్టణాలలో గాని ఇప్పుడు ఎక్కడ చూసినా కనిపించేవి శవాలగుట్టలు, కూలిపోయిన భవనాలే. మధ్యప్రాచ్యంలో పాలస్తీనాయే చాలా చిన్న ప్రాంతం అనుకుంటే, దానిలో గాజాస్ట్రిప్ మరింత చిన్న ప్రదేశం. కేవలం 365చ.కిమీగల ఈ ప్రాంతం ఇప్పుడు ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్నదంటే- హమాస్ వల్లనే. ఇజ్రాయెల్- పాలస్తీనా మధ్యవైరం నిజానికి ఈనాటిది కాకపోయినా, హమాస్ ఉగ్రవాదుల బెడద మాత్రం కొన్ని సంవత్సరాల క్రితం తలెత్తినదే. దాదాపు నూరు సంవత్సరాలుగా ఇజ్రాయెల్ ఇటువంటి దాడులను ఎదుర్కొంటూనే ఉంది. తొలుత అరబ్-ఇజ్రేలీ ఘర్షణలు, తర్వాత ఇజ్రాయెల్-పాలస్తీనా సంఘర్షణలు, ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ తగాదా సంక్షోభాన్ని సృష్టిస్తూనే ఉన్నాయి. ఐక్యరాజ్య సమితి భద్రతామండలి, జనరల్ అసెంబ్లీ గతంలో పలు తీర్మానాలు చేసి పాలస్తీనా ఇజ్రాయెల్ సంక్షోభాన్ని నివారించడానికి చాలా ప్రయత్నాలే చేశాయి. కానీ ఇజ్రాయెల్, 'విస్తరణ కాంక్ష' వల్ల ఆ శాంతి యత్నాలకు గండిపడుతూనే ఉంది. నోబెల్ శాంతి విజేత అయిన యాసర్ అరాఫత్ గతంలో పాలస్తీనా ఇజ్రాయెల్ సయోధ్యకు చేసిన వివిధ యత్నాలు కూడా సఫలం కాకపోవడంతో రెండు ప్రాంతాలమధ్య రావణకాష్ఠం రగులుతూనే ఉంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు పాలస్తీనా సమస్య పరిష్కారానికి కొంత కృషి చేసినా, చిచ్చును మరింత రెచ్చగొట్టడానికే ఆయన ప్రాధాన్యమిచ్చారని కూడా పలువురు విమర్శిస్తుంటారు. రెండు విభిన్న కోణాలలో రెండు అంశాలూ నిజమేననిపిస్తాయి. ఈస్ట్ జెరూసలెం, వెస్ట్‌బ్యాంక్ తదితర ప్రాంతాలలో ఇజ్రాయెల్ ఆక్రమణలను అన్ని దేశాలు ఖండిస్తూనే ఉన్నా, అమెరికా వత్తాసుతో అవి కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్ ఆగ్రహానికి అదే ప్రధాన కారణం. పాలస్తీనా భూభాగాల నుంచి ఇజ్రాయెల్ సేనలు వెనక్కి వెళ్లాలనీ, ఇజ్రాయెల్ తాను ఆక్రమించిన ప్రాంతాలను తిరిగి పాలస్తీనాకు అప్పగించి స్వతంత్ర పాలస్తీనా ఆవిర్భావానికి తోడ్పడాలనీ భద్రతామండలి 1967లోనే ఏకగ్రీవగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అమెరికా, రష్యా ఆ తీర్మానాన్ని పూర్తిగా సమర్థించాయి కూడా. కానీ దాదాపు ఆరుదశాబ్దాలు కావస్తున్నా ఆ తీర్మానాన్ని ఇజ్రాయెల్ ఇప్పటిదాకా అమలు చేయనే లేదు. అమెరికా ఇజ్రాయెల్ చర్యలన్నింటికి మొదటగా మద్దతు కూడా అదే జరుగుతోంది. హమాస్ దాడి జరపగానే అమెరికా తన మద్దతు ఇజ్రాయెల్‌కు ప్రకటించి యుద్ధనౌకలను తరలించిందిగాని, పాలస్తీనా విముక్తి విషయంలో ఒక్కమాట కూడా మాట్లాడలేకపోతోంది. రెండుసార్లు జరిగిన ఓస్లో ఒప్పందాలు కూడా నీరుగారిపోయాయి. పాలస్తీనా ప్రాంతాలను మూడు భాగాలుగా విడగొట్టిన ఇజ్రాయెల్ వాటిని తిరిగి కలపడంతో శ్రద్ధచూపకపోవడం వల్లనే ఇప్పుడు ఇంతటి దారుణమైన పరిస్థితి ఏర్పడిందనిపిస్తుంది. ఓస్లో ఒప్పందం ప్రకారం, 2007లో జరిగిన ఎన్నికల్లో గాజాప్రాంతంలో హమాస్ గెలిచింది. అప్పటి నుంచి గాజా-ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు మరింతగా క్షీణించాయి. యుఎన్ తీర్మానాలు యధావిధిగా అమలు జరిగి ఉంటే గాజా ప్రాంతం హమాస్ ఏలుబడి కిందకు వచ్చేది కాదు, ఇవాళ ఇంతటి సంక్షోభం ఏర్పడి ఉండేదీ కాదు. ఈ సంక్షోభం ముదిరి ఇజ్రాయెల్ అనుకూల, వ్యతిరేక దేశాలన్నీ రంగంలోకి దిగితే ఇది మహాసమరంగా మారే ప్రమా దం కూడా ఉంది. పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న సిరియా, లెబనాన్‌పై కూడా ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తుండడంతో ఈ ఘర్షణకు ఇప్పట్లో తెరపడుతుందా! అనే సందేహం కలుగుతోంది. తమకు బందీలుగా దొరికిన ఇజ్రాయీలను హమాస్, పాలస్తీనీయులను ఇజ్రాయెల్ చంపివేస్తుండడంతో రెండువైపులా మారణకాండ ప్రపంచదేశాలను వణికిస్తోంది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్, తూర్పుజెరూసలెంలో ఇజ్రాయెల్ ఆక్రమణలను ఉపసంహరించుకోవాలన్నదే హమాస్ ప్రధాన డిమాండ్. హమాస్ దాడులను తిప్పికొట్టడానికి ఇజ్రాయెల్ జరుపుతున్న భీకరదాడుల వల్ల గాజా ప్రాంతంలోని వేలాది సాధారణ పౌరులు కూడా మరణిస్తున్నారు. చిన్నపిల్లలు, మహిళల హాహాకారాలతో గాజాలో వినిపిస్తున్న రోదనలు ప్రపంచమంతా ప్రతిధ్వనిస్తున్నాయి. అలాగే హమాస్ దాడుల వల్ల ఇజ్రాయెల్ కూడా తీవ్రంగా నష్టపోతోంది. ఈ దాడులు ఇలా కొనసాగడం రెండు ప్రాంతాలకూ మంచిది కాదు. సమితి భద్రతామండలి వెంటనే జోక్యం చేసుకొని గాజా హమాస్, ఇజ్రాయెల్ మధ్య సంధి కుదర్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. లేకుంటే ఇరుపక్షాలకు మద్దతు నిచ్చే దేశాలు పెరిగిపోయి యుద్ధం తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉంది. ప్రజల ప్రాణాలు రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వాల తొలికర్తవ్యం గనుక సమితి ఈ దిశలో తక్షణ చర్యలు తీసుకోవాలి. ●



బాంబు దాడులు

# కౌలుదారీ చట్టాల్లో సవరణలు అవసరం!

**బొల్లిముంత సాంబశివరావు**

భూమికి పేదరికానికి ఉన్న సంబంధంపైన, భూమి కేంద్రీకరణ, సమగ్ర భూసంస్కరణల ఎడల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అర్ధ భూస్వామ్య విధానం, భూకేంద్రీకరణ దేశంలో కొనసాగుతున్నదని, దాన్ని బద్దలు కొట్టి పేదలకు భూములు పంపిణీ చేయాలని వ్యక్తులు కోరుతున్నారు. భారతదేశంలో సుదీర్ఘకాలం ఫ్యూడలిజం కొనసాగింది. వలసపాలనలో కూడా అనేక ప్రాంతాల్లో రాజరిక వ్యవస్థ పాలన సాగింది. ఈ వ్యవస్థలో జమీందార్ల, జాగీర్దార్ల అధీనంలో వేలాది ఎకరాల భూములున్నాయి. అధికార మార్పిడి తర్వాత కూడా సంస్థానాలు కొంతకాలం కొనసాగాయి. భూస్వామ్యవ్యవస్థ రద్దుకు అధికారం చేపట్టిన భారత పాలకులు మౌలికమైన విధానాలు అమలు జరపలేదు. బ్రిటిష్ వలసపాలన కాలంలోనే ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా భూ పోరాటాలు అనేక ప్రాంతాల్లో ప్రారంభమైనాయి. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన తెలంగాణ పోరాటం సాయుధ ప్రతిఘటనా పోరాట స్థాయికి చేరింది. పది లక్షల ఎకరాలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఫ్యూడల్ వ్యవస్థ పునాదులనే కదిలించి వేసింది. రైతాంగ పోరాటాలు ముఖ్యంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూసంస్కరణల ఎజెండాను ముందుకు తెచ్చింది. దేశంలో భూ సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరాన్ని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 తెలియచేస్తున్నది. రాష్ట్ర శాసనసభలకు మాత్రమే భూసంస్కరణల చట్టాలు రూపొందించి అమలు జరిపే అధికారం ఉంటుందని కూడా చెప్పింది. రైతాంగ పోరాటాల ఫలితంగా 1961-62 నాటికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భూ సీలింగ్ చట్టాలు ఆమోదించాయి. సీలింగ్ పరిమితిలో రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య తేడాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాల్లో ఒకే విధంగా సీలింగ్ తీసుకురావడానికి 1972లో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో కొత్త సీలింగ్ విధానాన్ని రూపొందించారు. భూమి రకం, దాని ఉత్పాదక, ఇతర కారణాలపై ఆధారపడి ప్రాంతాన్ని బట్టి భూసీలింగ్ పరిమితులకు జాతీయ మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. మొదటిరకం భూమి 10-18 ఎకరాలు, రెండవ రకం భూమి 18-27 ఎకరాలు, కొండ, ఎడారి ప్రాంతాల్లో 27-54 ఎకరాలు సీలింగ్‌గా ప్రకటించారు. దేశంలో 1961-62 మధ్యలో మిగులు భూమి 23 లక్షలుగా ప్రకటించారు. జాతీయస్థాయిలో ఒకే సీలింగ్ విధానంరూపొందించిన తర్వాత 67 లక్షల ఎకరాలుగా మిగులు భూమిని ప్రకటించారు. దేశం మొత్తంమీద మిగులు భూమి రమారమి 5కోట్ల 20 లక్షల ఎకరాలు ఉంటుందని అంచనా వేసింది. పాలకులు ప్రకటించిన 67లక్షల ఎకరాల్లో 20 లక్షల 33 వేల ఎకరాలను స్వాధీనం చేసుకుని 10 లక్షల 90 వేల ఎకరాలను 50లక్షల కుటుంబాలకు పంపిణీ చేసినట్లు జాతీయ భూసంస్కరణల కౌన్సిల్ 2008లో జనవరిలో పేర్కొన్నది. దీన్ని గమనిస్తే పకటించిన మిగులు భూమిలో 11లక్షల ఎకరాలలోపు మాత్రమే పేదలకు పంపిణీ చేయబడింది. దేశంలో 15 కోట్ల 50 లక్షల సాగు భూములు ఉంటే 67 లక్షలు మాత్రమే మిగులు భూమి ప్రకటించడం, అందులోను 11 లక్షల ఎకరాలు మాత్రమే పంపిణీ జరిగిందంటే భూసంస్కరణలు ఎంత భూటకంగా మారాయో అర్థమవుతుంది. అందుకు కారణం శాసనసభల్లో భూస్వామ్య వర్గ ప్రతినిధులు ఎక్కువగా ఉండటం, ప్రభుత్వాలు కూడా భూస్వామ్యవర్గ ప్రయోజనాలు కాపాడేవి కావటమే. పంపిణీ అయినదాంట్లో కూడాసేద్యానికి నిరుపయోగమైన భూములే ఎక్కువగాఉన్నాయి. జమ్మూకాశ్మీర్‌లో పూర్తిగా భూసంస్కరణలు అమలు జరగగా, పశ్చిమబెంగాల్, కేరళలో కొంత మేర భూ పంపిణీ జరిగింది. భూ సంస్కరణల చట్టాలేవి భూస్వామ్య వ్యవస్థలో మౌలికమైన మార్పులు తీసుకురాలేకపోయాయి. ఫలితంగా భూ కేంద్రీకరణ కొనసాగుతూనే ఉన్నది. 2020 జాతీయ శాంపిల్స్ సర్వే ప్రకారం 84శాతం ఉన్న సన్నకారు రైతులు హెక్టారు కంటే తక్కువ భూమి కలిగి ఉన్నారు. వీరి చేతుల్లో ఉన్న మొత్తం భూమి 47.3 శాతం



ఉంది. 13.8 శాతం ఉన్న ధనిక రైతాంగం పంటభూమిలో 47 శాతంపైగా కలిగి ఉన్నారు. రాష్ట్రాల వారీగాను తేడాలు ఉన్నాయి. పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో 10 శాతంగా ఉన్న భూస్వాముల వద్ద 80 శాతం భూమి ఉంది. తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో 55 శాతం భూమి పది శాతం ఉన్న భూకామందుల వద్ద ఉంది. దేశంలో కేవలం 4.9 శాతం ఉన్న ధనిక రైతాంగం 32 శాతం భూమిని నియంత్రిస్తున్నారు. భారతదేశంలో ఒక పెద్ద భూకామందు ఒక సన్నకారు రైతు కంటే 45 రెట్లు భూమి కలిగి ఉన్నాడు. సెజ్లపేరుతో ప్రభుత్వం కొత్తగా భూ ఎస్టేట్ దారులను సృష్టించి రైతుల భూములను వీరికి కట్టబెడుతున్నది. ఫలితంగా భూపంపిణీ తిరోగమనంలో సాగుతున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టం అమలు 1973లో అమల్లోకి వచ్చింది. చట్ట ప్రకారం మొదట 18 లక్షల ఎకరాలు మిగులు భూమిగా ప్రకటించింది ప్రభుత్వం. దాన్ని సవరించి 7.9 లక్షల ఎకరాలకు కుదించారు. అందులో కూడా 6.47 లక్షల ఎకరాలను స్వాధీనం చేసుకుని, 5.82 లక్షల ఎకరాలను లక్షా 79వేల మందికి పంపిణీ చేసినట్లు పాలకులు ప్రకటించారు. సిలింగ్ కింద స్వాధీనం చేసుకున్న భూస్వాముల భూములు వేళ్ల మీద లెక్కించవచ్చు. చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుని తమ భూములను భూస్వాములను కాపాడుకున్నారు. కొన్ని పార్టీలు, కొందరు వ్యక్తులు చెబుతున్నట్లుగా భూ కేంద్రీకరణ తగ్గలేదని, అది కొనసాగుతూనే ఉందని, అర్థ భూస్వామ్య విధానం గ్రామీణ జీవితాన్ని శాసిస్తున్నదని ప్రభుత్వ సంస్థలే వెల్లడిస్తున్నాయి. దేశంలో పేదరికానికి భూమి లేకపోవడం కారణంగా ఉందని అనేక సూచికలు తెలియచేస్తున్నాయి. భారతదేశంలో గ్రామీణ ప్రాంతంలో పేదరికం 25.7 శాతం ఉండగా, పట్టణ ప్రాంతంలో 13.7 శాతం ఉన్నట్లు ప్రభుత్వ సర్వేలు వెల్లడిస్తున్నాయి. క్షేత్రస్థాయి పరిశీలన చేస్తే పేదరికం ఇంకా పెరుగుతుంది. పొలిటికల్ టైమ్స్ ఆఫ్ ఇండియా 2008 కథనం ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో గ్రామీణ పేదలు, భూమిలేని కుటుంబాలు కలిగిఉంది. గ్రామీణ ప్రాంతంలో పేదలకు భూమి లేకపోవడం వలన భూకామందుల వద్ద భూమిని కౌలుకు తీసుకుంటున్నారు. కౌలు చట్టాలు రాకముందు పాలు కౌలు, నికర కౌలు అమల్లో ఉంది. భూస్వాముల దయాదాక్షిణ్యాలపై కౌలు రైతుల మనుగడ ఉండేది. తీవ్రమైన దోపిడీకి గురయ్యారు. ఇలాంటి పరిస్థితుల మధ్య తమకు రక్షణ కల్పించాలని పెద్ద ఎత్తున కౌలు రైతులు ఆందోళన ప్రారంభించారు. ఫలితంగా అన్ని రాష్ట్రాల్లో కౌలుదారీ చట్టాలు ఏర్పడ్డాయి. 1950లో తెలంగాణ కౌలుచట్టం, 1956 ఆంధ్రా కౌలుదారీ చట్టం అందులో భాగమే. ఈ రెండు చట్టాలు కౌలు రైతులకు కొన్ని హక్కులు కల్పిస్తూనే, వాటిని హరించే వాటిని కూడా ఆ చట్టాల్లో చేర్చింది. ఆంధ్రప్రదేశ్‌లో చేసిన ఏ కౌలుదారీ చట్టం కౌలు రైతులకు భూమిపై కౌలు హక్కులు కల్పించలేకపోయింది. రైతు అనుమతి తప్పనిసరి చేయడంతో కౌలు రైతులకు పంట రుణాలు, నష్టపరిహారాలు, బీమా సౌకర్యం పథకాలు వర్తించడం లేదు. అనేక ప్రాంతాల్లో కౌలు డబ్బు రూపంలోకి మారడం, కౌలు రేటు ఎక్కువ ఉండటం, కౌలుదారులకు భారంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం అసలు కౌలు రైతులను గుర్తించడం లేదు. కేరళ, జమ్మూ కాశ్మీర్, మణిపూర్ రాష్ట్రాల్లో కౌలుపై పూర్తి నిషేధం ఉంది. దేశం మొత్తంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ మంది కౌలు రైతులు ఉండగా, ఆ తర్వాత స్థానం తెలంగాణది. కౌలు చట్టాల వలన దేశవ్యాప్తంగా ఒక కోటి 24 లక్షల మంది (గ్రామీణ కుటుంబాల్లో ఎనిమిది శాతం), కౌలు రైతులకు కోటి 56 లక్షల ఎకరాల భూమి (దేశ వ్యవసాయ భూమిలో నాలుగుశాతం)పై కౌలు హక్కులు కల్పించి నట్లు ప్రభుత్వాల లెక్కలు తెలియచేస్తున్నాయి. అదే సమయంలో దేశంలోని దాదాపు 35 శాతం వ్యవసాయ భూముల నుంచి కౌలు రైతులను తొలగించారు. వాస్తవాలను పరిశీలించినప్పుడు భూసంస్కరణల వల్ల పేదలకు భూములు లభించలేదని, భూ కేంద్రీకరణలో మౌలిక మార్పులు రాలేదని, కౌలుదారీ చట్టాల వలన కౌలు హక్కులు లభించకపోగా అత్యధిక మంది కౌలు దారులు భూమి నుండి తొలగించబడ్డారని వెల్లడవుతుంది. పేదలకు భూమి లభించాలన్నా, భూమిపై కౌలు హక్కులు ఏర్పడాలన్నా యావన్మంది గ్రామీణ పేదలు సమైక్యంగా ఉద్యమించాలి. ●

# శత్రువులు మూల్యం చెల్లించుకోవడం మొదలైంది: నెతన్యాహు



**జెరూసలెం, అక్టోబరు,14:** హమాస్ ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకుని భీరక దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ ఇప్పుడు భూతల దాడులకు (గ్రౌండ్ఆపరేషన్) సిద్ధమైంది. ఇజ్రాయెల్ బలగాలు శుక్రవారం గాజా భూభాగంలోకి అడుగు పెట్టాయి. దీనిపై అడుగు పెట్టాయి. దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు స్పందించారు. హమాస్ మూల్యం చెల్లించుకోవడం మొదలైందని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని మరోసారి హెచ్చరించారు. హమాస్‌తో యుద్ధవైళ.. నేతన్యాహు శుక్రవారం రాత్రి దేశప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మన శత్రువులు వారు చేసిన పనికి మూల్యం చెల్లించుకోవడం మొదలుపెట్టారు. ఏం జరుగుతుందో ఇప్పుడే నేనే చెప్పలేను కానీ ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఎన్నడూ లేనంత బలంగా ఈ యుద్ధాన్ని మేము ముగిస్తాం. శత్రువులు మాపై పాల్పడిన ఆరాచకాలను మేం ఎన్నటికీ మర్చిపోలేం. వారిని ఎప్పటికీ క్షమించలేం. హమాస్‌ను సమూలంగా నాశనం చేస్తాం్ణ అని నేతన్యాహు వ్యాఖ్యానించారు. గాజా భూభాగంలో తనిఖీలు మొదలు పెట్టినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించిన కొద్ది గంటలకే నేతన్యాహు ఈ ప్రసంగం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. శుక్రవారం గాజాలో అడుగు పెట్టిన ఇజ్రాయెల్ బలగాలు ..స్థానికంగా సోదాలు చేపట్టాయి. ఇజ్రాయెల్ భూభాగంలో చొరబడేందుకు బయలుదేరిన యాంటీ ట్యాంగ్ గైడెడ్ మిసైల్ స్క్వాడ్‌ను అడ్డుకున్నాయి. బందీలను ఉంచిన ప్రాంతాల ఆనవాళ్ల కోసం అన్వేషిస్తున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఇదిలా ఉండగా గాజాలో హమాస్ ఉగ్రవాదుల చెరలో ఇజ్రాయెల్, ఇతర దేశాలకు చెందిన 120 మందికి పైగా పౌరులు ఉన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ధ్రువీకరించింది. ఈ మేరకు తమ అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. మరోవైపు, గ్రౌండన ఆపరేషన్‌కు సన్నద్ధమవుతున్న ఇజ్రాయెల్ బలగాలు.. నిన్న ఉత్తర గాజాలోని పాలస్తీనీయులకు హెచ్చరికలు చేశాయి. 24 గంటల్లో ఆ ప్రాంతాని వీడి వెళ్లాలని ఆదేశించాయి. దీంతో ప్రాణభయంతో అనేక మంది వలసబాట పట్టారు. కార్లు, ట్రక్కుల్లో, గాడిదలు లాగే బండ్లలో.. దుప్పట్లు, ఇరత సామాన్లు సర్దుకొని చాలామంది బిక్కు బిక్కుమంటూ గాజా సిటీని వీడుతూ కనిపించారు. దీంతో ఇజ్రాయెల్ ఆదేశాలను ఐక్యరాజ్యసమితి (యుఎఎన్) తీవ్రంగా ఖండించింది. ఉత్తర గాజాలో ప్రజల సంఖ్య దాదాపు11 లక్షలు వారందరూ 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని ఖాళీచేయడం అసాధ్యమని, ఇజ్రాయెల్ అల్టిమేటం అత్యంత ప్రమాదకరమని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు.

## 'భారత వలంటీర్‌లతో ఇజ్రాయెల్‌కు మరో ఆర్మీ'

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** హమాస్‌తో జరుగుతున్న యుద్ధంలో భారత్ తమకు మద్దతు తెలుపుతున్నందుకు ఇజ్రాయెల్ రాయబారి నౌర్‌గిలోన్ కృతజ్ఞతలు తెలిపారు. ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి చేసిన తరుణంలో ప్రధాని మోడీ ఇజ్రాయెల్‌కు మద్దతు తెలిపారు. హమాస్‌ను ఉగ్రదాడిగా పేర్కొంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మద్దతును తామ ఎప్పటికీ మర్చిపోబోమన నౌర్‌గిలోన్ అన్నారు. తమకు మద్దతు తెలుపుతున్న వాలంటీర్లతో మరో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెను తయారు చేయవచ్చని నౌర్ గిలోన్ అన్నారు. యుద్ధంలో పోరాడుతున్న తమకు మద్దతుగా మంత్రులు ఉన్నతాధికారులు, వ్యాపారవేత్తల నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నటున పేర్కొన్నారు.ీ ఇజ్రాయెల్ ఎంబసీ సోషల్ మీడియాను చూడండి. మద్దతు తెలుపుతున్న భారతవాలంటీర్లతో మరో రక్షణ దళాన్ని తయారు చేయవచ్చు. ఇజ్రాయెల్ తరఫున పోరడటానికి మేమంతా ఉన్నామంటూ పోస్టులు పెడుతున్నారు అని నౌర్‌గిలోనీ తెలిపారు.

భారత్-ఇజ్రాయెల్ స్నేహసబంధాలు ఎంత ప్రత్యేకమో ఇంతకంటే ఎక్కువ చెప్పలేమని అన్నారు. ఇజ్రాయెల్-హమాష్ మధ్య శనివారం ప్రారంభమైన యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. ఇరుపక్షాల వైపు రాకెట్ దాడులు, బాంబుల మోతలతో మారణోమాన్ని సష్టిస్తున్నారు. ఇరుదేశాల్లో కలిపి దాదాపు 3200 మంది మరణించగా 1300 మంది ఇజ్రాయెల్ దేశీయులు మరియ పాలస్తీనాలో 1900 మంది ప్రాణాలు కోల్పోయారు. గాజాను ఖాళీచేయాలని ఇజ్రా యెల్ దళాలు ఆదేశాలు జారీ చేశారు. వరుసదాడులతో ఇరుపక్షాలు చెలరేగిపోతున్నాయి.



## 'ఆపరేషన్ అజయ్' రెండో విడతలో భారత్‌కు 235 మంది

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** ఇజ్రాయిల్ నుంచి భారతీయులను వెనక్కితీసుకొచ్చేందుకు ప్రారంభించిన ఆపరేషన్ అజయ్ లో భాగంగా రెండో విడతలో 235 మంది భారత్‌కు చేరుకున్నారు. ఇజ్రాయిల్ -హమాస్ మధ్య భీకర పోరుకొనసాగుతోంది. దీంతో ఇజ్రాయిల్‌లో చిక్కుకుపోయిన భారతీయుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం వారిన స్వదేశానికి తీసుకొచ్చేందుకు ఆపరేషన్ అజయ్ణ ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెండో విడతలో మరో 235 మంది భారతీయులతో కూడిన విమానం శనివారం ఉదయం ఢిల్లీకి చేరుకుంది. తెల్లవారు జాయుమన స్వదేశానికి చేరుకున్నభారతీయులకు కేనంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్ స్వాగతం పలికారు. హమాస్-ఇజ్రాయిల్ మద్యకొనసాగుతున్న యుద్ధం నుంచి తమను సురక్షితంగా భారత్‌కు తీసుకురావడంపై వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంనరదమోడీకి కవృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా 18 వేల మంది భారతీయులు ఇజ్రాయిల్‌లో నివసిస్తున్నారు.ీ ఆపరేషన్ అజయ్ లో భాగంగా 212 మంది స్వదేశానికి చేరారు. మిగిలిన వారిని విడతల వారీగా తీసుకొచ్చేందుకు భారత్ ప్రభుత్వం కృషి చేస్తోంది.

## ఛత్తీస్‌గఢ్‌లో అతి చిన్న పోలింగ్ బూత్
### మూడే ఇళ్లు, ఐదుగురే ఓటర్లు!

**రాయపూర్, అక్టోబరు 14:** ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపోటములకు ఒక్క ఓటు కూడా కీలకమే అవుతుంది. అయితే, అయిదు ఓట్ల కోసం ప్రత్యేకంగా ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేసిన వైనం. దేశంలోనే అతి చిన్నపోలింగ్ బూత్ ఇది. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న చత్తీస్‌గఢ్‌లో ఈ పోలింగ్ బూత్ ఉంది. భూపేష్ బఘెల్ సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో తిరిగి అధికారం కోసం కృషి చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేసి అధికారంలోకి రావాలని బిజెపి పట్టుదలగా ఉంది. నవంబర్ 7న ఇక్కడ పోలింగ్ జరగనుంది. చత్తీస్‌గఢ్‌లోని భరత్‌పూర్ సన్హాట్‌లో షెరదాండ్ గ్రామం ఉంది. 15 యేళ్ల క్రితం అంటే 2008లో ఇద్దరు ఓటర్ల కోసం ఒక గుడిసెలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో ఈ గ్రామం వెలుగుచూసింది. కొరియాజిల్లా సోన్హట్ బ్లాక్ చంద్ర గ్రామ్ పంచాయతీకి చెందిన డిపెండెంట్ విలేజ్ ఇది. దట్టమైన అడవుల్లోని ఈ షెరదాండ్‌లో కేవలం మూడు ఇళ్లు ఉన్నాయి. 60 ఏళ్ల మహిపాల్ రామ్ అనే వ్యక్తి తన గుడిసెలో ఒంటరిగా ఉంటున్నారు. రెండో ఇంటిలో రామ్‌ప్రసాద్ చెర్వా అనే వ్యక్తి తన భార్య సింగారో, నలుగురు పిల్లలతో ఉంటున్నారు. మూడో ఇంటిలో దస్రు రాము అనే వ్యక్తి తన భార్య సుమిత్ర, ఒక కుమార్తె, మరో కుమారుడితో ఉంటున్నారు. ఈ మూడిళ్లకు కలిపి ఐదుగురు ఓటర్లు ఉన్నారు. వీరిలో ముగ్గురు మగవాళ్లు, ఇద్దరు ఆడవాళ్లు ఉన్నారు. ఈ ఐదుగురు ఓటర్లలో దస్రు రాము అయిదేళ్ల క్రితం జష్‌పూర్ నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 148వ పోలింగ్ స్టేషన్ వీరికోసమే ఏర్పాటు చేశారు. 2008 నుంచి ఒక గుడిసెలో ఓటింగ్ జరిగేది. ప్రస్తుతం ఇక్కడ పక్కా భవనం నిర్మించారు. కాగా, ఇదే అసెంబ్లీకి చెందిన కాంటోలో 12 మంది ఓటర్లు, రేవలలో 23 ఓటర్లు ఉన్నారు.

# మా ఆదేశాలను బేఖాతరు చేయలేరు
## మహారాష్ట్ర స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం, జాప్యంపై సిజెఐ మండిపాటు

**న్యూఢిల్లీ, అక్టోబరు,14:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, ఆయన వర్గానికి చెందిన శివసేన ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేయాలని కోరుతూ వచ్చిన పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా అసెంబ్లీ స్పీకర్‌జాప్యం చేయడాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. నిర్ణీత కాల వ్యవధిని ప్రకటించిన చర్యల ప్రక్రియను ప్రారంభించాలన్న తమ ఆదేశాలను అనుసరించ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులను స్పీకర్ బేఖాతరు చేయలేరని సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. జులై నుంచి ఇప్పటికి వరకు ఎలాంటి చర్యలు లేవు. పురోగత ఎందుకులేదని ప్రశ్నించింది. శివసేనవలో తిరుగుబాటు బావుటా ఎగురవేసిన శిండే జాప్యం చేస్తున్నారంటూ ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన సునీల్ ప్రభు, ఎన్సీపీలోని శరద్‌పవార్ మద్దతుదారులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరుపుతున్న సీజేఐ ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది.సుప్రీం కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేయలేరని ఎవరైనా స్పీకర్‌కు సలహా ఇవ్వండిఅంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారాన్ని ఎప్పటిలోగే తేలుస్తారో కాలవ్యవధి చెప్పాలని సొలిసిటర్ తుషార్ మెహతానూ ఆదేశించింది.



వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ముందే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకుంటుంది జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. స్పీకర్ ఇచ్చేకాల వ్యవధి సంతృప్తిగా లేకుంటే .. ఉల్లంఘించడానికి వీల్లేని విధంగా మంగళవారం ఉత్తర్వులిస్తామని హెచ్చరించారు. న్యాయస్థానం హుందాతనాన్ని సంరక్షించుకోవల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. కోర్టు ఆదేశాలను పరిహసించేలా సభాపతి చర్యలు ఉండకూడదని హితవు పలికారు. స్పీకర్ కార్యాలయాన్ని గౌరవిస్తున్నాం కాబట్టే నిర్ణీత కాలవ్యవధిలోగా ఉండాలని గతంలో సూచించామని లేకుంటే 2 నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలిచ్చే వాళ్లమని ధర్మాసనం జస్టిస్ జేబీ పార్టీవాలా జస్టిస్‌మనోజ్ మిశ్ర సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ ఆయన వర్గానికి చెందిన శివసేవ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నిర్ణయం ఎప్పుడు తీసుకుంటారో కాలవ్యవధిని చెప్పాలంటూ మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌ను సుప్రీంకోర్టు 18న ఆదేశించింది. అంతకు ముందు జులైలో నోటీసు జారీచేసింది.

## 18 వరకు టెల్ అవీవ్‌కు ఎయిర్ ఇండియా విమాన సర్వీసులు బంద్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తల వేళ టెల్ అవీవ్‌కు మరి కొన్ని రోజులు విమాన సర్వీసులను ఎయిర్ ఇండియా నిలిపివేసింది. విమానాల రద్దును అక్టోబరు 18 వరకు పొడిగించింది. ఇజ్రాయిల్-హమాస్‌ల మధ్య యుద్ధ నేపథ్యంలో అయితే ఉద్రిక్తల దృష్ట్యా అక్టోబరు 7న ఈ సర్వీసులను తాత్కాలికంగా నిలిపిన ఏయిర్ ఇండియా సర్వీసును మరికొన్ని రోజులు పొడిగించారు. ప్రయాణికులు, సిబ్బంది భద్రతల దృష్ట్యా (ఢిల్లీ -అవీవ్)ల మధ్య రాకపోలను ఈ నెల 18 వరకు పొడిగించినట్లు ఎయిరిఇండియా అధికారి శనివారం వెల్లడించారు. అయితే, అవసరాన్ని బట్టి ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయులను తీసుకొచ్చేందుకు ఛార్టెర్డ్ విమానాలను నడుపుతుందని ఆ అధికారి తెలిపారు. ఢిల్లీ-అవీవ్ మధ్య సోమ, మంగళ, గురు, శని, ఆదివారాల్లో ఎయిరిండియా విమానాలు నడుపుతోంది.

# ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌కు కోర్టు మందలిపు
## కోర్టులో రాజకీయ ప్రసంగం చేశారని ఆరోపణ



**హైదరాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడీ అరెస్టు చేసిన ఆప్ ఎంపి సంజయ్ సింగ్ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో వున్నట్లుండి రాజకీయ ప్ర సంగం చేయడం, ప్రధాని మోదితో పాటు పారిశ్రామికవేత్త గౌతం అదానిల పేర్లను పదే పదే ప్రస్తావించడంతో న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ఎ ంపిని తీవ్రంగా మందలించారు. లిక్కర్ స్కాం కేసు విచారణలో భాగంగా మనీలాండరింగ్ కేసులో శనివారం నాడు సంజయ్ సింగ్‌ను ఈడీ అధికారులు కోర్టులో హాజరు పరచిన సమయంలో ఆయన వున్నట్లుండి ఈడీ దర్యాప్తు సంస్థలా కాకుండా ప్రైవేటు ఎంటర్ ప్రైజెస్ కంపెనీలా వ్యవహరిస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి తొత్తులా వుంటో ందని ధ్వజమెత్తారు. తాను ప్రధాని మోది, పారిశ్రామికవేత్త గౌతం అదానిల గురించి ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు ఇదే ఈడీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేద ని, కాని తనపై ఎవరో ఫిర్యాదు చేశారనే సాకుతో నెలల తరపడి నిర్భంధంలో వుంచడం సరైంది కాదని సంజయ్ సింగ్ అన్నారు. కస్టడీ విచారణలో ఈడీ అధికారులు తనను సంబంధం లేని ప్రశ్నలతో వేధిస్తున్నారని, మీ తల్లి నుంచి ఎందుకు డబ్బులు తీసుకున్నారని, మీ భార్య ఖాతాకు పది వేల రూపాయలుల ఎందుకు పంపారు... ? అనే అర్థంపర్థంలేని ప్రశ్నలు వేసి విసిగించారని సంజయ్ సింగ్ తెలిపారు. ఒక ఎంపితో ఎలా మాట్లాడాలో ఈడీ అధికారులకు తెలియడం లేదని ఆయన వెల్లడించా రు. గౌతం అదాని గోల్‌మాల్ వ్యవహారాలపై తాను అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినా ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన తెలిపారు. అయితే సంజ య్ సింగ్ రాజకీయ ప్రసంగం చేయడాన్ని రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్ తీవ్రంగా పరిగణించారు. మీరు ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదు, ఇ లా రాజకీయ ప్రసంగాలు చేస్తే మరోసారి మిమల్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాల్సి వుంటుంది అని న్యాయమూర్తి హెచ్చరించారు. అనంతరం సంజయ్ సింగ్ రిమాండును మరో రెండు వారాలు పొడిగించాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా అందుకు అనుగుణంగా రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్ ఈ నెల 27 వ తేదీ వరకు రిమాండును పొడిగించారు.

## రష్యాకు కొరియా ఆయుధాల పంపిణీ



**న్యూయార్క్, అక్టోబర్ 14:** రష్యా, ఉత్తర కొరియా మధ్య ఆయుధాల ఒప్పందం గురించి ఆమెరికా ఇప్పటికే పలు నివేదికలను విడుదల చేసిన విషయం తెలి సిందే. అయితే తాజాగా ఉత్తర కొరియా రష్యాకు ఆయుధా రవాణాను సరఫరా చేసినట్లు వైట్ హౌస్ శనివారం ఆరోపించింది. ఇందుకు సంబంధించిన శాటిలైట్ చిత్రాలను కూడా విడుదల చేసింది. అమెరికా జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్‌కిర్బీ మాట్లాడుతూ ఉత్తర కొరియా ఇటీవల వారాల్లో రష్యాకు 1,000 కంటే ఎక్కువ సైనిక పరికరాలు, ఆయుధాల కంటైనర్‌లను పంపిణీ చేసినట్లు అమెరి కాకు సమాచారం ఉందని చెప్పారు. రష్యా, ఉత్తరకొరియా మధ్యసైనిక సంబం ధాలు ఆందోళన కలిగించే అంశమని అమెరికా ఉన్నతాధికారులు అన్నారు.

## శరన్నవరాత్రుల వేళ మోడీ రాసిన గర్భా పాట

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** దుర్గా మాతను భక్తితో కొలిచే దసరా నవరాత్రుల సందడి మొదలైంది. దేశంలో పండగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా గుజరాతీలు ఈ శరన్నవరాత్రులను అట్టహాసంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సంప్రదాయ నృత్యమైన గర్బా' చేస్తారు. ఈ క్రమంలోనే ఉత్సవాలకు ముందు గర్బా పాట ఆధారిత ఓ మ్యూజిక్ వీడియో విడుదలైంది. ఈ పాటను ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా రాయడం విశేషం. ఎక్స్ వేది కగా ప్రధాని మోడీ ఈ విషయాన్ని వెల్లడించారు.ీ గర్బో' పేరిట రూపొందించిన ఈ పాటకు బాలీవుడ్ సంగీత దర్శకుడు తనిష్క్ బాగ్చీ స్వరాలు సమకూర్చగా, గాయని ధ్వని భానుశాలీ ఆలపించారు. ఈ పాట విడుదలైం దంటూ ట్విటర్‌లో ధ్వని ఓ పోస్ట్ పెట్టారు. దీనికి ప్రధాని మోడీ స్పందిస్తూ ఈ పాట రూపకల్పనలో భాగమైన వారికి కృతజ్ఞతలు తెలిపారు.యేళ్ల క్రితం ఈపాటను రాసినట్లు గుర్తుచేసు కుంటూ ఇది అనేక జ్ఞాపకాలను తిరిగి తీసుకొ చ్చిందన్నారు. చాలా సంవత్సరాలుగా తాను ఏమీ రాయలేదని,అయితే కొన్ని రోజులుగా ఒక కొత్త గర్బా పాట రాసినట్లు చెప్పారు. ఈ నవరాత్రుల సందర్భంగా విడుదల చేస్తానని తెలిపారు.





## తమిళనాడు, శ్రీలంక మధ్య ఫెర్రీ సర్వీస్ షురూ

**చెన్నై, అక్టోబర్ 14:** పొరుగు దేశాల ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించే దిశగా మరో ముందడుగు పడింది. తమిళనాడు తూర్పు ప్రాంతంలోని నాగపట్నం నుంచి శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని కంకేసాంతురై మధ్య సముద్ర మార్గం ద్వారా ఇంటర్నేషనల్, హైస్పీడ్ ప్యాసింజర్ ఫెర్రీ సర్వీస్ చెరియపాని శనివారం ప్రారంభమైంది. సుమారు నాలుగుదశాబ్దాల తర్వాత ఈ సముద్ర మార్గ ప్రయాణాన్ని పునరుద్ధరించడం విశేషం. నాగపట్నం పోర్ట్ వద్ద ఈ ఫెర్రీ సర్వీసును కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్, తమిళనాడు ప్రజాపనులు, హైవేస్, మైనర్ పోర్ట్స్ మంత్రి ఇవి వేలు జెండా ఊపి ప్రారంభించారు. నాగపట్నం పోర్ట్ నుంచి ఉదయం 50 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో ఈ హైస్పీడ్ క్రాఫ్ట్ జర్నీ ప్రారంభించింది. తొలి జర్నీకి ప్రత్యేక ఫేర్‌ను నాగపట్నం షిప్పింగ్ హార్బర్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. ప్రత్యేక ఫేర్ 18 శాతం జిఎస్టీతో కలుపుకుని రూ.7,670గా నిర్ణయించారు. ఇండియా, శ్రీలంక మధ్యఫెర్రీ సర్వీసు ప్రారంభం కావడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇరుదేశాల దౌత్య, ఆర్థిక సంబంధాలలో నూతన అధ్యాయ మని, ఇరుదేశాల మధ్య పటిష్టబంధానికి ఇదొక మైలురాయి అని అభివర్ణించారు. అనుసంధానం అనేది రెండు సిటీలను, రెండు దేశాలను, ప్రజ లను, వారి మనసులను మరింత సన్నిహితం చేస్తుందన్నారు. ఇండియా, శ్రీలంక మధ్య సాంస్కృతిక, వాణిజ్య, నాగరికతా సంబంధమైన పటిష్ట సంబంధాలు ఉన్నాయన్నారు. సంగమ్ ఏజె లిటరేచర్‌లోనూ ఇరుదేశాల మధ్య పడవలు, నౌకలు నడిచేవని ఉన్నట్లు గుర్తుచేశారు.

# ఇజ్రాయెల్, గాజా యుద్ధంపై ఇస్లామిక్ దేశాల అత్యవసర సమావేశం

**జెరూసలెం, అక్టోబరు 14:** ఇజ్రాయెల్, గాజా యుద్ధం అం తకంతకూ భీకరంగా మారడంతో పరిస్థితిపై చర్చించేందుకు అత్యవసర అసాధారణ సమావేశానికి ఇస్లామిక్ దేశాల అత్యున్నత గ్రూప్ ది ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ పిలుపునిచ్చింది. గాజాపై ఇజ్రాయెల్ సైనికచర్యలను తీవ్రతరం చేయగా, గాజాలో ఎలాంటి రక్షణకు నోచుకోని పౌరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉండటాన్ని ఈ సమావేశంలో చర్చించాలని ఓఐసి భావిస్తోంది. ఇస్లామిక్ సమ్మిట్ ప్రస్తుత సెషన్‌కు అధ్యక్షత వహిస్తున్న సౌదీ అరేబియాలోని జెద్దాలో వచ్చే వారంలో ఈ సమావేశం జరిగే అవకాశం ఉంది. సౌదీ అరేబియా కింగ్‌డమ్ ఆహ్వానం మేరకు, సంస్థ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తోంది. మంత్రుల స్థాయిలో ఈ సమావేశం ఉంటుంది. గాజాపై సైనిక చర్యల తీవ్రత, ఫలితంగా ప్రాంత భద్రత, సుస్థిరతపై సమావేశంలో చర్చిస్తాం అని ఒసిఐ సొంత వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఐక్యరాజ్యసమితి తర్వాత అతి పెద్ద సంస్థగా ఒఐసి ఉంది. నాలుగు ఖండాల్లోని 57 దేశాలకు ఇందులో సభ్యత్వం ఉంది. ఇజ్రాయెల్‌తో చర్చలను సౌదీ అరేబియా సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్న మరుసటి రోజే ఒఐసి ఈ అత్యవసర సమావేశానికి పిలుపునివ్వడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అక్టోబరు 7న పెద్ద ఎత్తున ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి పాల్పడడంతో 1,300 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇందుకు ప్రతిగా ఇజ్రాయోల్ జరిపిన దాడుల్లో గాజా స్ట్రిప్‌లోని సుమాఉ 2,215 మంది మరణించారు. గాజాలో పాలస్తీనా ప్రజలకు నిలువనీడ లేకుండా చేయడం, తమను తాము కాపాడుకోలేని స్థితిలో ఉన్న సాధారణ పౌరులపై దాడి జరపడంపై ఇజ్రాయెల్‌ను సౌదీ ఆరేబియా తీవ్రస్థాయిలో తప్పుపట్టింది.



సాధారణ పౌరుల ప్రాణాలు ప్రమాదంలో పడటం, గాజా

## దేశంలో కరోనా తాజా కేసులు-51

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్14:** భారత్ లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 51 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,561కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,67, 165మంది కోలుకోగా 359మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,32,037కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,772కి చేరగా,80,23, 122 మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07, 358కి చేరింది.అందులో 68,35,290మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.

## కాంగ్రెస్ తొలి జాబితా ఎప్పుడో చెప్పిన చత్తీస్‌గఢ్ సిఎం

**రాయ్‌పూర్, అక్టోబరు 14:** సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ చత్తీస్‌గఢ్ కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదలకు సిద్ధమైంది. ఈ నెల 15వ తేదీన తొలి జాబితాను విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ శనివారం తెలిపారు. అభ్యర్థుల తొలి జాబితాను ఆదివారం విడుదల చేస్తామని, రెండో జాబితా తరువాత విడుదలవుతుందని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.



సూచనలు, సర్వేలను పరిగణన లోకి తీసుకుని లిస్ట్ ఖరారు చేస్తున్నామని చెప్పారు. గెలుపే ప్రాతి పదికగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు. చత్తీస్‌గఢ్ మాజీ మంత్రి, బిజెపి సీనియర్ నేత రమణ్‌సింగ్ పోటీచేస్తున్న రాజ్‌నాథ్ గావ్‌లో కాంగ్రెస్ పార్టీ వ్యూహంపై అడిగిన ప్రశ్నకు సిఎం సమాధా నమిస్తూ, పార్టీ జాబితా బయటకు రాగానే అభ్యర్థి పేరు, పార్టీ వ్యూహం ఏమిటో తెలుస్తుందన్నారు.చత్తీస్‌గఢ్‌లో పోటీచేస్తున్నది బిజెపికాదని, రమణ్‌సింగ్, ఆయన బృందం మాత్రమేనన్నారు. టిక్కెట్లపంపిణీలో ఆయన పాత్ర చాలా స్పష్టంగా తెలుస్తోందని చెప్పారు. రాష్ట్రాన్ని 15ఏళ్ల పాటు లూటీ చేసిందెవరో చత్తీస్‌గఢ్ ప్రజలకు బాగాతెలుసునని భూపేష్ బఘెల్ విమర్శించారు. జెసిసి, బహుజన్ సమాజ్ పార్టీ మధ్యక పొత్తు ముగిసిందని, గోండ్వానా గణతంత్రపార్టీతో బిఎస్‌పి పొత్తు పెట్టుకుందని చెప్పారు. అయితే బిఎస్పీ బిజెపి పక్షమేనని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీని బిజెపికి టీమ్ బీగా అభివర్ణించారు. కాంగ్రెస్ డ్యామేజ్ చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తోందని ఆరోపించారు.చత్తీస్‌గఢ్‌లో మొదటివిడత జరిగే 20 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 2018లో 19 స్థానాలు గెలుచుకుంది. రాజ్‌నందావ్‌లో మాత్రం రమణ్‌సింగ్ గెలిచారు. 2003 నుంచి 2018 వరకు రమణ్ సింగ్ ముఖ్యమంత్రిగా చేశారు.



## పాస్‌పోర్టు స్కామ్‌లో 24 మందిపై కేసు, 50 చోట్ల సిబిఐ తనిఖీలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** పశ్చిమబెంగాల్, గ్యాంగ్‌టక్‌లో ఉన్న సుమారు 50 ప్రదేశాల్లో సిబిఐ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. పాస్‌పోర్టు కేసులో ఆ తనిఖీలు జరుగుతున్నాయి. నకిలీ పత్రాలు చూపించి పాస్‌పోర్టులు జారి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో మొత్తం 24 మందిపై కేసు బుక్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో ఉన్న ఓ అధికారితో7 పాటు మరో మధ్యవర్తిని అరెస్టు చేశారు. ఎఫ్‌ఐఆర్‌లో మాత్రం 24 మంది పేర్లను చేర్చారు. ఈ జాబితాలో 16 మంది అధికారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. లంచాలు తీసుకుని అనర్హులకు పాస్‌పోర్టులు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కోల్‌కతా, సిలిగురి, గ్యాంగ్‌టక్‌తో పాటు మరికొన్ని నగరాల్లో సిబిఐ సోదాలు జరుగుతున్నాయి.



## ఓటర్లకు ఫ్రీ పోహా, జిలేబీ ఉచితం, దీని వెనుక ఓ మంచి ప్రయత్నం!

**ఇండోర్, అక్టోబరు 14:** ఐదు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎన్నికల ఫీవర్ నడుస్తోంది. సాధారణంగా ఆయా రాష్ట్రాల్లో ఓటర్లను ఆకట్టుకోవడానికి రాజకీయ పార్టీలు తాయిలాలు ప్రకటించడం ఆనవాయితీ. కానీ మధ్యప్రదేశ్‌లో ఇండోర్‌లోని ఓ దుకాణదారుల అసోసియేషన్ మాత్రం ఫ్రీఫ్రీ అంటూ ముందుకొచ్చింది. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముందుగా ఓటేసే అభ్యర్థులకు ఉచితంగా పోహా, జిలేబీ అందిస్తామని ప్రకటించింది.ఈ ఉచితంవెనుక కారణం ఉంది. మధ్యప్రదేశ్‌లోని 230 స్థానాలకు నవంబర్ 17న ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్, బిజెపి మధ్య గట్టిపోటీ ఉంది. ఈ నేపథ్యంలో ఇండోర్‌లోని ఫుడ్ హబ్ అయిన 56దుకాణ్ యజమానులు వినూత్న ఆఫర్‌ను ప్రకటించారు. ఎవరైతే తొలుత ఓటువేసి వేలికి ఇంకును చూపిస్తారో వారికి ఉచితంగా పోహా, జిలేబి అందిస్తామని తెలిపారు. ఉదయం 9గంటల వరకు ఈ ఆఫర్ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకే ఈ ఆఫర్‌ను ప్రకటించామని 56 దుకాణ్ ట్రేడర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుంజన్‌శర్మ వెల్లడించారు. పరిశుభ్రత విషయంలో దేశంలో ముందువరుసలో ఉన్న ఇండోర్‌ను ఓటింగ్ శాతంలోనూ అగ్రస్థానంలో నిలపాలన్నదే తమ ఈప్రయత్నమని తెలిపారు.ఓటింగ్ రోజు నిర్దేశిత సమయం దాటిన తర్వాత ఓటు వేసి వచ్చిన వారికి 10 శాతం డిస్కౌంట్ లభిస్తుందని చెప్పారు. ఇండోర్ అర్బన్ పరిధిలో ఐదు అసెంబ్లీ స్థానాలు ఉండగా 2018లో 14.72 లక్షల ఓటర్లలో 67 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సారి 15.55 లక్షల మంది అర్హులైన ఓటర్లు ఉన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## వృద్ధులకు సేవ చేయడం పుణ్యకార్యంతో సమానం : కలెక్టర్ వెంకటేష్

### -ప్రేమాలయాన్ని సందర్శించిన కలెక్టర్ దంపతులు

ప్రభాతవార్త–ఏలూరు : వృద్ధులకు సేవ చేయడం పుణ్యకార్యమని ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. శనివారం మధ్యాహ్నం కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఆయన సతీమణి డాక్టర్ మానస ఏలూరులోని ప్రేమాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ అనాథ వృద్ధులకు తోడూ, నీడై, ప్రేమ అప్యాయతానురాగాలను చవిచూపిస్తూ ఆశ్రయం కల్పిస్తున్న ప్రేమాలయం సేవలు ఎనలేనివని కలెక్టర్ వెంకటేష్ ప్రశంసించారు. ప్రేమాలయంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రేమాలయం ప్రాంగణంలో ప్రశాంత వాతావరణం నెలకొని ఉండటం ఆరోగ్యదాయకం అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రేమాలయం ప్రాంగణమంతా కలెక్టర్ దంపతులు పరిశీలించి చూశారు. సకల సౌకర్యాలతోపాటు, వైద్య ఆరోగ్య సదుపాయాలు కూడా కల్పిస్తూ, వృద్ధుల ను కంటికి రెప్పలా కాపాడుతున్న ప్రేమాలయం కమిటీ ప్రతినిధులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ప్రేమాలయంలోని వృద్ధులు అందరికీ పెన్షన్లు అందుతున్నాయా ?అని కలెక్టర్ ఆరా తీశారు. అందని వారికి పెన్షన్లు మంజూరు చేయించే చర్యలు తీసుకోవాలని తమ వెంట వచ్చిన ఏలూరు తహసిల్దార్ సోమశేఖర్ ను కలెక్టర్ ఆదేశించారు. మహాలయ అమావాస్య సందర్భంగా తమ తల్లిదండ్రుల పేరిట ప్రేమాలయంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. వృద్ధులకు కలెక్టర్ దంపతులు ఎంతో అప్యాతతో తమ స్వహస్తాలతో వడ్డన చేసి ఎంతో ఆనందం పొందారు. కలెక్టర్ వెంట ఏలూరు తహసిల్దార్ సోమశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత ప్రేమాలయం కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ దంపంతులను సాదరంగా ఆహ్వానించారు. ప్రేమాలయం కమిటీ గౌరవ



అధ్యక్షులు టివి. సుబ్బారావు, కార్యదర్శి మురళీ కృష్ణ, కమిటీ సభ్యులు చెన్న వెంకట్రామయ్య, ఆలపాటి నాగేశ్వరరావు, గొర్ల రామారావు, కిరణ్, శేషగిరిరావు, చిత్రాలయ రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రాలేదని మనస్థాపంతో భర్త ఆత్మహత్యాయత్నం

### - పోలీస్ స్టేషన్ ముందే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న యువకుడు

చాట్రాయి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : భార్య కాపురానికి రావటం లేదని మనస్తాపం చెందిన యువకుడు పెట్రోల్ పోసుకునే ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనశనివారం జరిగింది.వివరాల ప్రకారం చాట్రాయి మండలం ఆరుగొలనుపేట గ్రామానికి చెందిన తిరువీధి శ్రీనివాసరావు (34)కు సుమారు15 సంవత్సరాల క్రితం చాట్రాయి కి చెందిన సరితతో వివాహమైంది. అయితే శ్రీనివాసరావు గత కొంతకాలంగా మద్యం సేవిస్తూ చిత్రహింసలు పెడుతున్నాడని భార్య సరిత పది రోజుల క్రితం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి చాట్రాయి లోని తన పుట్టింటికి వచ్చేసింది . దీనిపై చాట్రాయి ఎస్ఐ స్వామి శ్రీనివాసరావును పిలిచి మందలించటంతో పాటు ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చారు. కానీ శ్రీనివాసరావు చాట్రాయి పుట్టింటిలో ఉన్న భార్య సరిత వద్ద ఉన్న ఇద్దరు మగ పిల్లలను శ్రీనివాసరావు తీసుకుని వెళ్ళిపోయాడు. దీనిపై తన పిల్లలు తనకు కావాలని తిరిగి శుక్రవారం రాత్రి చాట్రాయి పోలీస్ స్టేషన్లో ఎస్సై కి వివరించింది. పిల్లలను తల్లికి అప్ప చెప్పాలని ఎస్సై స్వామి శ్రీనివాసరావును గట్టిగా మందలించడంతో పిల్లలను రాత్రికి రాత్రి సరితకు అప్పగించాడు. శనివారం ఉదయం సదరు శ్రీనివాసరావు చాట్రాయి పెట్రోల్ బంక్ లో పెట్రోల్ తీసుకుని ఎదురుగా ఉన్న పోలీస్ స్టేషన్ వద్ద పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకున్నాడు. ఇది చూసిన పోలీసులు వెంటనే వచ్చి ఆర్పేందుకు ప్రయత్నం చేయడంతో పాటు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స చేయగా మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రికి



తరలించారు. ప్రస్తుతం శ్రీనివాసరావు ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నాడు. దీనిపై చాట్రాయి ఎస్సై స్వామి మాట్లాడుతూ శ్రీనివాసరావుకు మెరుగైన వైద్యం కోసం విజయవాడలో చేర్పించినట్లు ఆయన తెలియజేశారు. ప్రస్తుతం అతనికి మెరుగైన వైద్యం అందుతుందని వివరించారు.

## అమరావతి పత్రిక ఎడిటర్ మంగారావు కు పలువురు పరామర్శ

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని కోడిగూడెంకు చెందిన అమరావతి పత్రిక ఎడిటర్ గురజాల మంగారావును శనివారం కోడిగూడెం లోని స్వగృహం వద్ద ఆయన పలువురు పరామర్శించారు.ఇటీవల ఆయన మాతృమూర్తి గురజాల పాటమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం గోపాలపురం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ శ్రీనివాసు,ద్వారకాతిరుమల మండల అధ్యక్షుడు తాండ్ర సందీప్, బిజెపి నాయకులు సురేష్, కర్రీ సూర్యచంద్రం, సింహాచలం పరామర్శించారు. అలాగే మండల టీడీపీ నాయకులు ప్రసాద్, అచ్యుతరామయ్య, మండల మాజీ ఉపాధ్యక్షుడు మొగతడగల ప్రభాకరరావు తదితరులు పరామర్శించినవారిలో ఉన్నారు.




## బొమ్మనంపాడు లో బాబుతో నేను.

ముదినేపల్లి.అక్టోబర్ 14( ప్రభాతవార్త) ముదినేపల్లి. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం బొమ్మనంపాడు గ్రామంలో కొత్త హరిజనవాడ లో బాబుతో నేనే అనే కార్యక్రమం ముదినేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పాంప్లెట్లు అందించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్ది అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలిపినటువంటి ఘనత నారా చంద్రబాబునాయుడు కె సాధ్యమని రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలుగుదేశం నాయకులు ప్రజలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు నరసింహారావు కైకలూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు బొంగు రవికుమార్ ఎర్ర రాంబాబు కోట జగన్ కేనం ప్రసాద్ పరస ఏడుకొండలు జాస్తి



రాజా పంతగాని సురేష్ నవీన్ దండే రాజేష్ దండే విజయ్ నేతల రత్నం గరికముక్కలు శ్యాంబాబు దండే బుచ్చిబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిల భారత అయ్యప్ప ప్రచార సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లికార్జున స్వామి



చాట్రాయి, అక్టోబర్ 14,ప్రభాతవార్త : అఖిల భారత అయ్యప్ప ప్రచార సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా చాట్రాయి మండలం పోలవరం గ్రామానికి చెందిన కుంటముక్కల మల్లికార్జునరావు స్వామిని నియమిస్తూ సమితి ఫౌండర్ రాజు దేశ్ పాండే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష గురించి వాడవాడలా ప్రచారం చేసి దీక్షాపరుల సంఖ్యను పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.గత 30 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామిని ఆరాధ్య దైవంగా పూజిస్తూ పడిపూజలు చేస్తూ ఈ ప్రాంతంలో అయ్యప్ప దీక్ష గురించి చాటి చెబుతూ ఉన్నానని చెప్పారు. అయ్యప్ప స్వామి దీక్ష వల్ల క్రమశిక్షణతో పాటు మంచి దయాగుణం, మంచి లక్షణాలు అలవాటు అయ్యే అవకాశాలు ఉంటాయని అంతేకాకుండా ఆరోగ్య సూత్రాలు కూడా దీనిలో ఇమిడి ఉన్నాయని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా తనను ఎన్నిక చేసినందుకు అఖిల భారత అధ్యక్షులు రాజు దేశ్ పాండే స్వామి , ప్రధాన కార్యదర్శి వాసు స్వామి కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్టు అదేవిధంగా తిరువూరుకు చెందిన సంకా రాజాను వర్కింగ్ కార్యదర్శిగా నియమించినందుకు కూడా అభినందనలు తెలియజేసుకున్నట్టు ఆయన వివరించారు.


## ఏలూరు నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి.నెం.84273/2023/ఎ1 — తేది.14.10.2023.

### బహిరంగవేలము నోటీసు

ఏలూరు నగరపాలక సంస్థ లో విలీనము కాబడిన చోదిమెళ్ళ గ్రామ పంచాయతి నందు గల గవల్ల కోనేరు (చెరువు) ను మూడు (3) సంవత్సరముల కాలమునకు బహిరంగ వేలము ద్వారా లీజుకు ఇచ్చుటకు గాను ది. 27.10.2023 తేదిన ఉదయం 11.00 గం.లకు ఏలూరు నగరపాలక కార్యాలయ ఆవరణ యందు బహిరంగ వేలము నిర్వహించుటకు నోటీసు జారీచేయడమైనది.

| వ. నెం | వివరము | చెరువు పేరు | మొత్తము చెరువు | డిపాజిట్ మొత్తము | సాల్వెన్సీ |
|---|---|---|---|---|---|
| 1 | చోదిమెళ్ళ గ్రామ పంచాయితీ | గవ్వల కోనేరు (చెరువు) | 1 | 50,000/- | రూ.9,00,000/- |

ఇతర వివరములకు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకోనగలరు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్, 9849907144.

కమీషనర్
నగరపాలక సంస్థ, ఏలూరు.


# ఎండుతున్న పంటలు

## మండుతున్న రైతన్న గుండె

- చుక్క నీరు లేని చెరువులు - కరుణించని వరుణ దేవుడు
- వేంపాడు మేజర్ కు నీరు విడుదల చేయాలని కోరుతున్న అన్నదాతలు

చాట్రాయి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో తీవ్ర వర్షాల పరిస్థితులు ఏర్పడడంతో పంటను రక్షించుకునేందుకు అన్నదాతలు అష్ట కష్టాలు పడుతున్నారు. ఈ ఏడాది వర్షాలు సరిపడినంతగా పడకపోవడంతో రైతుల కష్టాలు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. చేతికి వస్తున్న పంట ఎండిపోతుండటంతో అన్నదాతలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. చాట్రాయి మండలం నరసింహారావు పాలెం గ్రామంలో వరి పంట పూర్తిగా ఎండిపోగా పశుగ్రాసంగా మారిపోయింది. మండలంలో చాట్రాయి లో తప్ప ఏ గ్రామంలో చెరువులోనూ ఒక నీరు లేకపోవడంతో వరుణదేవుడు కరుణ కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. మండలంలో సుమారు 12 వేల





ఎకరాలలో వరి పంట సాగు చూస్తుండగా సగానికి పైగా వరి పంటకు నష్టం వాటిల్లి అవకాశం ఉందని రైతులు ఆందోళనలనలో ఉన్నారు. వర్షాలు పడకపోతే పంట చేతికి రావటం కష్టమని బోరున విలపిస్తున్నారు. నాగార్జునసాగర్ వేంపాడు మేజర్ కాలువకు నీరు విడుదల చేయాలని అప్పుడే పంటలు కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని పలువురు రైతులు కోరుతున్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే మేక ప్రతాప్ అప్పారావు స్పందించి నీరు విడుదలకు ప్రయత్నం చేయాలని రైతులు కోరుతున్నారు. వర్షాకాలంలో కనీస వర్షపాతం నమోదు కాకపోవటంతో బోర్ల నుండి వచ్చే నీరు కూడా రోజురోజుకీ తగ్గిపోతుందని భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు స్పందించి కాలువకు నీరు విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నవరత్నాలతో పేదల జీవితాల్లో గుణాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టాం : ఆళ్ల నాని

ప్రభాతవార్త–ఏలూరు : నవరత్నాలతో పేదల జీవితాల్లో గుణాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టామని మాజీ ఉపముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం స్థానిక 5వ డివిజన్ లో పర్యటించారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల అవసరాలను, సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించే లక్ష్యంతో అభివృద్ధి– సంక్షేమానికి సమప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళుతున్నామని అన్నారు. అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో ప్రజల జీవితాల్లో మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తోందని అన్నారు. రూ. 129. 20 కోట్ల అమృత్ నిధులతో విలీన గ్రామాలకు సురక్షిత తాగునీటి సరఫరాకు కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గరికపూడి ఇమ్మానుయేల్ జైకర్, మేయర్ షేక్ నూర్జహాన్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, మార్కెట్ యార్డు చైర్మన్ నెరుసు చిరంజీవులు, డిప్యూటీ మేయర్ లు ఎన్ సుదీర్ బాబు, గుడిదేసి



శ్రీనివాస రావు, వైసీపీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, నగర కమిషనర్ వెంకటకృష్ణ, అర్బన్ తహసిల్దార్ సోమశేఖర రావు, పలువురు కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని టిడిపి నేతలు ప్రత్యేక పూజలు

కైకలూరు అక్టోబర్ 14 (ప్రభాతవార్త) మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని, జైలు నుండి పూర్తి ఆయురారోగ్యాలతో ప్రజా క్షేత్రంలోకి రావాలని కైకలూరు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ మీసాల వెంకన్న స్వామి దేవాలయం నందు కైకలూరు టిడిపి మహిళా నేతలు జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు లక్ష్మిరాణి, గంగుల శ్రీదేవి, తెంటు వెంకటరమణ, శీలం కృష్ణవేణిలు కలిసి గోవింద నామాలు, హనుమాన్ చాలీసా, లలితా సహస్రనామం పారాయణం వంటి కార్యక్రమాలు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా రాజమహేంద్రవరం జైల్లో జుడిషియల్ కస్టడిలో ఉన్న చంద్రబాబు ఆరోగ్యం కుదుట పడి సురక్షితంగా తిరిగి బయటకు రావాలని అలాగే 2024లో ముఖ్యమంత్రి కావాలని కోరుతూ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పి జె ఎస్ మాల్యాద్రి ఆధ్వర్యంలో శనివారం మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయం లో 108కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు - అక్రమ రిమాండ్ నేపథ్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెన్మేత్స త్రినాథ్ రాజు ఆధ్వర్యంలో కైకలూరు పట్టణంలో 126 వ బూత్ లో " బాబు తో నేను " కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో నియోజవర్గ నాయకులు బి.కె.యమ్ నాని, కైకలూరు పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జానీ,రాష్ట్ర యాదవ సాధికారిక కార్యదర్శి తలారి రాజేష్, బి, పూల రామచంద్రరావు(రాజీ),



కె.కె.బాబు,వీరాబత్తిన సుధ, పడమట వాసు, వేములపల్లి కారుణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపోరాటంలో ప్రజలు పాల్గొనాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ తాము చేస్తున్న ఈ ధర్మపోరాటంలో ప్రజలు పాల్గొనాలని చింతలపూడి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ కోరారు. శనివారం జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఆలపాటి గంగాభవానీ కళ్యాణ మండపంలో పట్టణాధ్యక్షుడు రావూరి కృష్ణ అధ్యక్షతన అత్యవసరసమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా చింతలపూడి అబ్జర్వర్ కోళ్ళ నాగేశ్వరరావు, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, చింతలపూడి మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సాధికారిక సారథి ఎంచుకుని వారి ద్వారా బాబుతో మేము కరపత్రాలు పంపిణీ చేసే విధంగా వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, ఆకుమర్తి రామారావు, పాతూరి అంబేడ్కర్, చిట్రోజు తాతాజీ, అల్లూరి రామకృష్ణ, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, కొండ్రెడ్డి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వరాల వెంకన్న ను దర్శించుకున్న భక్తులు



అత్తిలి – అక్టోబర్ 14(ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో గల వరాల వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికీ సుప్రభాత సేవ , అభిషేకం ,తోమాల సేవాకార్యక్రమాన్ని నిర్వహించారు . గోవింద నామాలు పఠించారు . ఈ సందర్భంగా స్వామివారిని విశేషం గా అలంకరించారు. . ఇతరప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్న సమారాదన జరిపారు. అత్తిలి బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్, సూర్య ఆధ్వర్యంలో స్వామి వారికీ సుప్రభాత సేవ , తోమాల సేవ,విష్ణు సహస్ర నామ పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు .

## బీవీఆర్.చౌదరి బర్త్ డే వేడుకల్లో ఎం.పీలు...మంత్రులు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఉభయగోదావరి జిల్లాల వైసీపీ రీజనల్ కోఆర్డినేరట్లు, ఎం.పీలు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పిల్లి సుభాష్‌ల సమక్షంలో వైసీపీ సీనియర్ నాయకుడు బీవీఆర్.చౌదరి జన్మదినోత్సవ వేడుకలు రాజమహేంద్రవరంలో ఘనంగా నిర్వహించారు. పలువురు ఎం.పీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, బీవీఆర్ చౌదరికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఎం.పీ మార్గాని భరత్‌రామ్, మంత్రులు పినిపే విశ్వరూప్, వేణుగోపాల్, ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, పొన్నాడ సతీష్, కొండేటి చిట్టిబాబు, రాపాక వరప్రసాద్, తలారి వెంకట్రావు, హరిప్రసాద్ తదితరులు ఉన్నారు. బీవీఆర్ చౌదరి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, పార్టీకి విశేషమైన సేవలందించాలని కోరారు.

## జంగారెడ్డిగూడెంలో నూతనంగా పాలవెల్లువ కేంద్రాలు


జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని శ్రీరామచంద్ర అగ్రి, మిల్క్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ సంస్థ తరపున తమసొంత డెయిరీ ద్వారా స్వచ్ఛమైన, ఎటువంటి కల్తీ లేని పాలను తమసొంత షాపుల ద్వారా పట్టణ ప్రజలకు గత కొన్ని సంవత్సరాలుగా అందిస్తున్నామని సంస్థ చైర్మన్ బీవీ.కృష్ణారావు శనివారం విలేఖర్లకు తెలిపారు. ఈ నెల 16వ తేది సాయంత్రం పట్టణంలోని నాలుగు ప్రాంతాల్లో కొత్తగా షాపులను ఏర్పాటు చేసి, వినియోగదారులకు అందజేయనున్నామని తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూలు దగ్గర, శేషాద్రి నగర్‌కు వెళ్ళే నాలుగు రోడ్ల కూడలి వద్ద, డాక్టర్ చిదంబరం ఆసుపత్రి రోడ్డు కేర్ ఆసుపత్రి పక్కన కర్పూరం నారాయణరావు ఇంటి వద్ద, కాలేజీ రోడ్డు రావూరి జంక్షన్ దగ్గర, గంగానమ్మ గుడి సెంటర్ సూర్య ఎలక్ట్రానిక్స్ దగ్గర, వీటిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సెంటర్లలోనిషాపుల్లో ప్రతీ రోజు ఉదయం 5.30 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5.30 నుంచి 9 గంటల వరకు స్వచ్ఛమైన ఎటువంటి కల్తీ లేని గేదె పాలు, ఆవు పాలు లభిస్తాయని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని చైర్మన్ బీవీ.కృష్ణారావు కోరారు.

## కొత్తపల్లి దెబ్బ గూడెం స్మశాన వాటిక వద్ద సర్పంచ్ కృష్ణకుమారి ఆధ్వర్యంలో హ్యాండ్ బోర్ రిపేర్



లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 14: మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల దిబ్బగూడెం స్మశాన వాటిక వద్దనున్న హ్యాండ్ పంప్ గత కొన్ని రోజులుగా పనిచేయక గ్రామస్తులు మంచినీటికి ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ శ్రీమతి గుర్రాల కృష్ణకుమారి గారికి గ్రామస్తులు తెలియజేయగా. సర్పంచ్ గుర్రాల కృష్ణకుమారి వెంటనే స్పందించి మెకానిక్ ని పిలిపించి హ్యాండ్ పంప్ ను బాగుచేయించి సమస్యను పరిష్కరించారు... సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి హ్యాండ్ పంప్ రిపేర్ చేపించినందుకు కొత్తపల్లి గ్రామస్తులు సర్పంచ్ గారికి ధన్యవాదములు తెలియపరిచారు

## జగన్ తీరును ఖండించిన వీర మహిళలు




నిడమర్రు, అక్టోబరు 14, ప్రభాతవార్త : జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం జగన్‌రెడ్డి తీరును జనసేన ఉంగుటూరు నియోజకవర్గ వీర మహిళలు తీవ్రంగా ఖండించారు. శనివారం ఉంగుటూరు జనసేన పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ వ్యక్తిగత జీవితంపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి చెప్పుకోవడానికి ఏమీ లేక దిగజారుడు వ్యాఖ్యలు సరికాదని తెలిపారు. ప్రజల్లో ఈ ప్రభుత్వానికి వ్యతిరేకత చూసి వారిలో భయం పుట్టిందని, జనసేన పార్టీకి ప్రజల్లో వచ్చే ఆదరణ ఓర్వలేక ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ పెళ్ళిళ్ల వల్లే రాష్ట్ర అభివృద్ధి ఆగిపోలేదని, ముఖ్యమంత్రి అసమర్థత వల్ల అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రే ఈ విధంగా మాట్లాడితే ప్రజలకు ఏ సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఉంగుటూరు మండల అధ్యక్షుడు పంది రాంబాబు, భీమడోలు మండల జనసేన అధ్యక్షుడు ప్రత్తి మదన్, వీర మమిళలు చిత్తూరి పార్వతి, అంబటి మాధవి, నిమ్మల మౌనిక, భీమన దుర్గా పల్లవి, వెజ్జు శేషారత్నం, కోటిపల్లి వెంకట పద్మ, తోట ధనలక్ష్మి, తోట శ్రీను, సూరత్తుల అయ్యప్ప, తాడిశెట్టి శివప్రసాద్, మద్దాల ఉమా, ఈతకోట సత్యకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి



పెనుమంట్ర, అక్టోబర్–14, ప్రభాతవార్త: జగనన్నకు చెబుదాం అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువు యంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి "జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ సాధారణంగా ప్రతి సోమవారం జిల్లా ప్రధాన కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం స్పందన కార్యక్రమం నిర్వహించు కోవడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గల ప్రతి మండలాన్ని కవరు చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్దేశిత తేదీలలో నిర్వహించడం జరుగుచున్న దన్నారు. దీనిలో భాగంగా పెనుమంట్ర మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం (స్పందన) నిర్వహించామని ఆమె తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. అధికారులందరూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధతో ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి సరైన పరిష్కారం ఇవ్వాలన్నారు. నిర్దేశించిన సమయంలోగా సమాధానం ఇవ్వాలని ఆమె ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పెనుమంట్ర మండలం నుండి 74 పిర్యాదులు వచ్చాయి, వాటిలో కొన్ని పిర్యాదులు ఇలా ఉన్నాయి. నెగ్గిపూడి గ్రామ పంచాయతీ వనంపల్లి నివాసి కొప్పిశెట్టి వెంకటేశ్వర రావు. మాకు రహదారి సరిగ్గా లేదు. చాలా ఇంబ్బందులు పడుచున్నాము. పరిష్కారం చూపండి అంటూ విన్నవించాడు. బ్రాహ్మణ చెరువు గ్రామ నివాసి ప్రసాదం రామకృష్ణ డ్రైనేజీ మీద బల్లలు గాని కాంక్రీటు ప్లేట్లు గాని వేయించండి. వృద్ధులకు చిన్న పిల్లలకు చాలా ఇబ్బందిగా ఉందని తెలిపాడు. కొయ్యేటి పాడు గ్రామ నివాసి. ముప్పిడి ప్రసన్న కుమారి పది మంది ఇళ్ల స్థలాలు మంజూరు అయ్యాయి. స్వంత ఖర్చుతో బేస్మెంటు, స్లాబ్లు వేసుకున్నాము. మాకు లోన్ మంజూరు చేసి ఇల్లు నిర్మాణం పూర్తి అగుటకు సహకారం అందించగలరని కొరారు. పోలమూరు గ్రామ నివాసి ఇంజే ఇశ్రాయేలు, ఇంజే నాగేశ్వరరావు. సెప్టెంబరు 10 వ తేదీన తమ ఇల్లు కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారని, అప్పటికే కొంత నష్టం జరిగింది ప్రభుత్వం నుండి ఈ రోజు వరకు సాయం అందలేదు మాకు సాయం కావాలి అని కోరాడు. పెనుమంట్ర గ్రామనివాసి. చింతా వెంకట పద్మ, కేతా మంగ. 20 వ వార్డులో నివాసం ఉంటున్నామని. మంచినీటి పైపులైను చెడిపోయిందని త్రాగునీటి సరిగ్గా రావడం లేదని పురుగులు వస్తున్నాయని, అంటురోగాలు చర్మ వ్యాధులు వస్తున్నాయి విచారణ చేసి పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్టీవో, జిల్లా రెవిన్యూ అధికారి కె కృష్ణ వేణి, డిఎల్డివో కెసిహెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావు, వివిధ శాఖలు జిల్లా, మండల అధికారులు, తహశీల్దారు డి అశోక్ వర్మ, ఎంపీడీవో పి పద్మజ, వయో వృద్ధుల సంక్షేమం అప్పిలేటు ట్రిబ్యునల్ మెంబరు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో ప్రైవేట్ విద్యాసంస్థలు నిర్వహించరాదు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ), ప్రజాసంఘాలు కలిసి శనివారం జంగారెడ్డిగూడెం పట్టణంలోని ప్రైవేట్ విద్యాసంస్థలను మూసివేయించారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ ఈ నెల 14 నుంచి 24వ తేది వరకు దసరా సెలవులు ప్రకటించిన సందర్భంగా అన్ని ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు సెలవులు ప్రకటించడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఏ విద్యా సంస్థలైనా స్కూలు పడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా, జంగారెడ్డిగూడెం పట్టణంలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు స్కూల్స్ నడుపుతున్నారనే సమాచారంతో రెండు సంఘాలు కలిసి పట్టణంలోని విద్యాసంస్థలకు పర్యటించి, కొన్ని తెరిచి ఉన్న విద్యాసంస్థలను మూయించివేశారు. దీనిపై జంగారెడ్డిగూడెం మండలం ఎస్ఎఫ్ఐ సెక్రటరి బి.యశ్వంత్ మాట్లాడుతూ సెలవులు ప్రకటించిన టైమ్‌లో కూడా స్కూలు ప్రైవేట్ క్లాసులంటూ విద్యార్థులపై అధిక ఒత్తిడి తెచ్చి విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న స్కూలు యాజమాన్యాలపై తగిన చర్యలు వెంటనే విద్యాశాఖాధికారులు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యాశాఖపై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ డీవైఎఫ్ఐ కార్యదర్శి ఎస్‌కే.మాబు సుభాని, నాయకులు గాడి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ టౌన్ నాయకులు జి.మణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు

.అత్తిలి – అక్టోబర్ 14( ప్రభాత వార్త ) : దసరా సెలవులు సందర్భంగా అత్తిలి శాఖ గ్రంధాలయంలో ఆదివారం నుండి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రంధాలయాధికారి డి .కృష్ణారావు తెలిపారు .కథలు వినటం , పుస్తకాలు చదవటం , పుస్తక సమీక్ష , కథలు చెప్పటం , స్పోకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్ , పెయింటింగ్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు .విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

## ఇరగవరం మండల బీజేపీ అధ్యక్షునిగా కాట్నం

అత్తిలి – అక్టోబర్ 14( ప్రభాత వార్త ):ఇరగవరం మండల బీజేపీ అధ్యక్షునిగా కాట్నం పరిపూర్ణం నియమితులయ్యారు .ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ నియామక పత్రాన్ని అందచేశారు. మండలంలో పార్టీని పటిష్టం చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు .పరిపూర్ణం ను పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి , ఇతర నాయకులు అభినందించారు. .

## నేడే మండలం లో టీడీపీ బైక్ ర్యాలీ

అత్తిలి –అక్టోబర్ 14( ప్రభాత వార్త ):చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండలంలో భారీ బైక్ ర్యాలీ ఆదివారం ఉదయం 8 గం. కే ఎస్ గట్టు గ్రామం నుండి ప్రారంభిస్తారు. మండలం లోని 18 గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహిస్తారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చంద్రబాబు కి మద్దతు తెలపాలని కోరారు.

## వరాల వెంకన్న ను దర్శించుకున్న భక్తులు

అత్తిలి – అక్టోబర్ 14(ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో గల వరాల వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికీ సుప్రభాత సేవ , అభిషేకం ,తోమాల సేవాకార్యక్రమాన్ని నిర్వహించారు . గోవింద నామాలు పఠించారు . ఈ సందర్భంగా స్వామివారిని విశేషం గా అలంకరించారు. . ఇతరప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్న సమారాదన జరిపారు. అత్తిలి బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్, సూర్య ఆధ్వర్యంలో స్వామి వారికీ సుప్రభాత సేవ , తోమాల సేవ,విష్ణు సహస్ర నామ పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు .

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద అన్నదానం



.అత్తిలి –అక్టోబర్ 13( ప్రభాత వార్త ):తణుకు పట్టణ స్వర్ణకార సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మ, విశ్వకర్మ భగవాన్, కామాక్షి ఆలయము నందు అన్నదానం చేశారు. రీసుకన్నయ్య , శీల మంతుల వెంకట్ అప్పల రాజు , సింహాద్రి రాజేష్ , రీసు శ్రీనివాసు సహాయంతో భోజనం ప్యాకెట్ల అందచేశారు. స్వర్ణకార సంఘ అధ్యక్షుడు పొడుగు రామాచారి, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మోజు రామకృష్ణ ,వైస్ చైర్మన్ ధవలేశ్వరం సుబ్బారావు , ధర్మకర్తలు ,స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తువ్వాచిలక రాయడు పాలెం గ్రామంలో బాబుతో నేను.



లింగపాలెం ప్రభావార్త అక్టోబర్14.... మండలం తోచిలక రాయుడు పాలెంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ...తెలుగుదేశం తోచిలక గ్రామ పార్టీ ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చింతలపూడి నియోజకవర్గ యువనాయకులు సొంగా రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్ళి చంద్రబాబు అక్రమ అరెస్టు ను గురించి వివరించి కరపత్రాలు అందించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస పాలన అరికట్టాలని వివరించారు.అలాగే తోచిలక దళిత వాడలో భారీ సభ ఏర్పాటు చేసి వై.సి.పి పాలనలో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించారు. అనంతరం సొంగ రోషన్ కుమార్ మరి కొంతమంది రాత్రి అక్కడే బసచేసారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ యువనాయకులు సొంగ రోషన్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకురాలు లీలా ప్రశాంతి, చింతలపూడి నియోజకవర్గ మ్యాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి, లింగపాలెం మండల పార్టీ అధ్యక్షుడు గరిమళ్ళ చలపతి రావు, మాజీ ఎం.పి.పి మోరంపూడి మల్లిఖార్జున రావు, టి.డి.పి సీనియర్ నాయకులు గారపాపి బుజ్జియ్య గారు, టి.డి.పి నాయకులు చల్లగుళ్ళ సత్యనారాయణ చౌదరి,టి.డి.పి నాయకులు చప్పిడి సాంబయ్య, చింతలపూడి నియోజకవర్గ ఎస్.సి సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను లింగపాలెం మండల తెలుగు రైతు అధ్యక్షులు బొల్లిన పుల్లారావు, చెరువుగట్టు రామ్మోహన్రావు, మరిడి.రాంబాబు, తాతిన రాధాకృష్ణ, తక్కెళ్ళపాటి పూర్ణ,తదితర టి.డి.పి శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## 10 కిలో మీటర్ల మహాపాదయాత్ర

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ జన్మదినోత్సవం సందర్భంగా ఈ నెల 22వ తేది ఆదివారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో 10 కిలో మీటర్ల మహాపాదయాత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని జంగారెడ్డిగూడెం మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి) శనివారం తెలిపారు. ఉదయం 8 గంటలకు కామవరపుకోటలోని వీరభద్రస్వామి గుడి వద్ద నుంచి బయల్దేరిన మహాపాదయాత్ర 9 గంటలకు ఎంపీడీవో కార్యాలయం వద్దకు, 10 గంటలకు తాడిచర్ల, 11 గంటలకు దొరసానిపాడు, 12 గంటలకు ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపీ కోటగిరి శ్రీధర్ కోరిక మేరకు పాదయాత్రలో పాల్గొనే వారు, జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపే వారు గాని ఎవరూ పూలదండలు, బొకేలు తీసుకురావద్దని, ఎవరైనా ఏమైనా తీసుకురావలంటే నోట్ బుక్స్ తీసుకురావాలని ఆయన సూచించారని, వారి కోరిక మేరకు అందరం నడుచుకుందామని మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి తెలిపారు.

## బాబు తో నేను కరపత్రాలు పంచుతున్న మాజీ ఎమ్మెల్యే



అత్తిలి – అక్టోబర్ 14( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పార్టీ నాయకులతో కలిసి తణుకు పట్టణం పాతురులో "బాబుతో నేను" కరపత్రాలను పంచుతూ స్కిల్ డెవలప్మెంట్ లోని నిజనిజాలను వివరిస్తూ బాబు కి మద్దతు తెలియచేయాలని కోరారు. రాజకీయ కక్షతో ఎటువంటి ఆధారాలు లేకుండా కేసుల్లో బలం లేకుండా ఎటువంటి అవినీతి జరగకుండా ఆయనను అరెస్ట్ చేసి జైల్లో పెట్టి 35 రోజులుగా హింస పెడుతున్న ప్రభుత్వం పట్ల ప్రజలందరూ తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. జైల్లో చంద్రబాబు నాయుడు కి కనీస సౌకర్యాలు లేకుండా హెల్త్ బులిటన్ సరిగా గా విడుదల చేయకుండా చంద్రబాబు ఆరోగ్యం ఏ విధంగా ఉందనేది ప్రజలకు తెలియజేయడం లేదని అన్నారు.న్యాయం తప్పనిసరిగా చంద్రబాబు నాయుడు పక్షాన నిలుస్తుందని ధర్మం పక్షాన్న రాష్ట్ర ప్రజలందరూ నిలుస్తున్నారని అన్నారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున చంద్రబాబు నాయుడు అక్రమ కేసులను నిరసిస్తూ మద్దతు తెలియజేస్తూ 9261292612 నెంబర్ కి డయల్ చేస్తూ వారందరూ కూడా ముందుకు వచ్చి మద్దతు తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, నియోజకవర్గ బి సి సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్,రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ, కారుటూరి కాశి, తణుకు రేవతి, కుప్పాల ఇందిరాదేవి, అంగరరాజు మధులత, సప్పా వీర రాఘవులు,తణుకు పల్లపురావు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు నల్లా భాస్కరరావు, గుమ్మళ్ల హనుమంతు, కాలే సత్తిబాబు, పంపన పదమరవు, కారుటూరి స్వామి పాల్గొన్నారు.

## పవన్ పై వ్యక్తిగత విమర్శలు తగదు

అత్తిలి – అక్టోబర్ 14( ప్రభాత వార్త ):జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన మూడు భార్యల వ్యాఖ్యలకు నిరసనగా తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశం శనివారం జనసేన పార్టీ కార్యాలయం మండపాక లో జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జనసేన తణుకు నియోజకవర్గం ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు మాట్లాడుతూ 151 సీట్లతో ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి తాను చేసిన అభివృద్ధి వివరించకుండా ప్రతిపక్ష నాయకుడైన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత జీవితవిషయాలపై వ్యాఖ్యలు చేయటం తగదన్నారు . జనసేన స్పోక్స్ పర్సన్ తెలగరెడ్డి లక్ష్మీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తాను చేసిన అభివృద్ధి పై మాట్లాడకుండా పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్ల విషయం, ఇల్లు విషయం ప్రస్తావించడం, ముఖ్యమంత్రి స్థాయి కి తగదని అన్నారు. మండపాక గ్రామ సర్పంచ్ జానా వెంకటలక్ష్మి మాట్లాడుతూ తాము సర్పంచ్లుగా గెలిచి ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నామని, సక్రమమైన పరిపాలన అందించలేక కనీసం మురుగు డ్రైన్ లో మట్టి కూడా తీయించలేకపోతున్నామని, పంచాయతీ నిధులను పక్కదారి పట్టించి గ్రామాల అభివృద్ధి లేకుండా చేశారని అన్నారు. 7వ వార్డు మెంబర్ సుంకర సంధ్యారాణి, జనసేన వీర మహిళలు పుప్పిలిశెట్టి పుణ్యావతి, మిడతల భవాని, తాతిని జయంతి, చివటం సునీత, కామవరపు రూప, వేల్పూరి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఇరగవరం మండల బీజేపీ అధ్యక్షునిగా కాట్నం

అత్తిలి – అక్టోబర్ 14( ప్రభాత వార్త ):ఇరగవరం మండల బీజేపీ అధ్యక్షునిగా కాట్నం పరిపూర్ణం నియమితులయ్యారు .ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ నియామక పత్రాన్ని అందచేశారు. మండలంలో పార్టీని పటిష్టం చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు .పరిపూర్ణం ను పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి , ఇతర నాయకులు అభినందించారు. .

## ఘనంగా బజరంగ్దళ్ శౌర్య జాగరణ యాత్ర



అత్తిలి – అక్టోబర్ 14( ప్రభాత వార్త ): అత్తిలి డిగ్రీ కాలేజ్ నుండి బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు బజరంగ్దళ్ శౌర్య జాగరణ యాత్ర ఘనం గా నిర్వహించారు . నిర్వాహకుడు వాడపల్లి సూర్య తేజ ఆధ్వర్యంలో యాత్ర రామనామ స్మరరణ తో సాగింది .దారి పొడువునా యాత్ర రథానికి హారతి నీరాజనాలు ఇచ్చారు . బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర జరిగే సభా కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ ప్రాంత కార్యదర్శి తనికెళ్ళ సత్య రవి కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

## పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గౌతు సత్యేంద్రబాబు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : నూతరంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యవర్గంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గౌతు సత్యేంద్రబాబు నియమితులయ్యారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన సత్యేంద్రబాబు రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాలకు అనుమతి తెలుపుతూ ఆలిండియా కాంగ్రెస్‌కమిటి (ఏఐసీసీ) పత్రికా ప్రకటన విడుదల చేసింది. గత 13 ఏళ్ళుగా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగంలో సత్యేంద్రబాబు అనేక స్థాయిల్లో పనిచేసిన ఆయన ప్రస్తుతం రాష్ట్ర నిర్వహణ అధ్యక్షుడిగా గుర్తింపు పొందారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు గుజరాత్, గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల మేనేజ్‌మెంట్ విభాగం పరిశీలకులుగా పనిచేసిన అనుభవం ఉన్న నేపథ్యంలో ఈ నియామకం ద్వారా ఆయనకు పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా సత్యేంద్రబాబు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఈ నియామకం కోసం ఆయనను ప్రోత్సహించి సహకరించిన ఏఐసీసీ కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్, రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గురునాథరావు, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్‌రావులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం ఎప్పటి లాగా కృషి చేస్తానని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఆయన హామీనిచ్చారు. సత్యేంద్రబాబు నియామకంపై యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లి రామసూరిరెడ్డి, ఏలూరు జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సత్యేంద్రబాబుకు శనివారం అభినందనలు తెలిపారు.

# నిడదవోలు లో నా భూమి -నా దేశం

నిడదవోలు అక్టోబర్ 14 (ప్రభాతవార్త) :తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ బండి సత్యనారాయణ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలలో కలిశాల ద్వారా సేకరించిన మట్టిని ఢిల్లీలో బృందావనం పార్కు నందు వేసేందుకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కె అచ్చయ్య బోనేపల్లి శ్రీను ఉమా దేవి శనగన శ్రీనివాస్ జి లక్ష్మి ప్రసన్న సిహెచ్ శివ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో**

నిడదవోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యు వెంకటరమణ ఆధ్వర్యంలో నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అధ్యాపకులు హరీష్ ప్రసన్నకుమార్ అధ్యాపకేతర సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# కాపుల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది : ఆళ్ల నాని

## -కాపు కల్యాణ మండపానికి 2300 గజాల స్థలం మంజూరు

ప్రభాతవార్త-ఏలూరు : కాపుల అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. ఏలూరు ఐక్య కాపునాడు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కాపు ప్రముఖులు శనివారం ఆళ్ల నానిని మర్యాద పూర్వకంగా కలిశారు. కాపులకు ఎన్నో ఏళ్ల కల అయిన కళ్యాణ మండపం నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్పందించిన ఆళ్ళ నాని కాపు కళ్యాణ మండపం కోసం సుమారు 2,300 గజాల స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాపు నేస్తం పథకం ద్వారా 45 నుంచి 60 ఏళ్ల మధ్య గల మహిళలకు ఏటా రూ.15 వేలు అందిస్తున్నామని అన్నారు. ఏలూరు నియోజకవర్గంలోనే గత నాలుగేళ్లలో సుమారు తొమ్మిది కోట్ల రూపాయలకు పైగా నిధులు కాపు అక్క చెల్లెమ్మలకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసామని అన్నారు. కాపు వర్గాల ఆర్థిక, సామాజిక, రాజకీయ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నామని, నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల్లో కాపు వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. తమ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఆళ్ళ నానికి సదరు నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు. పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# భువనేశ్వరిని కలిసిన టీడీపీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి శేషు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిని రాజమహేంద్రవరంలో శనివారం టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఈడీపీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు ఉన్నారు. ఈస ందర్భంగా దాసరి శేషు మాట్లాడుతూ మేమంతా మీ వెంట ఉన్నామని, చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారని, ప్రతీ రోజు బాబు అక్రమ అరెస్టుపై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజల్లో ఆయన పట్ల అచంచల విశ్వాసం ఉందని, ఆయన ప్రజల అభివృద్ధి కోసమే జీవితాంతం పనిచేశారని, ఆయన ఆరోగ్యంగా ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని చెప్పారు. ఆయన తప్పు చేయకుండా అక్రమ అరెస్టు చేశారని, ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. మీరంతా ధైర్యంగా ఉండాలని, ప్రజలకు అన్ని విషయాలు వివరించాలని భువనేశ్వరి సూచించారని శేషు జంగారెడ్డిగూడెంలో విలేఖర్లకు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మల్లిపూడి నవీన్, తాళ్ళూరి వెంకటేశ్వరరావు ఉన్నారు.



# జిల్లాస్థాయి పోటీల్లో రామశింగవరం జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు సత్తా

ప్రభాతవార్త-పెదవేగి : జిల్లా స్థాయి త్రోబాల్ ఎంపిక పోటీలో పెదవేగి మండలం రామశింగవరం జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు సత్తాచాటారు. అండర్ 14, 17 విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 12, 13 తేదీల్లో తణుకులో జిల్లా స్థాయి ఎంపిక పోటీలు హోరాహోరీగా సాగాయి. అండర్ 14 విభాగంలో పాఠశాలకు చెందిన చలమాల దివ్యశ్రీ, అండర్ 17 విభాగంలో దుక్కిపాటి సంజనలు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పిడి జమ్మా రామకృష్ణల ను శనివారం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టివి పద్మావతి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పరసా నాగార్జున, వెలివెల శ్రీను, మేకా లక్ష్మీనారయణ, నీలిమ, మురళి తదితరులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



# ఘనంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

వీరవాసరం, ప్రభాతవార్త, అక్టోబర్ 14: ప్రభుత్వ విప్ ,భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు శనివారం మండలంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. స్థానిక తూర్పు చెరువు సెంటర్లో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేకును నాయకులు కట్ చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తనయుడు గ్రంధి రవితేజ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కు అందుబాటులో ఉండి అందరికీ తలలో నాలుకలా మెలిగే నాయకుడు గ్రంధి శ్రీనివాస్ అని ఆయన రాజకీయ జీవితం తనకు ఎంతో ఆదర్శమని అన్నారు. భీమవరం ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గమల్లేశ్వరరావు మాట్లాడుతూ తనకు రాజకీయ గురుతుల్యులు అయినటువంటి గ్రంధి శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను ఆహుతులు చేతుల మీద పంపిణీ చేశారు. మండలంలోని గ్రామపంచాయతీల వద్ద సర్పంచ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేకులను కట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు వైసిపి మండల అధ్యక్షులు కదలి ధర్మారావు, గొలగాని సత్యనారాయణ, పోలిశెట్టి మానుకొండ ప్రదీప్ కుమార్, సత్యనారాయణ, తోట భోగయ్య,గూడూరు ఓంకారం,, నూకల కనకారావు చికిలే మంగతాయారు, గెడ్డం భారతి, వీరవల్లి శ్రీనివాసరావు, భోగిరెడ్డి శ్రీనివాసరావు తదితర నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ప్రారంభమైన సబ్ ఇన్స్పెక్టర్ మౌఖిక రాత పరీక్షలు

## -పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డిఐజి, ఎస్పీలు

ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు రేంజ్ పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాలకు సంబంధించి మొదటి రోజైన శనివారం నిర్వహించిన మౌఖిక రాత పరీక్ష కట్టుదిట్టమైన భద్రతా చర్యల మధ్య ప్రశాంతంగా ప్రారంభమైనట్లు డిఐజి అశోక్ కుమార్ చెప్పారు. ఏలూరు రేంజ్ పరిధిలో 14,15 తేదీల్లో ఏలూరు నగరంలోని సిఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, సిఆర్ఆర్ పాలిటెక్నిక్ కాలేజీ, సిఆర్ఆర్ మహిళా కళాశాల, సిఆర్ఆర్ అటానమస్ డిగ్రీ కాలేజీ మరియు సెయింట్ థెరీసా కళాశాలలో జరుగుతున్న సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాల ఫైనల్ పరీక్ష కేంద్రాలను డిఐజి జివిజి.అశోక్ కుమార్ పరిశీలన చేసి ఎస్సై పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులతో మాట్లాడి వారి బయోమెట్రిక్, ఫోటో గ్రాఫులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ డీఐజి మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎస్సై పరీక్షలను ఏలూరు నగరంలోని ఐదు కేంద్రాలలో నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రతి ఒక్కరిని బయోమెట్రిక్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలన చేసిన అనంతరం పరీక్షా కేంద్రాలలోకి అనుమతించడం జరుగుతుందని ఇందులో ఎటువంటి ఆపోహాలకు తావు లేదన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ గాని, వాచీలుగాని అనుమతించ లేదన్నారు. ఏలూరు రేంజ్ పరిధిలో 4,162 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లను స్టేట్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ అనుమతించగా మొదటి రోజైన శనివారం ఉదయం జరిగిన పేపర్-1 పరీక్షలకు ఏలూరు రేంజ్ పరిధిలో 52 మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా మధ్యాహ్నం జరిగిన పేపర్-2 పరీక్షలకు 53 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఏలూరు డిఐజితో పాటుగా ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీధర్, ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎంజెవి.భాస్కరరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, ఏలూరు డిఎస్పి శ్రీనివాసులు, డిటిసి డిఎస్పీ కె.ప్రభాకర రావు, డిఎస్పీ గోగుల వేంకటేశ్వర రావు, ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.రాజశేఖర్, ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోమాకుల శివాజీ, సిసిఎస్ సిఐ సిహెచ్. మురళీకృష్ణ, ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్ గారు మరియు ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### ఎస్ఎస్ నగర్ కాలనీని అభివృద్ధి చేయాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలోని సౌజన్య, సాయిలక్ష్మీ నగర్లో ప్రధాన రహదారి నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని వైసీపీ సీనియర్ నాయకుడు బత్తిన చిన్న తెలిపారు. స్థానిక గవర్నమెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ భవనం వద్ద శనివారం ఎస్ఎస్ నగర్ కాలనీ వాసుల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పోలీసు ఉద్యోగి శ్రీను స్వాగతం పలుకుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. సమావేశంలో రిటైర్డ్ ఆర్డీవో పాయం గవరయ్య, కౌన్సిలర్ మావనత రమణమూర్తి, అగ్రికల్చరల్ ఏడీ బుజ్జిబాబు, కాలనీ వాసులు గణేష్, రమేష్, వెంకటరావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి కమిటిని ఎన్నుకోవాలని తీర్మానించారు.

# తప్పిపోయిన మైనర్ బాలికను గంటల వ్యవధిలో తల్లిదండ్రులకు అప్పగించిన త్రీ టౌన్ పోలీసులు



ప్రభాతవార్త-ఏలూరు : తప్పిపోయిన మైనర్ బాలికను గంట వ్యవధిలో వెదికి తల్లిదండ్రులకు అప్పగించిన వైనం ఏలూరు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సత్రంపాడు ప్రాంతానికి చెందిన 7వ తరగతి చదువుతున్న ఒక మైనర్ బాలిక తల్లి మందలించిందనే కారణంతో మనస్తాపం చెంది శనివారం ఉదయం పాఠశాల పాఠశాలకు వెళ్లి సాయంత్రం 4.30 పాఠశాల అనంతరం ఇంటికి రాకుండా గుర్తుతెలియని ప్రాంతానికి వెళ్ళిపోయింది. దీంతో ఆందోళన చెందిన ఆ బాలిక తల్లి ఏలూరు త్రీ టౌన్ పోలీసులను ఆశ్రయించగా సిఐ కోమాకుల శివాజీ ఆధ్వర్యంలో వెంటనే సిబ్బంది కోసం తీవ్ర గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా త్రీ టౌన్ పిఎస్ పరిధిలోని అన్ని ప్రాంతాలను పోలీసులు విస్తృతంగా గాలిస్తున్న సమయంలో శౌరిపురంలో మైనర్ బాలిక ఉందనే సమాచారంతో పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని బాలికలు తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. తక్షణమే స్పందించిన ఏలూరు త్రీ టౌన్ హెడ్ కానిస్టేబుల్ ఏసేపుని సిఐ శివాజీ అభినందించారు.

# వెండి చీరలో శ్రీ కనకదుర్గమ్మ అలంకరణ

## దర్శించుకున్న రూడా చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి

పెనుమంట్ర, అక్టోబర్-14, ప్రభాతవార్త: పెనుమంట్ర గ్రామానికి చెందిన హైదరాబాద్ అమీర్ పేట సత్య టెక్నాలజీస్ అధినేత కర్రి సుబ్బారెడ్డి, శాంతి పెనుమంట్ర గ్రామదేవత శ్రీ కనకదుర్గ అమ్మవారికి దాత రూ.6,00000/- విలువ చేసే వెండి చీర ను శనివారం కనకదుర్గమ్మ గుడిలో పూజలు, హోమం చేసి అలంకరించారు. ముఖ్య అతిథులుగా ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు రుడా చైర్మన్, మేడపాటి షర్మిల రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే దాతలను కర్రి సుబ్బారెడ్డి, శాంతి లను ఘనంగా సన్మానించారు.దాతలు కూడా షర్మిలారెడ్డిని ఘనంగా సన్మానించారు. అమ్మవారి దేవాలయంలో పూజలు అనంతరం భోజనాలు పలహారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ తవనంపూడి సాయి నారాయణ రెడ్డి, దేవస్థానం పాలక మండలి సభ్యులు కొవ్వూరి మోహన్ రెడ్డి, నల్లిమిల్లి గణపతి రెడ్డి, నల్లిమిల్లి రామిరెడ్డి, సత్తి చిరంజీవి రెడ్డి, వెంపన శ్రీనివాసరాజు, పెద్దలు గ్రామస్తులు మరియు పెనుమంట్ర వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షులు తేతల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.




### పవన్ కళ్యాణ్పై సీఎం జగన్ వ్యాఖ్యలు అమానుషం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బహుభార్యత్వంపై సామర్లకోటలో చేసిన వ్యాఖ్యలను జంగారెడ్డిగూడెం జనసేన పార్టీ తీవ్రంగా ఖండించింది. సమావేశానికి పట్టణాధ్యక్షుడు షేక్ పీరు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ మేకా ఈశ్వరయ్య పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో చింతల నాని తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తిన పారిజాతగిరి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారికి శనివారం ప్రీతికరమైన రోజు కావడంతో తెల్లవారు జామునన సుప్రభాత సేవ, ఆరాధన, తోమాల సేవ, తీర్థప్రసాద గోష్ఠి అనంతరం భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లా నలుమూలల నుంచి ఏజెన్సీలోని గ్రామాల నుంచి, తణుకు మహాలోఇ్మ చెరువు, ఆచంట, వల్లూరు, తాడేపల్లిగూడెం, వెంకటరామానుజపురం నుంచి భవానీలు, అయ్యప్ప స్వామి భక్తులు కాలినడకన వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు అష్టోత్తర పూజలు, ప్రత్యేక దర్శనాలు చేసుకుని మొక్కుబడులు, ముడుపులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు ఉచిత అన్నప్రసాద వితరణ చేశారు. అన్నదాతలుగా మైసన్నగూడెంకు చెందిన ప్రగడ సత్యనారాయణ, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. దాతలను ఆలయ అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు సన్మానించారని కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.



### దసరా సెలవులు గ్రంథాలయంలో అవగాహన కార్యక్రమాలు

ప్రభాతవార్త నరసాపురం :నరసాపురం ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు ఈనెల 15 నుండి 24 వరకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలకువచ్చే అలవాటు చేసి ,పుస్తక పఠనం చేయించాలనే ఉద్దేశంతో పౌర గ్రంథాలయ సంచాలకులు జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు ఉత్తర్వులు ప్రకారం దసరా సెలవులు సందర్భంగా గ్రంథాలయంనందు కథలు వినడం, కథలు చెప్పడం, పుస్తకాలు చదవడం ,పుస్తక సమీక్ష, స్పోకెన్ ఇంగ్లీష్ ,డ్రాయింగ్, పెయింటింగ్ తదితర కార్యక్రమాలు పై పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావున విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క దసరా క్యాంపు కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నాం ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగాను గ్రంథాలయం లో సభ్యత్వం తీసుకొన వలసిందిగాను కోరుచున్నాముఅని గ్రంథాలయ ,గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కే జే ఎస్ ఎల్ కుమారి, తెలియజేశారు

# విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా బ్యాలెట్లో..

చింతలపూడి ప్రభాతవార్త అక్టోబర్ 14 : విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో నిన్న నిర్వహించిన ప్రజా బ్యాలెట్ లో 970 మంది ఓటర్లు పాల్గొన్నారు దీనిలో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా 940 ఓట్లు అనుకూలంగా 10 ఓట్లు చెల్లనివి 20 ఓట్లు వచ్చినట్లు వామపక్ష నాయకులు కంచర్ల గురవయ్య ఆర్ వి సత్యనారాయణ డి రంగనాథ్ తెలిపారు ఈ వివరాలను జిల్లా కమిటీ ద్వారా రాష్ట్ర కమిటీకి తెలియపరుస్తామని రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు పట్టణ కార్యదర్శి ఎస్కే జానీ రైతు సంఘం నాయకులు తాడిగడప మాణిక్యాలరావు సిపిఎం నాయకులు డి సత్యనారాయణ సంకు జానీ తదితరులు పాల్గొన్నారు



# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ

నిడదవోలు అక్టోబర్ 14 (ప్రభాతవార్త) : రోటరీ క్లబ్ నిడదవోలు ఆధ్వర్యంలో గోన్న భత్తుల రామారావు, గాజుల రంగారావు, పోన్న సుబ్రహ్మణ్య శర్మ ఆర్థిక సహకారంతో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసిన అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ పాలదాసు శ్రీనివాసరావు గుంటుపల్లి శివకుమార్ కాళ్ళ రాంబాబు గోపిరెడ్డి శ్రీనివాస్ ఆకుల రామచంద్రరావు పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ మండల శాఖ సమావేశం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామంలో టీడీపీ మ ండల శాఖ సమావేశం అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా బాబు కోసం మేము కరపత్రాల పంపిణీ, భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాలపై కార్యాచరణ, ఓటరు వెరిఫికేషన్, ఓటర్ల చేర్పులు, మార్పులు వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు హాజరయ్యారు. మండల టీడీపీ కార్యదర్శి కుక్కల మాధవరావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు గోలి అనిల్, తెలుగు రైతు ఎలికే ప్రసాద్,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ముళ్ళపూడి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ శీలం రామచంద్రరావు, తడికమళ్ళ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

### కలరాయన గూడెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం.



లింగపాలెం అక్టోబర్లిం 14.....గపాలెం మండలం కలరాయన గూడెం గ్రామ సచివాలయం పరిధిలో 192 వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీ ఉన్నమట్ల ఎలిజా గడపగడపకు వెళ్లి తాము అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు 2024 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం విజయం సాధించడం ఖాయమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవటం ఖాయమని అన్నారు స్థానిక సర్పంచ్ చళ్ల గు ళ్ల రవి బాబు మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు నవీన్ బాబు ముసునూరు వెంకటేశ్వరరావు సూరిబాబు మండల సచివాలయాల కన్వీనర్ అన్నపనేని శాంతారావు వైసిపి అభిమానులు కార్యకర్తలు నాయకులు అధికారులు పాల్గొన్నారు

# సిసి రహదారికి శంకుస్థాపన



కామవరపుకోట, అక్టోబర్ 14, ప్రభాతవార్త. : కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల కు వెళ్లే మార్గంలో 9 లక్షల రూపాయలతో నిర్మించే సిసి రహదారికి శనివారం జడ్పిటిసి కడిమి రమేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ జగనన్న హయాంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ముఖ్యంగా విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. డిగ్రీ కళాశాలలో అన్ని వసతులు సమకూర్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్, వైసీపీ మండల కన్వీనర్ మిడత రమేష్, కామవరపుకోట సర్పంచ్ కర్రిపోతు అనూష భాగ్యరాజ్, ఉప సర్పంచ్ మేడూరి రంగబాబు, ఎంపీటీసీలు ఉప్పలపాటి సాయి బాబా, ప్రశాంత్, చిలుకూరి శ్రీను, వేముల సాయి, మోహన్, మనోహరం, రామకృష్ణ, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి అలంకరణ

# శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి



"హ్రీంకారారసన గర్భితానల శిఖాంసౌః క్లీం కళాం బిభ్రతీం
సౌవర్ణాంబర ధారిణీం వరసుధాదౌతాం త్రినేత్రోజ్జ్వలామ్
వందే పుస్తక పాశమంకుశధరాం స్రగ్భూషితాముజ్జ్వలాం
తాంగౌరీం త్రిపురాంపరాత్పరకళాం శ్రీచక్ర సంచారిణీమ్"

శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజు దుర్గమ్మ బాలాత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిస్తుంది. త్రిపురుని భార్య త్రిపుర సుందరీదేవి, అంటే ఈశ్వరుడి భార్య అయిన గౌరిదేవి అని అర్థం. మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం త్రిపుర సుందరీదేవి అధీనంలో ఉంటాయి. అభయహస్త ముద్రతో, అక్షమాల ధరించిన ఈమెను ఆరాధిస్తే మనోవికారాలు తొలగిపోతాయి. ఈతల్లి నిత్యసంతోషాన్ని ప్రసాదిస్తుంది. త్రిపుర సుందరీదేవి శ్రీచక్రంలోని త్రిపురాత్రయంలో మొదటి దేవతగా భక్తులచే పూజలందుకుంటుంది. షోడశ విద్యకు ఈమే అధిష్టాన దేవతగా నిలిచివుంటుంది. అందుకే ఉపాసకులు త్రిపుర సుందరీదేవి అనుగ్రహం కోసం బాలార్చన చేస్తారు. సత్సంతానాన్ని అనుగ్రహించే దేవతగా త్రిపురసుందరీదేవి భక్తుల పూజలందుకుని వారిని అనుగ్రహిస్తుంది. ఈ రోజు రెండు నుంచి పదేళ్లలోపు బాలికలను అమ్మవారి స్వరూపంగా పూజచేసి కొత్త బట్టలు పెట్టాలి.

**అలంకారం :** అమ్మవారిని లేత గులాబీ వర్ణంతో లేదా కనకాంబరం వర్ణంతో వున్న పట్టుచీరను అలంకరిస్తారు.

**మంత్రం :** "ఓం ఐం హ్రీం శ్రీం బాలా త్రిపుర సుందర్యై నమోనమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**నైవేద్యం :** అమ్మవారికి బెల్లం పరమాన్నం కట్టెపొంగలి చేయాలి.

**-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ**

# మహిళా సాధికారత కోసం ..

**మహిళా సాధికారత కోసం తన కెరియర్‌ను వదులుకున్నారు ఈమె. దేశవ్యాప్తంగా వేలాదిమందికి పుట్టగొడుగుల పెంపకంలో శిక్షణనిచ్చి ఆర్థికస్వావలంబన కల్పించారు. 'మష్రూం లేడీ ఆఫ్‌ఉత్తరాఖండ్'గా పేరు తెచ్చుకున్న డాక్టర్ హిరేషా వర్మం మనోగతమిది.**

నాన్న సైన్యంలో కమాండెంట్. దీంతో దేశ సరిహద్దు ప్రాంతాల్లోనే నా బాల్యమంతా గడిచింది. నాసిక్‌లో డిగ్రీ, చెన్నై నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హెచ్‌ఆర్‌లో హ్యూమన్ రిసోర్స్‌లో మాస్టర్స్ చదివా. దూరవిద్యలో ఎంబిఎ తర్వాత టాటా టెలికాంలో రెండేళ్లు ఉద్యోగం చేశా. ఆ అనుభవంతో 'హంజెన్ టెక్నాలజీస్' 2010లో హంజెన్ కన్సల్టెంట్స్ ప్రాకంభించా. ఉత్తరాఖండ్‌ను 2013లో వరద ముంచెత్తింది. సహాయక చర్యల్లో పాల్గొనడానికి ఓ ఎన్జీవోతో కలిసి.. దుస్తులు ఆహారం, నిత్యావసర వస్తువులూ అందించా. మగవాళ్లు పట్టణాలకు వలస వెళ్లడంతో పిల్లలు, మహిళలే అక్కడెక్కువ కనిపించారు. నిరక్షరాస్యతతో వారెవరికీ ఉపాధిలేదు. అడవి నుంచి కట్టెలు తెచ్చి అమ్మి పిల్లలను పోషిస్తుంటారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాతా వారే గుర్తొచ్చేవారు. నావంతు సాయమేదైనా చేయాలనిపించింది.

**శిక్షణ ఇచ్చి.....** ఆ పర్వత ప్రాంతాల్లో పుట్టగొడుగుల పెంపకం విజయవంతం అవుతుందని తెలిసింది. అందులోనే వారికి శిక్షణనిస్తే మంచిదనిపించి అధ్యయనం ప్రారంభించా. నిపుణులను కలుసుకున్నా. సోలాన్‌లోని ఐసిఎఆర్- డైరెక్టరేట్ ఆఫ్ మష్రూమ్ రిసెర్చ్ (డిఎమ్మార్) సెంటర్‌లో శిక్షణ తీసుకున్నా. ప్రభుత్వ శిక్షణా తరగతుల్లో చేరి మెలకువలు తెలుసుకొన్నా. మా క్వార్టర్స్‌లోని చిన్న గదిలో ఆయిస్టర్ పుట్టగొడుగులు పెంచా.



ఆ తర్వాత ఉత్తరాఖండ్‌కెళ్లి మహిళలను కలుసుకొని వీటి పెంపకం ద్వారా ఉపాధి పొందొచ్చంటే ఎవరూ నమ్మలేదు. వాటి వల్ల కలిగే లాభాలను వివరించా. ఉచిత శిక్షణనిచ్చి, దానికి కావాల్సినవన్నీ అందించా. మొదట అయిదుగురు, ఆ తర్వాత 10 మంది వచ్చారు. ఇప్పుడా సంఖ్య 5 వేలకు చేరింది. వారు పండించేవాటిని మార్కెటింగ్ చేయడానికి 2015లో 'హన్ ఆగ్రో కేర్' ప్రారంభించా. రూ.60 లక్షల బ్యాంకు రుణంతో యూనిట్‌నీ మొదలుపెట్టా.

**తెలంగాణాలోనూ...** చైనా వెళ్లి ఈ సాగు గురించి మరింత తెలుసుకొన్నా, డీఎమ్మార్ సహకారంతో హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్మూ-కశ్మీర్, మహారాష్ట్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వేలమంది మహిళలకు శిక్షణనిప్పించి ఆర్థిక స్వావలంబన పొందేలా చేస్తున్నా. హైదరాబాద్ మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వైజాగ్ భారతీయ ఇంజినీరింగ్ సైన్ అండ్ టెక్నాజలీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ సహకారంతో మహిళలకు శిక్షణ ఇప్పిస్తున్నా. ఈ సాగుకుకావాల్సిన సేంద్రియ ఎరువును ప్రభుత్వమే అందించేది. కొవిడ్‌లో పంపిణీ ఆగింది. దీంతో సొంతంగా ఎరువు తయారీ నేర్పించా. ఇది కూడా వారికి ఉపాధి మార్గమైంది. అలగే



ఆర్డర్లు లేక పండించిన పుట్టగొడుగులు వృథా కాకుండా పచ్చళ్లు అప్పడాలు, కుకీస్ వంటివాటి తయారీలో శిక్షణనిచ్చా. చైనా, ఇండోనేషియాల నుంచి మెడిసినల్ మష్రూమ్‌లు వనకు దిగుమతి అవుతుంటాయి. వీటి పెంపకాన్ని నేర్చుకొని శిక్షణనిచ్చా. మిగతవాటికన్నా వీటి ధర 5వ రెట్లు ఎక్కువ. గతంలో ఉపాధి లేనివారంతా నెలకిప్పుడు రూ.15 వేల ఆదాయం పొందుతున్నారు. విదేశాలకూ ఎగుమతి చేస్తున్నాం. అలాగే 'హన్ ఆగ్రో కేర్ టర్నోవర్ రూ.3 కోట్లు. ఎంటర్‌ప్రైజింగ్ ఉమెన్ ఆంత్ర ప్రెన్యూర్, 'మష్రూం లేడీ ఆఫ్ ఉత్తరాఖండ్ వంటి 50కి పైగా అవార్డులను అందుకోవడం గర్వంగానూ ఉంది. ❑



## నేడు అటుకుల బతుకమ్మ

బతుకమ్మ సంబురాల్లో రెండవ రోజైన అశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు అటుకులు పెట్టతారు. కాబట్టి అటుకుల బతుకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు, తదితర పూలను రెండు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.
**ఈ రోజు నైవేద్యం :** బెల్లం, అటుకులు

## చెలి చిట్కా

వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘనపదార్థా లను మానేసి, కేవలం ద్రవపదా ర్థాలను మాత్రమే తీసుకోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినాలు వెలుపలికి పోతాయి. ❑

# ఆరోగ్యానికి నేతి కాఫీ




**బ్లాక్,చాక్లెట్, కోల్డ్.. అంటూ బోలెడు కాఫీలు తాగుంటారు. మరి.. ఘీ కాఫీ? కాఫీలో నెయ్యేంటీ అని ఆశ్చర్యపోకండి. ఆరోగ్యానికి ఇది చాలా మంచిది అంటున్నారు నిపుణులు.**

● అమ్మాయిలు, మహిళల్లో హార్మోనుల్లో అసమతౌల్యత పెద్ద సమస్య. ఘీ కాఫీ ఆ సమస్యను అదుపులోకి తేవడంలో సాయపడుతుంది అంటున్నారు నిపుణులు. ఆరోగ్యం బాగుండాలి, బరువు తగ్గాలి అనుకునే వారికి ఘీ కాఫీ ఉత్తమ ఎంపిక. కప్పు కాఫీలో టేబుల్ స్పూను నెయ్యి కలిపి పరగడుపునే తీసుకోమంటున్నారు. దీనివల్ల తర్వాత ఏం తీసుకున్నా శరీరంలో ఇన్సులిన్ శాతం పెరగకుండా చూసుకుంటుందట. మధు మేహం, మెటబాలిజం సమస్యలున్న వారు దీనిని ప్రయత్నించవచ్చు. కెఫిన్‌తో కొందరిలో ఆందోళన లాంటివి పెరుగుతాయట. అలాంటి వాటిని నెయ్యి తగ్గిస్తుంది.

●. నెయ్యి ఆహారాన్ని తేలిగ్గా జీర్ణం చేయడమే కాదు. త్వరగా శక్తి నిస్తుంది. దీన్నో కొవ్వు పదార్థంగా చూస్తాం కానీ.. జీర్ణక్రియను మెరుగుపరుస్తూ శరీరంలో పేరుకున్న కొవ్వును తగ్గిస్తుంది. అలా బరువును అదుపు చేయడంలోనూ సాయపడుతుంది. పాలు, నెయ్యి పడని వారు మాత్రం డైటీషియన్ సలహా తీసుకోడం మంచిది. ● మెటబాలిజం మెరుగు పడాలంటే ఉదయాలను కొవ్వు, ప్రొటీన్లతో కూడిన ఆహారంతో మొదలు పెట్టాలటారు. అలాంటివారూ ఘీ కాఫీని పరగడుపున ఎంచుకోవచ్చుట. వ్యాయామానికి ముందు దీన్ని తీసుకుంఏట శరీరానికి ఇంధనంగా పనిచేస్తుంది. అయితే రోజులో రెండుసార్లకు మించి మాత్రం ఈ కాఫీ వద్దు. ముఖ్యంగా సాయంత్రం 5 తర్వాత దీన్ని తీసుకోవద్దు. నిద్రలేమికి కారణమవుతుంది. ❑


# అటుకుల ప్రసాదాలు



### అటుకుల కేసరి..

**కావలసినవి :** అటుకులు, చక్కెర- కప్పు చొప్పున, నెయ్యి- అర కప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకులు వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి, కొద్దిగా నీళ్లు పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియబెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపాలి. అంతే కేసరి.



### బెల్లం మిఠాయి..

**కావలసినవి :** అటుకులు-2 కప్పులు, కొబ్బరి తురుము-కప్పు, బెల్లం-పావుకిలో, నెయ్యి-కప్పు, యాలకుల పొడి-అర చెంచా, నువ్వులు-అరకప్పు, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు.

**తయారీ :** జీడిపపన్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి.. అందులో కొబ్బరి తురుము, జీడిపప్పు, కిస్మిస్ వేయాలి. కాస్త ఉడకనిచ్చి, అటుకులు, మిగిలిన నెయ్యి వేయాలి. రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, కలియతిప్పి, దించితేసరి. అటుకులు, కొబ్బరి బెల్లంతో రుచికరమైన కొబ్బరి మిఠాయి తయారైపోతుంది.



### మోదకం...

**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, నెయ్యి-కప్పు, బెల్లం-పావు, యాలకుల పొడి- అరచెంచా, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు, నచ్చిన ఫుడ్ కలర్ - కొద్దిగా.

**తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి-అందులో అటుకుల పొడి, యాలకుల పొడి, జీడిపప్పు, కిస్మిస్, ఫుడ్‌కలర్ వేసి కలపాలి. ఆ మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.



### లడ్డు

**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, పంచదార-కప్పు, కొబ్బరితురుము-అర కప్పు, యాలకుల పొడి- అర చెంచా, నెయ్యి-తగినంత, జీడిపప్పు, కిస్మిస్- అరకప్పు.

**తయారీ :** కడాయిలో కాస్త నెయ్యి వేసి అటుకులు వేయించాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి ఇంకాస్త వేయించాలి. చల్లారాక గ్రైండ్ చేసి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో జీడిపప్పు, కిస్మిస్, పంచదార పొడి, నెయ్యి వేయాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలియతిప్పి.. చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. ఇంకా తియ్యగా కావాలనుకుంటే.. మిక్స్‌డ్ ఫ్రైట్ జామ్ కొద్దిగా కలపవచ్చు. ఇవి వారం పాటు తాజాగా ఉంటాయి.



### తియ్యటి అటుకులు...

**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, కొబ్బరి పాలు-రెండు కప్పులు, పంచదార-కప్పు, ఆకుపచ్చ ఫుడ్ కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసికలియతిప్పికొద్దిగా ఉడికించి దించేయాలి.ఈ తియ్యటి అటుకుల పైన కాస్త కొబ్బరి కోరు చల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షనీయంగా ఉంటుంది. ❑

# ఆడ,మగ తేడాలెందుకు?

**పిల్లలను ఆడ, మగ తేడా లేకుండా** పెంచాలంటున్నారు నిపుణులు. ప్రస్తుతం ఇద్దరికీ సమానంగానే చదువు చెప్పించడం, ఉద్యోగర్వతలను అందించడంలో తల్లిదండ్రులు ముందడుగు వేస్తున్నారు. అయినా.. 'జెండర్ న్యూట్రల్ లైఫ్ స్కిల్స్'ను ఇంటి పనుల వంటివాటితో చిన్నప్పుడే పిల్లలకు నేర్పించాలని చెబుతున్నారు.

అన్నం తిన్న కంచం నుంచి తాగిన కాఫీ కప్పు వరకు ఇంట్లో అక్క లేదా చెల్లి కడగాల్సిందే. ఆడపిల్లలా నీకెందుకురా ఆ పనులు అంటూ అబ్బాయలను మందలించే అలవాట్లు ప్రస్తుతం కాస్తంత తగ్గాయి. అయినా ఎవరి పని వాళ్లు చేసుకోవడాన్ని బాల్యం నుంచే అలవరచడం మంచిది. ఇంట్లో ప్రతి పనినీ చేసే విధానాన్ని పిల్లలకు అలవరచాలి. అవసరం అయితే పనుల్ని విభజించి కొన్ని పనులు ఒక వారం ఒకరికి, తర్వాత మరొకరికి కేటాయించాలి. ఫలానా పని అమ్మాయిలదే అని కాకుండా ఏ పనైనా ఎవరైనా చేయొచ్చు అనే ఆలోచనాధోరణి చిన్నప్పటి నుంచే ఆడ, మగ ఇద్దరికీ అలవాటవ్వాలి. ఆడపిల్లలు, మగపిల్లలనే తేడా లేకుండా సమానంగా పనులు నేర్పించగలిగితే వారిలో పెడధోరణి కనిపించదు.

**వంటింట్లో...** మగపిల్లలను కూరగాయలు తరగమని, ఆడపిల్లలను వారికి సాయం చేయమని చెప్పాలి. లేదా ఇద్దరినీ కలిసి వంట చేయడం నేర్చుకోమనాలి. దీంతో సమానత్వమే కాదు, పోషక విలువల గురించీ తెలుసుకుంటారు. ఆహారంపై అవగాహన తెచ్చుకుంటారు. రోజూ కనీసం అరగంటైనా వంటింట్లో పిల్లలకు అవకాశ మివ్వాలి. దాని కోసం చదువు, క్రీడల సమయాన్ని సమన్వయం చేసుకోవడం నేర్పిస్తే చాలు. వంటలో కావాల్సిన నైపుణ్యాలూ వస్తాయి.

**ఆర్థికపరమైన...** ఇంటికయ్యే ఖర్చుల నుంచి వారి చదువుల వరకు పిల్లలకు అన్నీ చెప్పాలి. ఒక నెలకు.. వారినే ప్రణాళిక వేయమనాలి. సలహాలు మాత్రమే ఇస్తూ గమనించాలి. వారిలో ఎవరు చురుకుగా నిర్ణయాలు తీసుకుంటున్నారో, తేలికగా సమస్య లను పరిష్కరిస్తున్నారో.. గుర్తించి, మిగతా వారికి ఆ నైపుణ్యాలను అవతలివారి నుంచి నేర్పించాలి. ప్రతి అంశంప్రతి ఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉందని చెప్పాలి. ఇవన్నీ వారిలో ఆర్థికప్రణాళికపై అవగాహనను పెంచుతాయి.సమానంగా బాధ్యతలు నిర్వర్తించే తీరు అలవడుతుంది.



**మర్యాదలో..** తల్లిదండ్రులు ఒకరికొకరు గౌరవ, మర్యాదలిచ్చుకోవాలి. తల్లిని తండ్రి అగౌరవ పరచడం, మాటలతో వేధించడం వంటివన్నీ పిల్లల మనసులో ముద్రపడతాయి. ఆడపిల్లంటే గౌరవం ఉండక్కర్లేదు అనే భావం మగపిల్లల మనసులో పేరుకుపోయే ప్రమాదం ఉంది. ఆ తర్వాత వాళ్లు కూడా తల్లినే కాదు. బయటి అమ్మాయిలను కూడా అగౌరవపరచడానికి వెనుకాడరు. అలాకాకుండా పెద్దవాళ్ల మంచి ప్రవర్తన పిలకు పాఠాలుగా మారితే, వారు శారీరక, మానసిక వికాసం పొందుతారు. మంచి వ్యక్తులుగా ఎదుగుతారు. ❑

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

# మచ్చల్ని సహజంగా..

**సౌందర్య పోషణలో భాగంగా చాలామంది హెయిర్ డైలు వేసుకోవడం కామన్. అయితే కొన్ని సందర్భాల్లో అవి చర్మానికి అంటుకొని అక్కడ మచ్చలాగా ఏర్పడుతుంది. ఇక ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. అయితే ఇలాంటి మచ్చల్ని తొలగించుకోవడానికి ఇంట్లోనే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. మరి అవేంటో తెలుసు కుందాం..**



- వెనిగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చ పడిన చోట రుద్దడం వల్ల అక్కడి మృత చర్మం తొలగి పోయి, మచ్చ పడిన ప్రదేశం తిరిగి కాంతివంత మవుతుంది.
- నిమ్మ కాయను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక ముక్కను తీసుకొని దాంతో మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. కాసేపు అలాగే ఉంచిన తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.
- దుస్తులపై పడిన మరకల్ని తొలగించడానికి మనం డిటర్జెంట్ ఉపయోగి స్తుంటాం. అయితే దీంతో చర్మంపై పడిన డై మచ్చల్ని కూడా పోగొట్టచ్చు. ఇందుకోసం కాస్త డిటర్జెంట్‌ని మచ్చ పడిన చోట రాసి చేతివేళ్లతో నెమ్మదిగా రుద్దాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్ క్లాత్‌తో ఆ ప్రదేశాన్ని సబ్బుపోయే దాకా శుభ్రం చేస్తే సరిపోతుంది.
- బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షి యల్ నూనెలు కూడా డై మచ్చను తొలగించడంలో సహాయపడతాయి. వీటిలో ఏదైనా కాస్త నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి ముని వేళ్లతో రుద్దాలి. కొంతసేపటి తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఒకవేళ ఈ చట్కాలను రాత్రి పడుకునే ముందు పాటించి నట్లయితే ఆ ప్రదేశాన్ని ఒక కాటన్ వస్త్రంతో చుట్టేస్తే సరిపోతుంది. ❑

# హైదరాబాద్‌లో సందడి

## వరల్డ్ కప్‌లో భారత్ హ్యాట్రిక్ విజయాలు సాధించడంతో అభిమానుల సంబరాలు

**హైదరాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** వరల్డ్ కప్‌లో భాగంగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల నరేంద్ర మోది స్టేడియంలలో భారత్, పాక్ జట్ల మధ్య శనివార ం జరిగిన వన్ డే మ్యాచ్ హైదరాబాద్‌లో క్రికెట్ అభిమానులకు అబ్బురపరిచే సంతోషాన్ని ఇచ్చింది. ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లో జరిగినా హైదరాబాద్‌లో ఎక్కడ చూ సినా అభిమానులు టివిలకు, బిగ్ స్క్రీన్‌లకు అతుక్కుపోయారు. ఆఖరుకు వాహనాలో వెళ్లే వారు సైతం వాహనాలను నడుపుతూనే తమ చేతిలోని సెల్‌పోన్లలో మ్యాచ్ ను చూసేందుకు మక్కువ చూపారంటే పరిస్థితిని ఊహించుకోవచ్చు. కార్లతో పాటు ద్విచక్ర వాహనదారులు సైతం సెల్‌ఫోన్లలో మ్యాచ్‌ను వీక్షించగా ఇరానీ హోటళ్లలో నూ ఇదే తరహా సందడి కనిపించింది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం రెండు గంటలకు మొదలవగా రాత్రి 8.15 గంటలకు ముగిసింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ భారత బౌలర్ల ధాటికి 191 పరుగులకే అలవుట్ అయ్యింది. ఒక దశలో 151 పరుగులకు రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి మంచి స్కోరు చేసేలా కనిపించిన పాక్ ఆ తరువాత భారత బౌలర్ల ధాటికి ఒక్కసారిగా కుప్పకూలింది. దీని తరువాత భారత బ్యాటింగ్‌లో హిట్ మ్యాన్ రోహిత్ శర్మదే హైలైట్‌గా చెప్పాలి. వరుసగా ఫోర్లు, సిక్ ్సలు బాదిన రోహిత్ పాక్ బౌలర్లను వణికించాడు. దీంతో భారత్ 30 ఓవర్ల తరువాత మూడు వికెట్లకు 192 పరుగులు చేసి గెలుపొందింది. ఈ విజయంతో భారత్ వరుసగా మూడవ మ్యాచ్‌లోనూ విజయం సాధించినట్లయ్యింది. భారత్ విజయం సాధించగానే హైదరాబాద్‌లో అనేకచోట్ల అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.



భారత్-పాక్ మ్యాచ్‌లో టీమిండియా గెలుపు అనంతరం హైదరాబాద్‌లో శనివారం అభిమానుల ఆనందోత్సాహం



భారత్ -పాక్ మ్యాచ్ వీక్షించేందుకు హాజరైన కేంద్రహోంమంత్రి అమిత్‌షా

## భారత్ -పాక్ మ్యాచ్‌కు హాజరైన అమిత్‌షా

**అహ్మదాబాద్:** అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా జరిగిన భారత్ -పాక్ మ్యాచ్‌కు కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా హాజరయ్యారు. సాధారణ ప్రేక్షకుడిలా ప్రేక్షకుల మధ్య నిల్చుని భారత బ్యాటింగ్‌ను వీక్షించారు. రోహిత్ సిక్స్ లు కొట్టిన సందర్భంలో పక్కనే ఉన్న ఓచిన్నారిని ఆయన ముద్దుచేశారు. భారత్ విజయానికి చేరువ అవుతున్న వేళ ప్రేక్షకులకు విజయసంకేతం చూపించడం లైవ్‌లో కనిపించింది. అలాగే అమిత్‌షాతోపాటు ఆయన కుటుంబసభ్యులు కూడా మ్యాచ్ తిలకించారు. అలాగే మాజీ క్రికెటర్ సచిన్ టెండుల్కర్ సైతం ఈమ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చారు. ఈసందర్భంగా భారత్ ఆటగాళ్లను కలిసి కాసేపు ముచ్చటించారు.



అహ్మదాబాద్‌లో భారత్ -పాక్ మ్యాచ్ వీక్షించేందుకు హాజరైన అభిమానులు

ఆట



# భారత్ దెబ్బకు పాకిస్థాన్ చిత్తుచిత్తు!

### 7వికేట్లతేడాతో టీం ఇండియా ఘన విజయం

### టోర్నిలో వరుస విజయాలతో హ్యాట్రిక్

### పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో నిలిచిన భారత్

**అహ్మదాబాద్:** అదేజోష్ ..అదే జోరు .అదే ఆట..ఆదే ఫలితం ..వన్డే ప్రంచకప్‌లో పాకిస్థాన్ జట్టుపై టీంఇండియా జైత్రయాత్ర కొనసాగుతుంది. శనివారం అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియంలో జరిగిన భారత్ -పాకిస్థాన్ మ్యాచ్‌లో పాక్‌పై 7వికేట్ల తేడాతో భారత్ ఘనవిజయం సాధించి దాయాదిపై తన తిరుగులేని ఆధిఖ్యాన్ని నిలబెట్టుకుంది. ఇప్పటివరకు ప్రపంచకప్‌లో తలపడిన 8మ్యాచ్‌లో 8దింటిని భారత్ గెలిచింది. తొలుత బౌలింగ్‌లో కట్టడి చేసిన ఇండియా ..బ్యాటింగ్‌లోనూ టి20 తరహాలో చెలరేగిపోయింది. దీంతో వన్డే ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ (86) మరోసారి చెలరేగి ఆడటంతో పాకిస్థాన్ నిర్దేశించిన 192 పరుగుల లక్ష్యాన్ని 30.3 ఓవర్లలోనే ఛేదించింది. భారత్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా "ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్"గా నిలిచాడు.

అంతకుముందు తొలుత టాస్ గెలిచిన రోహిత్ శర్మ ..పాకిస్థాన్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. దీంతో పాకిస్థాన్ 50ఓవర్లు కూడా పూర్తిగా ఆడలేకపోయింది. భారత బౌలర్ల దాటికి 42.5 ఓవర్లలో 191 పరుగులకు కుప్పకూలింది. ఓదశలో పటిష్టస్థితిలో నిలిచిన పాకిస్తాన్ ఒత్తిడికి చిత్తై వికెట్లు సమర్పించుకుంది. కేవలం 36 పరుగులు మాత్రమే జోడించి చివరి 8వికెట్లు కోల్పోయింది. ఆజట్టు బ్యాట్స్‌మెన్ బాబర్ అజమ్ ఒక్కడే హాఫ్ సెంచరీ సాధించాడు. ఐదుగురు బ్యాట్స్‌మెన్‌లు సింగల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. టీంఇండియా బౌలర్లు సమిష్టిగా రాణించారు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ ,హార్థిక్ పాండ్యా, కుల్‌దీప్ యాదవ్, రవీంద్ర జడేజాలు



తలా 2వికెట్ల చొప్పున పడగొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఆటగాళ్లు పాకిస్థాన్ బౌలరన్లను చెడుగుడు ఆడుకున్నారు. జ్వరం కారణంగా తొలిరెండు మ్యాచ్‌లకు దూరమైన ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ వచ్చీరాగాణే 3ఫోర్లు కొట్టి ఫాంలోకి వచ్చాడు. కానీ ఆరంభాన్ని భారీ స్కోర్‌గా మలచలేకపోయాడు. 16పరుగులు చేసి వెనుదిరిగాడు. విరాట్ కోహ్లి (16) సైతం త్వరగానే వికెట్ కోల్పోయాడు. అయితే ఆఫ్గానిస్థాన్‌తో మ్యాచ్‌లో సెంచరీ చేసిన రోహిత్ శర్మ ఈమ్యాచ్‌లోనూ జోరును కొనసాగించాడు. టీ20 తరహాలో బ్యాటింగ్ చేస్తూ ..ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లు కొట్టాడు. దీంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టి భారత్ లక్ష్యం దిశగా దూసుకెళ్లింది. 6సిక్సులు ,6ఫోర్లు కొట్టిన రోహిత్‌శర్మ ..అదే ఊపులో భారీ షాట్ ఆడేక్రమంలో క్యాచ్‌ఔట్‌గా వెనుదిరిగాడు. దీంతో సెంచరీకి మో 14పరుగుల ముందే నిరాశగా పెవిలియన్ చేరాడు. అనంతరం శ్రేయస్ అయ్యర్ (53), కెఎల్ రాహుల్ (19) లాంఛనంగా విజయాన్ని పూర్తిచేశారు. కాగా ఈమ్యాచ్ విజయంతో భారత్ వన్డే ప్రపంచకప్‌లో ఆడిన మూడుమ్యాచ్‌లలో గెలిచి పాయింట్ల పట్టికలో మొదటిస్థానంలో నిలిచింది. భారత్ తన తర్వాతి మ్యాచ్‌ను ఆక్టోబర్ 19న పూణే వేదికగా బంగ్లాదేశ్‌తో తలపడనుంది.

# వాణిజ్యం

## ఈక్విటీలో తగ్గుతోన్న పెట్టుబడులు!

**ముంబై, అక్టోబరు 14:** ఈ సంవత్సరం ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు తగ్గాయని అనరాక్ పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో రియల్ ఎస్టేట్‌లో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు 12 శాతం తగ్గి యుఎస్‌డి 2.3 బిలియన్లకు చేరుకున్నాయి. రియల్ ఎస్టేట్‌లో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు గత యేడాది కాలంలో యుఎస్‌డి 2.7 బిలియన్లుగా ఉన్నాయి. రియాల్టీ కన్సల్టెంట్ అనరాక్ కేపిటల్ రిపోర్ట్ ఫ్లక్స్-1హెచ్ 2024 ప్రకారం, భారతీ య రియల్ ఎస్టేట్ రంగంలోకి ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడుల సగటు టిక్కెట్ పరిమాణం 2023 ఏప్రిల్-సెప్టెంబరు కాలంలో యుఎస్‌డి 100 మిలి యన్ల నుంచి 2024 మొదటి సగంలో యుఎస్‌డి 117 మిలియన్లకు పెరిగింది. దేశీయంగా ప్రైవేట్ ఈక్విటీ (పిఇ) పెట్టుబడులు ఈ కేలండర్ యేడాది మూడో త్రైమాసికంలో 65శాతం తగ్గా యి. 1.81 బిలియన్ డాలర్లకు పరిమితమ య్యాయి. గతేడాది జులై-సెప్టెంబర్‌లో ఏకంగా 5.23 బిలియన్ డాలర్లుగా ఉంది. లండన్ స్టాక్ ఎక్ఛేంజీ గ్రూప్ బిజినెస్ సంస్థ రెఫినిటివ్ వివరాల ప్రకారం లావా దేవీలు కూడా భారీగా 50 శాతం పడిపోయాయి. 465 నుంచి భారీగా తగ్గి 232కు తగ్గాయి. ఇక ఈ యేడాది ఏప్రిల్-జూన్‌లో నమోదైన 353తో పోలిస్తే డీల్స్ 34శాతం తగ్గాయి. విలువ 35శాతం తగ్గుముఖం పట్టాయి. 2023 జనవరి-సెప్టెంబర్‌లో డీల్స్ 414 నుంచి 283కు తగ్గగా, ఇంటర్నెట్ ఆధారిత కంపెనీ లలో 2.8బిలియన్ డాలర్లు, ఐటి సంస్థలలో 1.48 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చా యి. సింగపూర్ సావరిన్ వెల్త్ ఫండ్ జిఐసి కలిసి 2 వాణిజ్య ఆస్తులను-ఒకటి ముంబైలో మరొకటి గురుగావ్ వద్ద బ్రూక్‌ఫీల్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ నుంచి యుఎస్‌డి 1.4 బిలియన్ల ఎంటర్‌ప్రైజ్ విలువతో సంపాదించింది. 'ఈక్విటీ పెట్టుబడులు పెట్టుబడిదారుల ప్రాధా న్యత మార్గంగా కొనసాగుతున్నాయని అనరాక్ చెప్పా రు. ఈక్విటీ షేరు 89 శాతం వద్ద ఆరోగ్య కరంగా కొనసాగడం దీనికి నిద ర్శనమని చెప్పారు.



## ఐడిబిఐ బ్యాంకు బిడ్డర్ల పరిశీలన పూర్తి!

**ముంబై, అక్టోబరు 14:** ఐడిబిఐ బ్యాంకు కొనుగోలు దారులను పరిశీలించే కీలక ప్రక్రియను భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ఇండియా వేగవంతం చేయనుంది. అక్టోబరు చివరి నాటికి దీన్ని పూర్తి చేయాలని ఆర్‌బిఐ లక్ష్యంగా ఉందని, ఆర్‌బిఐ నుంచి కూడా సంబంధిత క్లియరెన్సులు వస్తే, తద్వారా బ్యాంకులో మెజారిటీ వాటా విక్ర య ప్రక్రియ మరింత వేగవంతం అవుతుం దని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రభు త్వంతో జరిగిన చర్యల్లో, నెలాఖరు నాటికి సరైన అంచనా పూర్తవనుంది. దీనివల్ల వచ్చే యేడాది జనవరి-మార్చిలో బిడ్‌లను ఆహ్వానించేందుకు అనుమతించవచ్చు. అనంతరం మార్చి చివరి నాటికి ఐడిబిఐ వాటా విక్రయాన్ని ముగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఐడిబిఐ బ్యాంకులో ఎల్ఐసికి ప్రస్తుతం 49.24 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 45.48 శాతం వాటాలు ఉన్నాయి. ప్రైవేటీకరణ లో భాగంగా 30.48శాతం ఎల్ఐసి వాటా, 30.24 ప్రభుత్వ వాటాలను విక్రయించనున్నారు. వాటాల విక్రయం తర్వాత ప్రభుత్వానికి 15 శాతం, ఎల్ఐసికి 19శాతం వాటాలు మిగిలుంటాయి.



## పిఎఫ్ డబ్బు విత్‌డ్రాకు 'యుఎఎన్' తప్పనిసరి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఇపిఎఫ్ఒ) ప్రతి ఒక్క ఉద్యోగికి ఉంటుంది. ఉద్యోగి జీతం నుంచి కొంత మొత్తం పిఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. అయితే దానిలో నగదును విత్‌డ్రా చేయాలన్నా? లేదా నామి నేషన్ యాడ్ చేయాలన్నా? మరే ఇతర సర్వీస్‌నైనా మీరు ఇపిఎఫ్ నుంచి పొందుకోవాలంటే మాత్రం ఆ ఖాతాకు మీ ఫోన్ నంబర్ తప్పనిసరిగా లింక్ అయ్యి ఉండాలి. అది కూడా వినియోగంలో ఉన్న ఫోన్ నంబర్ మాత్రమే అయి ఉండాలి. ఆ ఫోన్ నంబర్ పిఎఫ్ యూనివర్సల్ అకౌంట్ నంబర్ (యుఎఎన్)కు లింక్ అయ్యి ఉండాలి. ఇపిఎఫ్ఒ సబ్‌స్క్రైబర్లకు తప్పనిసరిగా యూనివర్సల్ అకౌంట్ నంబర్ లేదా యుఎఎన్ ఉంటుంది. ఇది 12 అంకెలతో ఉంటుంది. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ దీనిని జారీచేస్తుంది. ఇపిఎఫ్ కు సంబంధించిన అన్ని లావాదేవీలు, సర్వీసులు పొందడానికి ఈ యుఎఎన్ అవసరం. ఇది ఒక ఐడి నంబర్ లా ఉపయోగ పడుతుంది. పాస్‌బుక్‌పై బ్యాలెన్స్‌ను అప్‌డేట్ చేయడం, అడ్వాన్స్ విత్‌డ్రావల్స్, రిటైర్‌మెంట్ తర్వాత చివరి సెటిల్‌మెంట్‌కు కూడా ఈ యుఎఎన్ కీలకం. ఇపిఎఫ్ఒ మార్గదర్శకాల ప్రకారం, మీ మొబైల్ నంబర్‌తో యుఎఎన్‌ని లింక్ చేయడం తప్పనిసరి. మీరు మీ మొబైల్‌త నంబరును యుఎఎన్‌తో లింక్ చేసిన తర్వాత, మీరు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ద్వారా ప్రావిడెంట్ ఫండ్ ఖాతా గురించిన అన్ని అప్‌డేట్‌లను పొందుతారు. మీరు ఉద్యోగుల ప్రావి డెంట్ ఫండ్‌లో కొత్త సభ్యులైతే,మీరు మీ మొబైల్ నంబర్‌ను వీలైనంత త్వరగా లింక్ చేయాలి. అంతేకాకుం డా మీరు కొతతన మొబైల్ నంబర్‌ను పొందినట్లయితే వెంటనే మీ ఇపిఎఫ్ఒ ప్రొఫైల్‌లో దానిని అప్‌డేట్ చేయడం అవసరం. అయితే ఇక్కడ గమనించాల్సి న విషయం ఇపిఎఫ్ చందాదారులు ఇపిఎఫ్ వెబ్‌సైట్‌లో వారి ఆధార్ కార్డుకి లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌ను మాత్రమే నమోదు చేసు కోవాలి.



## ఐపిఒలతో రూ.26,300 కోట్లు సేకరణ

**ముంబై, అక్టోబరు 14:** ఈ యేడాది తొలి ఆరు నెలల్లో ఐపిఒల ద్వారా 31 కంపెనీలు రూ.26,300 కోట్లు సమీకరించాయి. ఇది రికార్డు కాగా, సెకండాఫ్‌లో మరింత అధికంగా నిధుల సమీకరణకు తెరలేవనుంది. ప్రైమ్ డేటాబేస్ గణాంకాల ప్రకారం మరో 41 కంపెనీలు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయి. తద్వారా ఏకంగా రూ.44 వేల కోట్లు సమకూర్చుకునే యోచనలో ఉన్నాయి. నిజానికి గతేడాది తొలి అర్థభాగంతో పోలిస్తే ఇష్యూలు 14 నుంచి 31కు జంప్ చేసినప్పటికీ నిధుల సమీకరణ రూ.35,.456 కోట్ల నుంచి రూ.26,300 కోట్లకు తగ్గింది. లిస్టింగ్ సన్నా హాలలో ఉన్న మొత్తం 69 కంపెనీలలో మూడు కొత్తతరం సాంకేతిక సంస్థలు కాగా, ఉమ్మడిగా రూ.12వేల కోట్ల సమీకరణపై కన్నేసినట్లు ప్రైమ్ డేటాబేస్ ఎండి ప్రణవ్ హాల్దియా వెల్లడించారు. ఈ యేడాది తొలి అర్థభాగంలో న్యూటెక్ సంస్థ యాత్రా మాత్రమే లిస్ట యింది. రూ.775 కోట్లు సమీకరించింది. అయితే గతేడాది దిగ్గజాలు పేటిఎం, జొమాటో, నైకా లిస్ట్‌కావడం విశేషం. ప్రస్తుతం మార్కెట్లు ఒడుదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కారణంగా ద్వితీయార్థంలో పలు కంపెనీలు ఐపిఒలను చేపట్టనున్నట్లు హాల్దియా అభిప్రాయపడ్డారు. సుమారు రెండు దశాబ్దాల తదుపరి టాటా గ్రూప్ నుంచి టాటా టెక్నాలజీస్ లిస్ట్ కానుంది. ఇంతకుముందు 2004లో బాంబే హౌస్ కంపెనీ ఐటి సేవల దిగ్గజం టిసిఎస్ పబ్లిక్ ఇష్యూకి వచ్చిన విష యం విదితమే. ఆటో రంగ దిగ్గజం టాటా మోటార్స్ అనుబంధ కంపెనీ టాటా టెక్నాలజీస్ హై ఎండ్ టెక్ సొల్యూ షన్స్ అందిస్తోంది. ఆటోమోటివ్ ఇఆర్అండ్‌డి సర్వీసులు సమ కూర్చుతున్న కంపెనీ ఐపిఒలో భాగంగా మాతృ సంస్థ టాటా మోటార్స్ 8.11 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచనున్నట్లు అంచనా. ఈ యేడాది ఆగస్టు, సెప్టెంబర్‌ల లోనే అత్యధికంగా 21 కంపెనీలు ఐపిఒలు చేపట్టాయి. వీటిలో మ్యాన్ కైండ్ ఫార్మా రూ.4,326 కోట్లు, జెఎస్ డబ్యూల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.2,800 కోట్లు, ఆర్ఆర్ కేబుల్ రూ.1,964 కోట్లు సమీకరించాయి. అతితక్కువగా ప్లాజా వైర్స్ రూ.67 కోట్లు అందుకుంది.




## కస్టమర్లకు ఇంటర్నెట్ కష్టాలు!

**ముంబై, అక్టోబరు 14:** జాతీయ స్థాయిలో ఇంటర్నెట్ సరఫరాకు సంబంధించి గత ఆరునెలలుగా వంద లాది ఫిర్యాదులు నమోదయ్యాయి. బ్రాడ్ బ్యాండ్, ఫైబర్, డిఎస్ఎల్ సేవలపై కొన్ని సంస్థలు ఇంటర్నెట్ అంతరాయంపై సర్వే నిర్వ హించాయి. ఇంటర్నెట్ సేవలు అందించే కంపెనీలు దాదాపు రూ.75 వేల కోట్లతో వినియోగదారులకు సదు పాయాలు ఏర్పాటు చేస్తామని చెబుతున్నాయి. అయిన ప్పటికీ, కనెక్టివిటీ కష్టాలు మాత్రం తప్పడం లేదు. నిరంతరం ఇంటర్నెట్ సరఫరాలో తీవ్ర అంతరాయంతో ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో 56శాతం మంది నెట్ కనెక్షన్‌లో అంతరాయం వల్ల ఇబ్బందిపడుతూ సంబంధిత సంస్థలకు ఫిర్యాదు చేస్తున్నారు. కంపెనీలు ముందుగా వాగ్దానం చేసిన వేగం కంటే నెట్ తక్కువ వేగంతో వస్తుందని ఫిర్యాదులో తెలిపారు. వీరిలో 21శాతం మంది ప్రతి నెలా మూడు సార్లకుపైగా ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దేశం అంతటా 303 జిల్లాల నుంచి 51వేల మందితో ఈ సర్వే నిర్వహించారు. ఇందులో 67శాతం పురుషులు, 33శాతం మహిళలు ఉన్నారు. 46శాతం మంది వినియోగదారులు తమ ఫిర్యాదుల ను పరిష్కరించడానికి సర్వీస్ ప్రొవైడర్లు 24 గంటల కంటే ఎక్కువ సమ యం తీసుకుంటున్నా రని తెలిపారు. రిమో ట్ వర్క్, వర్క్ ఫ్రం హోం, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, ఎంటర్ టైన్‌మెంట్ వినియోగ దారులు తీవ్ర అసౌక ర్యానికి గురవుతున్నా రని నివేదిక చెబు తుంది. 70శాతం మంది యూజర్లు ఇంటర్నెట్ సరఫరా లో మెరుగైన సేవలదించే ఇతర సర్వీస్ ప్రొవైడర్‌కు మారడానికి ఆసక్తిగా ఉన్నట్లు సర్వే వెల్లడించింది.



## భారత్ నుంచి మొబైల్ ఎగుమతులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు నాటికి భారత్ నుంచి మొబైల్ ఫోన్ల ఎగుమతులు దాదాపు రెండింతలు పెరిగాయని పరిశ్రమ సంఘం తెలిపింది. తాజాగా విడుదల ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) అంచనాల ప్రకారం, మొబైల్ ఫోన్ ఎగుమతులు ఆగస్టు సమయానికి దాదాపు రూ.45,700 కోట్లకు చేరుకున్నాయి. గతేడాది ఏప్రిల్-ఆగస్టు మధ్య భారత్ నుంచి మొబైల్ ఫోన్ ఎగుమతులు సుమారు రూ.24,850 కోట్లుగా నమోదయ్యాయి. అందులో రూ.23వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన మొబైల్‌ఫోన్‌లతో ఆపిల్ అత్యధిక ఎగుమతులను సాధించింది. దీంతో మొత్తం ఎగుమతుల్లో సగానికి పైగా వాటాను దక్కించుకుంది. ప్రపంచ వాణిజ్యంలో సవాళ్లు ఉన్న నేపథ్యంలో భారత్ నుంచి మొబైల్‌ఫోన్ల ఎగుమతులు 80శాతానికిపైగా భారీ వృద్ధిని సాధించాయని ఐసిఇఎ చైర్మన్ తెలిపారు. ఐసిఇఎ ప్రకారం 2022-23లో భారత్ నుంచి మొబైల్ ఫోన్ల ఎగుమతులు రూ.90 వేల కోట్ల కంటే ఎక్కువగా జరిగాయి. అంతకుముందు 2021-22లో రూ.45వేల కోట్ల విలువైన ఎగుమతులు నమోదయ్యాయి. ఈ యేడాదికి ప్రభుత్వం రూ.లక్షల కోట్ల విలువైన ఎగుమతులను లక్ష్యంగా భావిస్తోంది. ఇప్పటికే 2025-26 నాటికి రూ.25 లక్షల కోట్ల ఎలక్ట్రానిక్స్ తయారీని సాధించాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. అందులో ఎగుమతుల ద్వారానే రూ.10 లక్షల కోట్లను అందుకోవాలని భావిస్తోంది. 2025-26 నాటికి రూ.41.5 లక్షల కోట్ల మొబైల్ ఫోన్ల ఎగుమతులు జరుగుతాయని ప్రభుత్వ అంచనా.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.